ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ : 9440897445, 8074636674

మంగళవారం 02-09 -2025
సంపుటి: 27 సంచిక: 142
Tuesday 02- 09- 2025
Vol.No 27 Issue No .142
హైదరాబాద్
Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA
www.visionandhra.in



## భారత్, రష్యాలది బలమైన స్నేహం

- పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం
- షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్1 : ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్–రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు– పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని ప్రధాని అభివర్ణించారు. భారత్–రష్యా ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్‌లో మొదలైంది. ఇక రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు– చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్–రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ– కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్–రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం

- ఎగువన వర్షాలతో భారీగా వరదలు
- అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష
- అప్రమత్తంగా ఉండాలని ఆదేశం



హైదరాబాద్,సెప్టెంబర్1: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డి మరోమారు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉందన్న నేపథ్యంలో అప్రమత్తం చేశారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద నీటితో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాలు, వరదల నష్టంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సమీక్షించారు. వర్షాల కారణంగా 1,052 చోట్ల 1,023 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి ఉన్నతాధికారులు తీసుకువెళ్లారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని వారిని ఆదేశించారు. అలాగే గతేడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా తీశారు. ఈ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఇక భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక సైతం అందజేయాలని సూచించారు. గత ఏడాది ఏర్పాటు– చేసిన ఎస్డీఆర్ఎఫ్.. వరదల సమయంలో బాగా పని చేసిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో ఎస్డీఆర్ ఎఫ్‌తో పని లేకుండా ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఉన్నతాధి కారులకు సీఎం వివరించారు. హెచ్ఎండీఏ పరిదిలో చెరువులను వెంటనే నోటిపై జరగాలని ఆదేశించారు. అయితే వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని అధికారులకు సూచించారు. అలాగే చనిపోయిన జంతువులకు సైతం పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ఈ సందర్భంగా కలెక్టర్లకు స్పష్టం చేశారు. కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండా లని

మిగతా 2లో..

## కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే

- హరీష్ రావు, సంతోష్‌లపై కవిత సంచలన వ్యాఖ్యలు
- కాళేశ్వరం కుట్రల వెనక ప్రధాన సూత్రధారి హరీష్ రావు
- కెసిఆర్‌ను అడ్డంపెట్టుకుని ఆ ఇద్దరు భారీగా ఆస్తులు కూడబెట్టారు
- ఇద్దరి వెనక సిఎం రేవంత్ హస్తం ఉంది
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,సెప్టెంబర్1 : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ పేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్‌రావు, సంతోష్‌ల



మిగతా 2లో..

## మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

- మహిళా సంఘాలకే చేప పిల్లల పెంపకం బాధ్యతలు
- మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ
- కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,సెప్టెంబర్1 : మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122 కోట్లు– విడుదల చేశామని డిప్యూటీ– సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ– సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ఎ లాంట్ లు

మిగతా 2లో..

## బతుకమ్మకు అంతర్జాతీయ గుర్తింపు

- పోస్టర్ విడుదల చేసిన మంత్రులు



హైదరాబాద్,సెప్టెంబర్1 : బతుకమ్మ పండుగను అంతర్జాతీయ స్థాలిలో గుర్తింపు దక్కేలా, గిన్నిస్ రికార్డు చోటుచేసుకునేలా గొప్ప కార్నివాల్‌గా నిర్వహిస్తామని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బతుకమ్మకు జాతీయస్థాయి ప్రచారం కోసం కొన్ని విమానయాన సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నాం అని మంత్రి జూపల్లి తెలిపారు. ఈనెల 21 నుంచి 30 వరకు బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సోమవారం మంత్రులు కొండా సురేఖ, సీతక్కతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈనెల 21న వేయిస్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకలు

మిగతా 2లో..

## విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు

- పరిపాలనా దక్షత ఆయనకున్న ప్రత్యేకత
- చంద్రబాబు 30 ఏళ్ల సిఎం ప్రస్థానంపై పవన్ అభినందనలు



మిగతా 2లో..

## స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

- 9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు
- సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు



మిగతా 2లో..

## బిసి బిల్లుకు ఆమోదం తెలపండి



- గవర్నర్‌ను కోరిన అఖిలపక్షం నేతలు
- బిసి బిల్లు అసెంబ్లీ ఆమోదంపై గవర్నర్‌కు వివరణ

హైదరాబాద్,సెప్టెంబర్1: తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు, ఎమ్మెల్యేలు సోమవారం రాజ్ భవన్‌లో కలిశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ఆమోదం కోసం వినతి పత్రం ఇచ్చారు. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లుపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మహేష్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, సీపీఐ నారాయణ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిశారు. గర్నవర్ జిష్ణుదేవ్ వర్మతో

మిగతా 2లో..

## వారు కోరినట్లే సిబిఐ విచారణ

- నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత బిజెపిదే
- పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్






మిగతా 2లో..

## పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే లక్ష్యం

- సంపద సృష్టించడం ద్వారా సంక్షేమ పథకాలు అమలు
- రాయలసీమ ఇక నుంచి రాళ్ల సీమ కాదు
- అన్నమయ్య జిల్లాలో పెన్షన్ల పంపిణీలో చంద్రబాబు



అన్నమయ్య,సెప్టెంబర్1 : రాజకీయ జీవితంలో తాను ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రాయలసీమ ఇక నుంచి రాళ్ల సీమ కాదు. రతనాల సీమ. పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే మా లక్ష్యం అన్నారు. సంపద సృష్టించడం చేతనైతే సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చన్నారు. పిల్లలకు బంగారు భవిష్యత్ అందించాలనేదే తన ఆశయమన్నారు. ఎవరైనా పింఛను తీసుకోకున్నా తర్వాతి నెల అందిస్తున్నామని చెప్పారు. అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం మునక్కాయలవారిపల్లెలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దివ్యాంగురాలు సుమిత్రమ్మకు పింఛన్ డబ్బులు అందించారు. అనంతరం ఏర్పాటు– చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. అభివృద్ధి జరగాలి.. ఆదాయం పెరగాలని చెప్పారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తేనే మార్పులు వస్తాయి. అప్పులు చేసిన ఏ కుటుంబం కూడా బాగుపడదు. ఆదాయం పెంచుకున్నప్పుడే జీవితాల్లో మార్పు సాధ్యం. రాష్ట్ర విభజన తర్వాత మనకు అనేక కష్టాలు వచ్చాయి. 2014–19 మధ్య దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధిని చేసి చూపించాం. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మళ్లీ స్వేచ్ఛ వచ్చిందన్నారు. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు కూడా ఎంతో విజ్ఞత చూపిం చారు.


మిగతా 2లో..

## ప్రమాదంలో భారత ఎన్నికల ప్రక్రియ

- ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ
- నేను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదు
- గతంలో తన తీర్పులను సమర్థించుకున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్1:భారతదేశంలో ఎన్నికల పక్రియ ప్రమాదంలో పడబోతోందని ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ అని ఉద్ఘాటించారు. సోమవారం తాజ్ కృష్ణాలో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలతో జస్టిస్ సుదర్శన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..



## అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం

- విపత్తు కారణంగా 622 మంది మృత్యువాత
- మరో 1500 మంది వరకు క్షతగాత్రులు



కాబూల్,సెప్టెంబర్1: అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. పాకిస్థాన్ సరిహద్దులోని కునార్ ప్రావిన్స్‌లో రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రత నమోదైంది. ఈ ఘోర విపత్తు కారణంగా 622 మంది మరణించినట్లు– ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్గానిస్థాన్ వెల్లడించింది. మరో 1500 మంది వరకు గాయ పడినట్లు– తెలిపింది. యూఎస్

మిగతా 2లో..

## మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం

సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండి.. పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. మరికొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి అందజేయాల్సి ఉందని అధికారులకు తెలిపారు.

## బతుకమ్మకు అంతర్జాతీయ గుర్తింపు

ప్రారంభమవుతాయ న్నారు. గిన్నిస్ బుక్ రికార్డ్స్ సాధించే లక్ష్యంతో ఈనెల 29న ఎల్బీ స్టేడియంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తాం అన్నారు పీపుల్స్ ప్లాజాలో మహిళా స్వయం సహాయక సంఘాలతో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తాం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల్లో విద్యా ర్థులంతా పాల్గొనేలా వేడుకలుంటాయి. బతుకమ్మ వేడుకల ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రచారం కల్పిస్తామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ పండుగ గురించి, తెలంగాణ సంస్కృతి, సంప్ర దాయాల గురించి దేశవిదేశాలకు తెలిసేలా చేస్తామన్నారు. పర్యాటక శాఖ, మహిళలను భాగస్వామ్యం చేస్తూ వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. ఈసందర్భంగా పోస్టర్‌ను విడుదల చేశారు. అలాగే పండగ నిర్వహణకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

## విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు

అమరావతి,సెప్టెంబర్1 : పాలనాదక్షత, ముందుచూపు చంద్రబాబు ప్రత్యేకతలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆయనకు విజన్ ఉందని, అందుకు అనుగుణంగా పనిచేస్తారని అన్నారు. భవిష్యత్తును ఊహించి ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు ఏపీ సీఎం చంద్రబాబు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. పాలనాదక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయ మన్నారు. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారన్నారు. హైదరాబాద్‌ను ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత చంద్రబాబుదే. ఆయన ఐటీ–కి పెద్దపీట వేయడంతోనే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ–ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు–, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్, మీసేవా కేంద్రాలు ఏర్పాటు–వంటి నూతన ఆవిష్కరణలు ఆయన ముందుచూపును తెలియచేస్తాయి. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టి.. రాజధాని లేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా సాగారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలన పగ్గాలు తీసుకున్నారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢ చిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. రాష్ట్రానికి సీఎంగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలు తెలియచేస్తాయి. పాలన వ్యవహారాల్లో సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన చంద్రబాబు నిర్దేశకత్వరలో మేం ఏపీ అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్నామని పవన్ తెలిపారు.

## పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే లక్ష్యం

దేశాభివృద్ధికి ప్రధాని మోదీ అనేక సంస్కరణలు తెస్తున్నారు. దేశాభివృద్ధిలో మన రాష్ట్రం కీలక పాత్ర పోషించాలి. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు. ఉన్నత విద్య, ఉపాధి, వ్యాపారాల కోసం విదేశాలకు వెళ్తున్నారు. గత పాలకులు అధికా రాన్ని స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నారు. వైకాపా హయాంలో అనర్హులు కూడా దివ్యాం గుల పింఛను తీసుకున్నారు. నిజమైన దివ్యాం గులకు మేం న్యాయం చేస్తాం. అనర్హులు పింఛను తీసుకోకుండా ప్రజలే ఆపాలి. గత పాలకులు రాయలసీమలో రక్తం పారించారు. మేం వచ్చాక సాగునీరు పారిస్తున్నాం. ఆడవాళ్లపై అఘాయిత్యాలు చేస్తే అదే వాళ్లకు చివరి రోజు. మహిళల ఆత్మగౌరవం దెబ్బతీస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కష్టాల్లో ఉన్న మామిడి రైతులను మేం ఆదుకున్నాం. మామిడికాయలు రోడ్డుపై పోసి వైకాపా నేతలు డ్రామాలు ఆడారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టేముందు పదిసార్లు ఆలోచించాలి. కడప, రాజంపేట మీదుగా కోడూరుకు నీళ్లు తీసుకెళ్తాం. రాజంపేటలో వ్యవసాయం తగ్గింది. ఉద్యానపంటలు, డెయిరీ, పశు సంపద బాగా పెరిగింది.' అని చంద్రబాబు అన్నారు. వైకాపా ఎమ్మెల్యలకు సీఎం చంద్రబాబు సవాల్ విసిరారు. ఆ పార్టీ నేతలు మొన్నటివరకు సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారని, అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమా.. అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని అన్నారు. మొన్న జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు సిద్ధం. వివేకా హత్య, కోడికత్తి డ్రామా, గులకరాయి నాటకాలపై చర్చకు సిద్ధం అని చంద్రబాబు సవాల్ విసిరారు.

## అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం



జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు– వెల్లడైంది. 8 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. ఆది వారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు– అధికారులు తెలిపారు. ఘోర విపత్తు కారణంగా కునార్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమైనట్లు– సమాచారం. భూకంప తీవ్రతకు సంబంధించిన పలు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బాధితులకు అత్యవసర సహాయం అవసరమని పలువురు పోస్టులు పెడుతున్నారు. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్డక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్ఫారీ పోస్టు పెట్టారు. ఈ విపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్లు పేర్కొన్నారు. 'అఫ్గానిస్థాన్‌లోని కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్స్‌లు భూకంపం కారణంగా తీవ్రంగా నష్టపోయాయి. ఇళ్లు కూలిపోవడంతో పలు కుటు–ంబాలు వీధిన పడ్డాయి. వారి జీవితం అగమ్యగోచరంగా మారింది. గ్రామాల్లోని మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు– ఎదుర్కొంటు–న్నారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉంది. అసమర్థ తాలిబన్ ప్రభుత్వం ఈ విపత్తును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా లేదు. ఈ సమయంలో కునార్ ప్రజలకు సాయం అత్యవసరం. అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలి. అవసరమైన ఆహారం అందించి.. ఆశ్రయం కల్పించాలి. ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి' అని పోస్టులో పేర్కొన్నారు. భూకంపం కారణంగా పలువురు మరణించారనే వార్త విని తాను చలించిపోయానని క్రికెటర్ రహ్మానుల్లా గుర్బాజ్ పోస్టు పెట్టారు. బాధితుల కుటు–ంబం కోసం ప్రార్థిస్తున్నట్లు– చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులు సమీపంలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అంతకుముందు ఓ అధికారి తెలిపారు. 20 నిమిషాల వ్యవధి తర్వాత 4.5 తీవ్రతతో మరో భూకంపం వచ్చినట్లు– పేర్కొన్నారు.

# కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే

పాత్ర ఉందని, వారి వెనక సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు– చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు– రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ–ప్లాన్డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. కేసీఆర్ హిమాలయ పర్వతం లాంటి వారు. ఆయనకు అవినీతి మరక అంటితే బాధగా ఉంది. నాకు పెళ్లి చేసేందుకు కూడా మా నాన్న ఆర్థిక ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి నా తండ్రిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశిస్తే నాకు బాధగా ఉండదా? కేసీఆర్‌ని నిన్న అన్ని మాటలు అంటుంటే, ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం ఏంటి? రేవంత్.. మీకు దమ్ముంటే.. లోపాయకారీ ఒప్పందం లేకపోతే నేను పేర్లు కూడా చెప్పా.. చర్యలు తీసుకోండని సవాల్ చేశారు. ఆ ఇద్దరు, ముగ్గురు నేతలే కేసీఆర్‌పై కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీష్‌రావు, సంతోష్‌ది కీలకపాత్ర అని వెల్లడించారు. వీరిద్దరి వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని.. వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. నేనిప్పుడు మాట్లాడితే నా వెనుక ఎవరో ఉన్నారంటారని.. కానీ, అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యుణ్ణి చేస్తూ రేవంత్ ప్రభుత్వం మా నాన్నపై సీబీఐ విచారణ వేసింది. నా కడుపు మండిపోతోంది. మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు. మా నాన్న పరువు పోతే మాకు బాధ.. వాళ్లకు ఏం లేదు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించింది. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలి. అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కంటతడి పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లపైనా బిల్ పెడతారు. కానీ, ఎందుకు సుప్రీం కోర్టు దాకా వెళ్లి పోరాడటం లేదు. బిహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను రేవంత్ బలి చేస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి బిహార్ వెళ్లి మీ బండారం బయటపెడతాం. సీబీఐ కాదు, ఇంకే విచారణ వేసినా కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

ఏర్పాటు– చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీ–శ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 21,600 కోట్లు– వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు– తెలిపారు. హై–టెక్ సిటీ– పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ– సీఎం తెలిపారు. అన్ని జిల్లాల్లో డ్వాక్రా బజార్లో ఏర్పాటు– ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని ప్రపంచంతో పోటీ– పడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జిడిపి పెరుగుదలకు దోహదపడుతుందన్న నమ్మకతో ఉన్నామని తెలిపారు. గత పది



సంవత్సరాలు పరిపాలించిన వారు స్వయం సహాయ సంఘాల సభ్యులను గాలికి వదిలేశారు ప్రజా ప్రభుత్వం రాగానే వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు– తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థ కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుంది అన్నారు. కార్యక్ర మంలో క్రీడలు పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు– సాయికుమార్, ఊ౹ూ సీఈఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

న్యూఢిల్లీ,సెప్టెంబర్1 : స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదువితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు–ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టంచేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్రప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు– ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

# గ్రామ పంచాయితీ సెక్రటరీ, ఫీల్డ్ అసిస్టెన్స్,తో మాత్రమే దామర గిద్ద మండల ఎన్ఆర్ఈజీఎస్ 15,విడుత సామజిక తనిఖీ నిర్వహణ!?




నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 01,(విజన్ ఆంధ్ర): దామర గిద్ద మండలంలోని గ్రామాల ప్రజలలు,మాజీ ప్రజాప్రతినిధులు లేకుండానే మండల మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 15 వ విడత సామజిక తనిఖీ నిర్వహించడం ఏమిటి అని మండలంలో పలువురు చర్చించుకుంటున్నారు. సోమవారం దామరగిద్ద మండల కేంద్రంలో ఎంపీడీవో సమావేశ హాల్ లో సమావేశం నిర్వహించారు.ఈ సామాజిక తనిఖీ మండల సభ జిల్లా డిఆర్ డి ఓ మొగలప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి విన్నర్ ఈజీఎస్ అంబుడ్స్మన్ నాగిరెడ్డి ఎస్ఆర్పి రాఘవులు,ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ రామకృష్ణారెడ్డి, 13 మంది డి ఆర్ పి లు హాజరయ్యారు.అంబుడ్స్ మాన్ నాగిరెడ్డిని మీది రెన్యువల్ అయ్యిందా మీరు ఎలా వచ్చారు అని డి ఆర్ డి ఓ అవమానించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి కూలీలు లేకుండా ఈ సమావేశం జరగడాన్ని మండలంలో పలువురు చర్చించుకుంటున్నారు. 4,73,62,052 రూపాయల మండలంలో వివిధ గ్రామాలలో పనులు జరిగాయి.మండలంలోని చాలా గ్రామాలలో కూడా అడిట్ నిర్వహించిన తర్వాత గ్రామ సభ పెట్టి గ్రామ ప్రజలందరికీ ఏమేమి వర్కు లు గ్రామంలో చేశారు.ఎంత బడ్జెట్ ఇవ్వడం జరిగింది.ఖర్చు పెట్టడం జరిగింది అనే దానిపైన గ్రామస్తులకు తెలియపరచాలి. కానీ చాలా గ్రామాలలో గ్రామసభ ఎప్పుడు జరుగుతుందో? ఎక్కడ జరుగుతుందో? ఎప్పుడు జరిగిందో? అని తెలియని అయోమయంలో గ్రామల ప్రజలు ఉన్నారు.గ్రామాలలో ప్రజలు చర్చించుకుంటున్నారు. కొన్ని గ్రామాలలో ప్రైవేటు వారి ఇంటి ముందు గ్రామసభలు

**గ్రామాలలో దండోరా వేయకుండానే ఉపాధి అడిట్ గ్రామసభ నిర్వహణ**

**కొన్ని గ్రామాలలో పంచాయతీలో కాకుండా ప్రైవేట్ ఇంటి ముందు గ్రామసభ నిర్వహణ!?**

**4 కోట్ల 75 లక్షల 62,వేయిల 52రూపాయల మండలంలో పనులు**

**బినామీ పేర్ల మీద బిల్లులు సహా?**

**చనిపోయిన వారి పేర్ల మీద వేతనాలు వేసుకొని డబ్బులు సహా**


**అధికారుల యాక్షన్ ఏ విధంగా ఉంటదో చూడాలి**

**నేమ్ బోర్డ్స్ లేకుండానే గ్రామాలలో పనులు**

**ఉపాధి కూలీలు లేకుండానే కార్యాలయంలో సభ నిర్వహణ**

**ఎస్ ఆర్ డి ఎస్ రూల్స్ ను బ్రేక్ చేసిన జిల్లా డిఆర్ డి ఓ**

నిర్వహించారని గ్రామస్తులు తెలిపారు.తూతూ మంత్రంగానే మండలంలో సామాజిక తనిఖీ నిర్వహించారని గ్రామస్తులు అనుకుంటున్నారు.జరిగిన సామాజిక అతనికి సమావేశంలో ఎంతవరకు తప్పు చేసిన అధికారుల పైన చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి.



## బిసి బిల్లుకు ఆమోదం తెలపండి

భేటీకి బీజేపీ నేతలు ఎవరూ హాజరుకాలేదు.అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఫ్యూడలిస్ట్ పార్టీ అని విమర్శించారు. బీసీల అంశం చర్చకు వస్తే ఇలా అడ్డుపడటం సరికాదని చెప్పుకొచ్చారు. సమాజం గమనిస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కి బీసీల పట్ల ఉన్న గౌరవం, వైఖరి స్పష్టం అవుతోందని చెప్పుకొచ్చారు. 42శాతం రిజర్వేషన్లను అడ్డుకోవద్దని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్. కులగణన సర్వేలో కూడా బీఆర్ఎస్ నేతలు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లకు బీఆర్ఎస్ మద్దతు తెలపాలని కోరారు. బీసీ బిల్లు అడ్డుకోవడం ఏం పద్ధతని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీకి బీసీ రిజర్వేషన్‌లు ఇష్టం లేకపోవచ్చని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్‌లను అడ్డుకునే కుట్ర దౌర్భాగ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై ఏకగ్రీవ తీర్మానం చేయడం మంచి పరిణామమని సీపీఐ నేత నారాయణ అన్నారు. మరోవైపు సభలో కాళేశ్వరంపై చర్చ జరుగుతుంటే పదేళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ అసెంబ్లీకి గైర్హాజరు కావడంపై ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే కేసీఆర్ తన అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వారు కోరినట్లే సిబిఐ విచారణ

హైదరాబాద్,సెప్టెంబర్1 : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం లో అవినీతి జరిగిన మాట వాస్తవమని టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. తెలం గాణలో 90 శాతానికి పైగా ప్రజలు దీన్ని నమ్మినందుకే భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని గద్దెదించారని చెప్పారు. శాసన మండలి మీడియా పాయింట్ వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగినందునే విచారణను సీబీఐకి అప్పగించాం. కాళేశ్వరం అంశంపై మాట్లాడలేకే కేసీఆర్ మొహం చాటేశారు. బీసీ బిల్లు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో పోరాడుతోంది. భాజపా, భారత రాష్ట్ర సమితి పార్టీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకం. మండలిలో బీసీ బిల్లు ఆమోదం పొందకుండా చేసేందుకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీలు నానా హంగామా చేశారు. భాజపా తరహాలోనే ఆ పార్టీ కూడా బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తోందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. మాజీ సిఎం కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ కెసిఆర్ కుటు–ంబ అవినీతిని బయట పెట్టిందని అన్నారు. బిజెపి డిమాండ్ చేసినట్టే కాళేశ్వరంపై విచారణ సిబిఐకి అప్పగించామని, కాళేశ్వరంపై సిబిఐ విచారణ పూర్తి చేసి బిజెపి నిబద్ధత చాటుకోవాలని సూచించారు. 42 శాతం బిసి రిజర్వేషన్లను బిఆర్ఎస్ అడ్డుకునే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిన మాట వాస్తవం కాదా? అని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బిఆర్ఎస్ అవినీతిని ప్రజలు నమ్మారు కాబట్టే వారిని గద్దె దించారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ప్రమాదంలో భారత ఎన్నికల ప్రక్రియ

సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. తాను ఇండియా కూటమి అభ్యర్థిని కాదని.. ప్రతిపక్షాల అభ్యర్థినని సుదర్శన్ రెడ్డి నొక్కిచెప్పారు. తాను ఏ పార్టీ సభ్యత్వం స్వీకరించనని స్పష్టం చేశారు. తనపై ఏవేవో ముద్రలు వేస్తున్నారని... అస్సలు బాధగా లేదని చెప్పుకొచ్చారు. తనపై విమర్శలు చేస్తే ఉప రాష్ట్రపతి ఎన్నికల పోటీ నుంచి వెనక్కు తగ్గనని తెలిపారు. తనను విమర్శిస్తే ఈ ఎన్నికల పోటీ– నుంచి వెనక్కు తగ్గి సైలెంట్ అయిపోతానని కొంతమంది అనుకు న్నారని పేర్కొన్నారు. తనను విమర్శించే వారు తాను ఇచ్చిన తీర్పు ఒక్కసారి చదవాలని సూచించారు. కోర్టు తీర్పుల గురించి మాట్లాడేవారు వాటిని చదివి మాట్లాడాలని కోరారు. అది తన తీర్పు కాదని.. కోర్టు తీర్పు అని ఉద్ఘాటించారు. తన తీర్పును 11 మంది న్యాయమూర్తులు చదివారని... అందులో ఒక్క విషయాన్ని కూడా మార్చలేకపోయారని సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సల్వా జుడంపై తీర్పు సందర్భంగా హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను దృష్టిలో పెట్టుకుని ఆయన మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలు మసకబారుతున్న సందర్భంలో ప్రతి ఒక్కరూ మాట్లాడాల్సిన అవసరముందన్నారు. ఓటు– వేసే ప్రతి పౌరుడు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రాజకీయ అభిప్రాయాన్ని కలిగి ఉంటారని అన్నారు. నేను ప్రతి ఎన్నికల్లో పాల్గొని నా ఓటు– హక్కు వినియోగించుకున్నాను. పౌరహక్కులు, సామాజిక న్యాయం, ఆదేశిక సూత్రాల గురించి నేను మాట్లాడుతాను. రాజకీయ ముళ్లకిరీటం ఎందుకు నెత్తిన పెట్టుకున్నారని కొందరూ అడుగుతున్నారు. వాళ్లందరికీ రాజ్యాంగాన్ని పట్టుకొని సమాధానం చెబుతున్నాను. ఉప రాష్ట్రపతి పదవి రాజకీయపరమైన పదవి కాదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఐదుసార్లు రాజ్యాంగంపై నేను ప్రమాణం చేశాను. రాజ్యాంగానికి లోబడి ఉండటమే కాదు, కాపాడటం నా బాధ్యతని, ఆదేశిక సూత్రాలను పాటించే వ్యక్తిని నేను అని అన్నారు. ఈ దేశంలోని ప్రజలు ముందు ఓటర్లు, తర్వాతనే పౌరులు అయ్యారు. ఓటరు లిస్ట్ చిత్తు కాగితం అని కొంతమంది అనుకుంటున్నారు. మాకు ఇష్టం ఉన్న వారి పేరు రాస్తాం, ఇష్టం లేని వాళ్ల పేర్లు రాయమంటే ఎలా అని ప్రశ్నించారు. మెజారిటీ ఉంది చట్టం చేస్తాం అంటే ఎలా..?. రాజ్యాంగం మంచి వాళ్ల చేతుల్లో ఉన్నంత వరకే దానికి రక్షణ అని సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.

## ప్రజావాణికి 269 దరఖాస్తులు

కరీంనగర్ : కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 269 మంది అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు బదిలీ చేస్తూ దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను సమీక్షించారు. ప్రజావాణిలోని అన్ని పెండింగ్ దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా అధికారులతో సమావేశం ప్రజావాణి అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం నిర్వహించారు. 15 సంవత్సరాలు నిండిన బాలికలు, 50 సంవత్సరాలు పైబడిన మహిళలు, దివ్యాంగులను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించాలని డిఆర్డిఓ, మెప్మా పీడీలను ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో చదివే బాలికలను ఈ సంఘాల్లో చేరేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల ముఖ గుర్తింపు హాజరును ఉపాధ్యాయుల సాధారణ సెలవులతో సోమవారం నుండి లింక్ చేయాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు అన్ని ప్రభుత్వ వసతి గృహాలను సందర్శించి వసతులు, సౌకర్యాల నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ శాఖ తమ పరిధిలోని ప్రభుత్వ భవనాలు, స్థలాల వివరాలను సమర్పించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంలో అర్హులంతా లబ్ధి పొందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అవినీతి నిర్ణయాలపై నిగ్గు తేల్చాల్సిందే!

కాళేశ్వరం బ్యారేజీల్లో అక్రమాలు, వైఫల్యాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి సీబీఐకి కేసు అప్పగించాలని శాసనసభ నిర్ణయించడం ఆహ్వానించదగ్గ విషయం. ఒకరకంగా ఇది 20 నెలల క్రితమే నిర్ణయం తీసుకోవాల్సిన విషయం. ఆలస్యంగా అయినా అవినీతిపై చర్యలకు సర్కార్ పూనుకుంది. నిజానికి సిబిఐపైన కూడా విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏ కేసులోనూ నిక్కచ్చిగా విచారణ చేయలేకపోతోంది. ఎపిలో వైఎస్ వివేకా హత్య కేసును ఐదేళ్ళ దర్యాప్తుచేసినా తేల్చలేకపోయింది. జగన్ అవినీతి వ్యవహారాల్లో కూడా విచారణ జరగాలి. నిజానికి రాష్ట్ర విభజన తరవాత తెలంగాణ, ఎపిలుఎందుకు అప్పుల్లో కూరుకు పోయాయో, అందుకు ఏయే నిర్ణయాలు అక్రమమో తేల్చి ఆనాటి పాలకులపై ప్రత్యేక విచారణ కమిషన్‌లు వేయాలి. జగన్, కెసిఆర్ పాలనపై సమగ్ర దర్యాప్తు జరిపి, భవిష్యత్‌లో ఇలాంటి పాలకులు రాకుండా ఉండేలా కఠిన చర్యలకు పూనుకోవాలి. మరోవైపు సిబిఐ వ్యవహా రాల్లో కేంద్రం తలదూర్చడం వల్ల కూడా దాని ప్రతిష్ట మంటకలుస్తోంది. ఇకపోతే రాజకీయ అవినీతి కేసుల విచారణకు సిబిఐ విచారణలు సరిపోవు. లోక్‌పాల్ వ్యవస్థ రావాల్సి ఉంది. దేశంలో రాజకీయ అవినీతి బాగా వేళ్లూను కుంది.రాజకీయ నాయకులు పాలనను పక్కన పెట్టి అవినీతిలో మునిగి తేలుతున్నారు. ఇందుకోసం స్వతంత్ర దర్యాప్తు సంస్థ ఉండాల్సిందే. మోడీ ప్రభుత్వం ఈ విషయంలో నిబద్దతను చాటుకుని సర్వ స్వతంత్ర న్యాయవ్యవస్థకు శ్రీకారం చుట్టాలి. కేవలం రాజకీయ అవినీతిని విచారించేందుకు దీని అవసరం చాలావుంది. ఇకపోతే కాళేశ్వరం నిర్మాణమే పెద్ద డొల్ల. అదికేవలం కమిషన్ల కోసం, కెసిఆర్ తన ఎర్రవల్లి పొలం పారించుకునేందుకు కట్టిన కట్టడం తప్ప ప్రజలకు ఉపయోగపడే కట్టడం కాదు. నిపుణుల సూచనలు బేఖాతర్ చేస్తూ కట్టిన కట్టడం అది. అది అవినీతి కట్టడం కాకుంటే...కెసిఆర్ నిజాయితీ పరుడైతే కాళేశ్వరం కమిషన్‌ను వ్యతిరేకించరు. హైకోర్టుకు వెళ్లి కమిషన్‌ను రద్దు చేయమని కోరరు. ఆందోళనలు చేయాలని పిలుపునివ్వరు. దాదాపు పదేళ్ళ పాలించిన కెసిఆర్ కుటుంబం తెలంగాణను అప్పులకుప్పగా చేసి కుటుంబపాలనతో భ్రష్టు పట్టించింది. ఈ క్రమంలో దీనిపై సిబిఐ విచారణను స్వాగతించాల్సిన అవసరం ఉంది. ఆదివారం శాసనసభలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించడం మంచి నిర్ణయంగా చూడాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అంతర్రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఆర్‌ఈసీ, పీఎఫ్‌సీ భాగస్వామ్యమై ఉన్నాయని.. అందుకే కేసును సీబీఐకి అప్పగించడం సముచితమని శాసనసభ భావిస్తోందని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి దోచుకున్నవారిని శిక్షించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులో అక్రమాలపై ఇప్పటివరకు నివేదికలు ఇచ్చిన ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్, కాగ్, జస్టిస్ ఘోష్ కమిషన్... గత ప్రభుత్వాన్ని, నాటి ప్రభుత్వ పెద్దల్ని తప్పుపట్టాయి. తమ పరిధిలో ఉన్న ఏ సంస్థ దర్యాప్తు చేసినా తమ చిత్తశుద్ధిని శంకిస్తారని, అందుకే శషభిషలకు తావు లేకుండా కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు- ప్రకటించారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ చేసిన మోసం అంతాఇంతా కాదు. దీంతో తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారు. ఏఐబీపీ కింద ఏదైనా ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే 75 శాతం నిధులిచ్చే నిబంధన ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 25 ప్రాజెక్టులను ఈ పథకం కింద కేంద్రం గుర్తించింది. ఆ జాబితాలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కూడా ఉంది. ఆ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు మార్చడం తోనే అవినీతికి తెరలేపారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాష్ట్రానికి గుదిబండగా మార్చిన కేసీఆర్, హరీశ్‌రావును శిక్షించాల్సిన అవసరం ఉంది. రాజకీయ నాయకులు తమ ఇష్టాను సారం కట్టడాలను కట్టి డబ్బులు వెనకేసుకోవడం అలవాటుగా చేసుకున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాగే భీమిలి బీచ్‌లో రాజప్రాసాదాలను కట్టుకున్నారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఆకృతి, నిర్మాణం, నిర్వహణ అన్నవి ఓదావరి జలాలను ఉపయోగించాలన్న ప్రాతిపదికగా సాగలేదు. ప్రాజెక్టు వైఫల్యంగురించి ఎన్‌డీఎస్‌ఏ ఇప్పటికే తేల్చిచెప్పింది. ఎన్‌డీఎస్‌ఏ నివేదికను ఎన్‌డీయే రిపోర్టని బిఆర్ఎస్ ఎదురుదాడికి దిగింది. ఒకవేళ ఇది అవినీతి ప్రాజెక్ట్ కాకుంటే మేడిగడ్డ కూలిపోవడం ఎందుకు జరిగిందన్నది ప్రశ్న. అలాగే దీనితో ఉపయోగం లేదని తేలింది కూడా. ఇది ఉపయోగకర ప్రాజెక్ట్ అయితే ఎందుకు బిఆర్ఎస్ తప్పుడు విధానాలతో ఎదురుదాడికి దిగుతుందో చెప్పలేకపోతోంది. మొత్తంగా గోదావరిలో రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయి. దీనిపై విచారణ చేయించి లోపాలు ఎత్తిచూపిస్తే అడ్డుకుంటున్న తీరు బిఆర్ఎస్ అవినీతిని తేటతెల్లం చేస్తోంది. పిసి ఘోష్ కమిషన్ నివేదికలో ఏమైనా లోపాలుంటే వాటిని ప్రస్తావించ కుండా జస్టిస్ ఘోష్‌పై విమర్శలు చేయడం బిఆర్ఎస్ నేతల కక్కుర్తి రాజకీయం తప్ప మరోటి కాదు. నిజానికి తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించుకునేందుకు మహారాష్ట్ర అంగీకరించింది. అక్కడ ప్రాజెక్టు నిర్మించుకోవచ్చని వాప్కోస్ చెప్పింది. అక్కడ 205 టీఎంసీల లభ్యత ఉందని అప్పటి కేంద్ర జలవనరులశాఖ మంత్రి ఉమాభారతి ప్రభుత్వానికి లేఖ రాశారు. ఇవేమీ కాదని... మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టి మూడు లిఫ్టుల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు వీలుగా నివేదిక ఇవ్వాలని ఆ సంస్థను అడిగారు. 2015లో రీడిజైన్ పేరిట కేసీఆర్ పెద్ద ఎత్తున అవినీతికి తెరలేపారు. ప్రాణహిత కాదని చేపట్టిన కాళేశ్వరంతో మూడు బ్యారేజీల నిర్మాణంతో విద్యుత్తు వినియోగం 3వేల మెగావాట్ల నుంచి 8,450 మెగావాట్లకు పెరిగింది రూ.38 వేల కోట్ల ప్రాజెక్టు వ్యయం.. కాళేశ్వరం రీడిజైన్ కారణంగా రూ.1.47లక్షల కోట్లకు చేరింది. ఇది అవినీతికి పరాకష్ట అని లెక్కలు తెలియ చేస్తున్నాయి. అవినీతిపై ప్రపంచమంతా కోడై కూస్తున్నా కెటిఆర్, హరీస్ రావులు ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ తెచ్చానని డాంబికాలు పలుకుతున్న పెద్ద మనిషి అసంబ్లీకి కరావడం లేదు. జస్టిస్ ఘోష్ కమిషన్ తమకు 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని.. అందుకే కమిషన్ నివేదిక చెల్లదని కేసీఆర్, హరీశ్‌రావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విద్యుత్తు కొనుగోళ్లలో అక్రమాలపై జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ ఇవే నోటీసులిస్తే.. అలా ఇవ్వడం చెల్లదంటూ కూడా కేసీఆర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పుడు జస్టిస్ ఘోష్ కమిషన్ అవే నోటీసులివ్వలేదని వితండవాదం చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నిజానికి ఇలాంటి అక్రమాలకు పాల్పడినవారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్ర విభజన తరవాత విపరీతమైన అవినీతి, అక్రమాలకు పాల్పడిన కెసిఆర్, జగన్‌లపై ప్రత్యే విచారణ కమిషన్ వేయాలి. వారి పాలన నాటి నిర్ణయాలను సమీక్షించాలి. ఇందుకు బాధ్యులైన ఇరువురు నేతలను, అందుకు సహకరించిన నేతలను, అధికారలును జైళ్లలో వేయాలి. ఈ కేసులను త్వరగా తేల్చి సమాజానికి ఓ మంచి సందేశం ఇవ్వాలి.

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 ( విజన్ ఆంధ్ర ) : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 86 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## వీధి కుక్కలను పట్టుకుంటాం

### - మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 ( విజన్ ఆంధ్ర ) : వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని 34 వార్డులలో వీధి కుక్కలు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 సెప్టెంబర్ 02 మంగళవారం నుండి వీధి కుక్కలను పట్టుకుంటామని తెలిపారు. వీధి కుక్కలు గుంపులు గుంపులుగా ఏ వార్డులోనైనా కనిపిస్తే వెంటనే లొకేషన్ వాట్సప్ లో సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఏసుదాసు ఫోన్ నెంబర్ 9398 227 053 కు సమాచారం ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు.

## వెళ్లిరా.. వినాయకా

### భేరివారి మండపం వద్ద నిమజ్జనోత్సవం లో కోలా ఆనంద్

శ్రీకాళహస్తి సెప్టెంబర్ 1: వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకుని నిమజ్జనోత్సవాన్ని వచ్చే వినాయక విగ్రహాలకు భక్తులు అడుగడుగునా కర్పూర హారతులతో స్వాగతం పలికారు. దీంతో ఆదివారం రాత్రి పట్టణ వ్యాప్తంగా ఏర్పాటుచేసిన చాలా గణనాధుల నిమజ్జనోత్సవం పూర్తయినట్లు అయింది. ప్రధాన కూడళ్లల్లోని విగ్రహాలకు మాత్రమే 9 రోజు నిమజ్జనోత్సవ వేడుకలు జరపనున్నారు. పట్టణంలోని భేరివారి మండపం వద్ద రాత్రి భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కుమార్ నిమజ్జనోత్సవానికి వచ్చే వినాయక స్వాములకు ప్రత్యేక పూజలు జరిపారు.

## లబ్ధిదారులకు పింఛన్లు అందజేసిన టిడిపి నాయకులు

### అర్హత కలిగిన ప్రతి ఒక్క దివ్యాంగులకు పింఛన్ల పంపిణీ

తుగ్గలి: అర్హత కలిగిన ప్రతి ఒక్క దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు.మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లి గ్రామం నందు పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు భర్త చనిపోయిన మరుసటి నెలకే భార్యకు వితంతు పింఛన్ ను ఉప్పర్లపల్లి సొసైటీ చైర్మన్ అప్పా వేణు,మాజీ సర్పంచ్ శ్రీనివాసులు లు సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో మంగళవారం రోజున అందజేశారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేస్తుందని వారు తెలియజేశారు.నకిలీ పించనుదారులను తొలగించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వారు తెలియజేశారు.మండల పరిధిలోని గల అన్ని గ్రామాల యందు టిడిపి నాయకులు,ప్రజా ప్రతినిధులు సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు.

## ఘోష్ కమిషన్ పక్కా పొలిటికల్ కమిషన్

### - బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 ( విజన్ ఆంధ్ర ) : కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్నదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆరోపించారు. కాలేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ తప్పులు తడకగా ఉందని ఆయన స్పష్టం చేశారు సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల బి జె ఆర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ ఆధ్వర్యంలో ఘోష్ కమిషన్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించాలని చూస్తున్నారు అని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యల పైన కాకుండా కేవలం కాలేశ్వరం ప్రాజెక్టు పైన చర్చలు జరపడం, సీబీఐకి అప్పజెప్పడం వంటివి చేసి పూర్తిగా ప్రాజెక్టును మూసి వేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పార్టీ, కాంగ్రెస్ పార్టీ కలిసి కాళేశ్వరంపైన చేస్తున్న ఈ కుట్రలను ప్రజలు సహించరని తెలిపారు. ప్రజలు త్వరలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గోపాల్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ మేకల చంద్రశేఖర్ రెడ్డి, వికారాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగళ్ళ అశోక్, వికారాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారెగూడెం మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుడు పోరిక శ్యామల్ నాయక్ ను పరామర్శించిన బీఆర్ఎస్ ములుగు జిల్లా ఇన్చార్జ్ బడే నాగజ్యోతి




ములుగు సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు జిల్లా కళాకారుడు, పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పోరిక శ్యామల నాయక్ ఇటీవల అనారోగ్యానికి గురవగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్చార్జి బడే నాగజ్యోతి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు, వారి వెంట ములుగు మండల అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, గోవింద నాయక్, జగదీష్, బాబురావు తదితరులున్నారు. నాగజ్యోతి మాట్లాడుతూ ప్రజల్లో పేరు ఉన్న మంచి కళాకారుడు, కళ ల ద్వారా సమాజంలో మంచి మార్పును తీసుకువచ్చే మనసు కలిగిన కళాకారుడనీ త్వరగా కోలుకోవాలని అన్నారు వారి వెంట తదితర కార్యకర్తలు పాల్గొన్నారు . పరామర్శించిన వారిలో కళాకారులు గోల్కొండ బిక్షపతి, ఎండి రహీముద్దీన్, రేలా విజయ్, కృష్ణ కాలనీ చర్చి పాస్టర్, ప్రగతి కాలనీ ఫాదర్ లు శ్యామల నాయక్ త్వరగా కోలుకోవాలని తమ తమ చర్చి లలో భగవంతున్ని ప్రార్థిస్తామన్నారు . బ్రాహ్మణ పండితులు వారి ఆరోగ్య పరిస్థితి ఆరాదీసి వినాయకుల మందిరంలో, తాము పూజలు జరిపే కోవెలలో త్వరగా కోలుకోవాలని దేవుడిని పూజిస్తామన్నారు. వారి స్నేహితులు పరామర్శించి శ్యామల నాయక్ ఆరోగ్య పరిస్థితిలో గూర్చి హోటళ్లలో, ములుగు కూడలి లో, వారు తిరిగే ప్రదేశాలలో శ్యామల నాయక ఆరోగ్య పరిస్థితి గూర్చి చర్చించుకుంటున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని , ప్రజలలో కీ రావాలని కళాకారుడుగా, రాజకీయ నాయకుడిగ రాణించాలని చర్చించుకుంటున్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను వెంటనే ఇవ్వాలి

**వ్యవసాయ కూలీలందరికీ 12000 భరోసాను తక్షణమే ఇవ్వాలి**

**అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ రమేష్ డిమాండ్**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01(విజన్ ఆంధ్ర): ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను వెంటనే ఇవ్వాలని,వ్యవసాయ కూలీలందరికీ 12000 భరోసాను తక్షణమే ఇవ్వాలని అఖిలబారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిరికొండ మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయం ముందు "వ్యవసాయ కూలీలందరికి ఇందిరా ఆత్మీయ భరోసా 12వేలు" తక్షణమే అమలు చేయాలని డిమాండ్ తో ధర్నా నిర్వహించారు.తహసీల్దార్ కు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ రమేష్ మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఉచిత గ్యారెంటీలో భాగంగా వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలు ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. కానీ తూతూ మంత్రంగా మండలంలోని ఒక గ్రామాన్ని పైలెట్ గ్రామంగా తీసుకొని కొంతమందిని సెలెక్ట్ చేసుకుని అర కొర ఇవ్వడం ఇచ్చిన హామీని తుంగలో తొక్కడమెనన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలులో ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన పని దినాలలో లెక్కధీసుకోవడం, వ్యవసాయంపై ఆధారపడ్డ వ్యవసాయ కూలీలను విస్మరించడం సోచనీయమన్నారు. వ్యవసాయ కూలీలకు వ్యవసాయ రంగంలో వచ్చిన యాంత్రికరణ, వలస కూలీల వల్ల పూర్తిగా ఉపాధి దెబ్బతిన్నది అన్నారు. ఫలితంగా వ్యవసాయ కూలీలకు అన్నమో రామచంద్రా అనాల్సిన దుస్థితి నెలకొన్నది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మీనా వేషాలు లెక్కించకుండా నిబంధనలు పెట్టకుండా ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆంద్రులకు పూనుకుంటామైన ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో లిఅఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా ఉపాధ్యక్షులు బి. కిషోర్, జి. బాల్ రెడ్డి, కోశాధికారి ఎస్ కిశోర్, ఏ.ఐ.యూ.కే.ఎస్. జిల్లా నాయకులు బి.సర్పంచ్, మండల ఉపాధ్యక్షులు వి. భూమాగౌడ్, మండల నాయకులు నిమ్మల. రాములు, ఎస్.గంగారాం, కే.మోతిలాల్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ కి బచ్చుపల్లి ఇషాన్ ఎంపిక



ఖమ్మం సెప్టెంబర్ 1 (విజన్ఆంధ్ర): ఖమ్మం నారాయణ ఇంగ్లిష్ మిడియం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బచ్చుపల్లి ఇషాన్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ కి ఎంపిక య్యాడు.ఎంపికయిన బచ్చుపల్లి ఇషాన్ ను ఖమ్మం నారాయణ విద్యాసంస్థలు ఏ.జి.యం యస్. రాంకీ అభినందించి నారాయణ విద్యా సంస్థలో విద్యా తో పాటు క్రీడలు,అన్ని రంగాలలో కూడా ప్రాముఖ్యత ఇస్తాము అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలొ అర్.ఐ క్రాంతి కుమార్ ఇషాన్ కి అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ అమలోద్భవి బచ్చుపల్లి ఇషాన్ ను అభినందిస్తూ విద్యతోపాటు అన్ని రంగాలలో తమ ప్రతిభను కనబరిచే విధంగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ , డీన్ మాధవరావు, ఎ.ఓ నాగేశ్వరరావు , పి.ఈ.టి చందు తో పాటు పాఠశాల సిబ్బంది , విద్యార్థి తల్లిదండ్రులు , బచ్చుపల్లి నవీన్ కుమార్ , పావని పాల్గొన్నారు.

## సీపీఎస్ అంతం అంటూ TGE JAC ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టరేట్ ముట్టడి




సంగారెడ్డి ,సెప్టెంబర్ 1(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): CPS పంతం అంటూ చైర్మన్ జావీద్ అలీ సెక్రటరీ జనరల్ వైద్యనాథ్‌ల ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులు పెద్ద ఎత్తున సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు TGE.జేఏసీ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినం నిర్వహించారు. సీపీఎస్‌ను రద్దు చేయాలి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ టీజీఈ జేఏసీ చైర్మన్ జావీద్ అలీ సెక్రటరీ జనరల్ వైద్యనాథ్ ల ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులతో కలిసి ధర్నా నిర్వహించారు. భద్రత లేని పెన్షన్ మా కెందుకు ఆర్థిక భద్రతతో కూడిన పాత పెన్షన్ మాకు కావాలి అంటూ ప్లకార్డులతో ప్రదర్శన జరిపారు. CPS అంతం TGEJAC పంతం అంటూ ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈనిరసన కార్యక్రమంలో TGO,TNGO జిల్లా నాయకులు, మహిళా ఉద్యోగ నేతలు ,అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ కల్పన అభినందనీయం

### -బిజెపి ధ్వంద వైఖరి విడనాడాలి



ఖమ్మం ఆర్ సి, సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చేసిన తీర్మానం చారిత్రాత్మకమని దీనిని సిపిఐ పూర్తిగా మద్దతునిస్తూ అభినందనలు తెలియజేస్తుందని సిపిఐ ఖమ్మం జిల్లా సమితి తెలిపింది. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి 42 శాతం రిజర్వేషన్తోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని -ఆయన డిమాండ్ చేశారు. రిజర్వేషన్ అమలుకు సంబంధించి దొడ్డిదారి ప్రయత్నాలు కాకుండా నేరుగా అమలు చేసేందుకు బిల్లును గవర్నర్ వెంటనే ఆమోదించాలని సురేష్ కోరారు. బిసి రిజర్వేషన్ల విషయంలో బిజెపి దొంగాట ఆడుతుందని ఆయన ఆరోపించారు. ఒకపక్క రిజర్వేషన్లు కల్పించాలని అంటూనే మరో పక్క పరోక్షంగా రిజర్వేషన్లను అడ్డుకుంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రజలు బిజెపి కపట నాటకాన్ని కనిపెట్టి తగు రీతిలో -సమాధానం చెప్పాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీశ్రేణులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు నిర్వహించరాదు జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు



మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) : మహబూబ్ నగర్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు 01 నుండి 30 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదు. నిషేధిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము. నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అగుదురని ఎస్పి పేర్కొన్నారు.

## ప్రెస్ క్లబ్‌లో అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న పాత్రికేయులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 ( విజన్ ఆంధ్ర): సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో వినాయక నవరాత్రి ఉత్సవాలుకొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రెస్ క్లబ్ లో అన్నదాన కార్యక్రమం జరిగింది. ముందుగా జరిగినపూజాకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, ప్రెస్ క్లబ్ ఇంచార్జి చిటుకుల మైసారెడ్డి లక్ష్మీ దంపతులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు కలకుంట్ల రంగాచారి, సంఘం నాయకులు నాయిని సంజీవరెడ్డి, ఆకుల పాండు, బబ్బురి రాజు, పాతర్ల వెంకటేశ్వర్లు, రంగధాం పల్లి శ్రీనివాస్ గౌడ్, ఐత శ్రీనివాస్, జర్నలిస్టులు పోతరాజు రమేష్, వెంకన్న, ఇంద్ర సేనా రెడ్డి, ఎం. శ్రీకాంత్, ఇంద్ర శేఖర్ , క్రైం శ్రీనివాస్, రాజబాబు, సాయి చరణ్ గౌడ్, భాస్కర్, కాసర్ల మురళీ, శ్రీనాథ్, శ్రీకాంత్, చందు, సంతోష్, చిన్న నరేష్, గిరి, ఎల్లోహర్, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రంగదాంపల్లి ఎక్స్ రోడ్ లో సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బి.ఆర్.ఎస్ శ్రేణులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి హరీష్ రావు నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకమైన కార్యకలాపాలు చేస్తుండడం గత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి ప్రతిపక్షంలో ఉండి ప్రజల సేవ చేస్తాను అన్నట్లుగానే సిద్దిపేట జిల్లా కేంద్రంతో పాటుగా రూరల్ అర్బన్ ఏరియాలో ఏదో ఒక కార్యక్రమాన్ని చేయడం మనకు అద్దం పట్టినట్టుగా కనబడుతుంది.సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వ్యతిరేకత డి అంటే డి అన్నట్టుగా టిఆర్ఎస్ శ్రేణులు ఈరోజు రంగాధంపల్లి చౌరస్తా వద్ద సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులుకరీంనగర్ హైదరాబాద్ రహదారి పై రాస్తా రోకో చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.కెసిఆర్ హరీష్ రావుల పై సిబిఐ విచారణ చేపట్టడం పై మండి పడుతున్న బిఆర్ఎస్ శ్రేణులు.

## ఏపీని క్యాన్సర్ రహిత రాష్ట్రంగా మార్చడమే ప్రధాన లక్ష్యం

విశాఖపట్నం: ఏపీని క్యాన్సర్ రహిత రాష్ట్రంగా మార్చటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. దానిలో భాగంగానే విశాఖలోని కేజీహెచ్ తో పాటు రాష్ట్రంలోని పలు ఆసుపత్రుల్లో అభివృద్ధి చర్యలు చేపడుతున్నామని, నిధులు కేటాయిస్తున్నామని, వైద్యులను, సిబ్బందిని నియమిస్తున్నామని పేర్కొన్నారు. కేజీహెచ్ క్యాన్సర్ చికిత్సా కేంద్రంలో సుమారు రూ.42 కోట్లతో సమకూర్చిన అధునాతన వైద్య పరికరాలను, స్క్రీనింగ్ యంత్రాలను ఆయన సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. వాటిలో లీనియర్ యాక్సిలరేటర్ 25 కోట్లు, సిటీ సిమ్యులేటర్ 9.5 కోట్లు, బ్రాకీథెరపీ 7.5 కోట్లుతో వీటిని ఏర్పాటు చేశారు.ఉత్తరాంధ్ర ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందించేందుకు గాను రూ.45 కోట్లతో, లీనియర్ యాక్సిలరేటర్, హెచ్.డి.ఆర్. బ్రాకీథెరపీ, సిటీ సిమ్యులేటర్లను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. దీంతో సర్జికల్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ విభాగాలలో సేవలు అందుతాయని, ఇప్పటి వరకు ఇక్కడ సరైన సదుపాయాలు లేకపోవడం వల్ల, క్యాన్సర్ రోగులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇక నుంచి కేజీహెచ్ లో ఆధునిక చికిత్సలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

# భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర): భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు, అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఒకటి సెప్టెంబర్ 2025న ధర్పల్లి మండలం పరిధిలో వాడి గ్రామాన్ని పరిశీలించారు. అక్కడ ప్రజల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని వారు తెలిపారు.ప్రభుత్వ పాఠశాల, బస్టాండు, ముత్యాల చెరువు కట్ట తెగిపోవడంతో వరద ఉధృతి తీవ్రమై బీరప్ప తండలో ప్రధానమైన రహదారులు దెబ్బతిన్నాయని,వారు తెలిపారు. తెగిపోయిన చెరువులను పునరుద్ధరించాలి అన్నారు.విరిగిపోయిన కరెంటు స్తంభాలు యుద్ధ ప్రాతిపదికన బాగు చేయాలని వారు డిమాండ్ చేశారు. దాసు, వేల్పూర్ భూమయ్య,బాలయ్యలు ప్రజలతో మాట్లాడినారు, ప్రజలు మాట్లాడుతూ మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని మా ఇల్లు పంట పొలాలు వరదలలో మునిగిపోయాయని స్థానికులు తమ ఆవేదనను తెలియజేశారు. దెబ్బతిన్న, వ్యవసాయం పంటలకు ఎకరానికి 25000 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధితులకు అండగా నిలిచి మనోధైర్యాన్ని అంది ఇవ్వాలని వారు కోరారు.కూలిపోయిన పేదల ఇళ్లకు నష్టపరిహారాన్ని ఇప్పించాలని, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకములు ఇండ్లు నిర్మించి వాళ్ళని వారు స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కి కోరారు. ధర్పల్లి మండలంలో గ్రామాలను, తండాలను సందర్శించిన బృందంలో న్యూ డెమోక్రసీ భీంగల్ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి జెపి గంగాధర్ ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కమిటీ కార్యదర్శి కారల్ మార్క్స్ నాయకులు నిమ్మల భూమేశ్వర్, పిట్ల ఎల్లయ్య, నర్సాగౌడ్, రమేష్ గౌడ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 1(విజన్ ఆంధ్ర): ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం మొత్తం 99 ఫిర్యాదులు రాగా, అందులో జిల్లా అధికారులకు 30 ,రెవెన్యూ శాఖకు 69 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. వీధి కుక్కల సమస్య ఎక్కువగా ఉన్నందున వీధి కుక్కలపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఎంపీడీవోలు వెంటనే పంచాయతీ కార్యదర్శులతో ఈ విషయం పై సమావేశం నిర్వహించాలన్నారు. ప్రత్యేక అధికారులు హాస్టళ్లు, పాఠశాలలు తనిఖీ చేయాలని చెప్పారు. దర్తి ఆబా జనజాతీయ యోజన తదితర పథకాల కింద చేపట్టిన యూనిట్ల గ్రౌండింగ్ తదితర అంశాలను కలెక్టర్ సమీక్షించారు. ప్రత్యేక అధికారులు మండలాలను సందర్శించినప్పుడు ఏదైనా చిన్న చిన్న పనులు మంజూరు చేయవలసి వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామ రావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ , ఆర్డీవోలు, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# ప్రవక్త బోధనలకు అనుగుణంగా జీవితం గడపాలి మొహమ్మద్ అజాహరుద్దిన్




ఖమ్మం, సెప్టెంబర్1 (విజన్ఆంధ్ర): ప్రవక్త మొహమ్మద్ ప్రవచనాలను అనుసరించి మనిషి వ్యక్తిగత , సామాజిక జీవితాలను చక్కదిద్దుకోవాలని జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా మొహమ్మద్ అజా హరుద్దిన్ అన్నారు. జమాఅతె ఇస్లామి హింద్ సెప్టెంబర్ 1 నుండి 15 వరకు మొహమ్మద్ ప్రవక్త (సఅసం) అందరు కోసం ప్రచార ఉద్యమంలో బాగంగా జమాఅతె ఇస్లామి హింద్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మనిషి ప్రాపంచిక జీవితం ఒక పరీక్షా వ్యవస్థ ఇక్కడ చేసే ప్రతి పనిని దైవం వద్ద జవాబు చెప్పుకోవాల్సి ఉంది ఎవరైతే ప్రవక్త బోధనలకు అనుగుణంగా జీవిస్తాడో శాశ్వత స్వర్గానికి వాటికి భిన్నంగా జీవించిన వ్యక్తి నరకానికి పాత్రుడవుతాడు అన్నారు. మనిషి ఎల్లప్పుడు దైవనికి భయపడుతూ జీవితం గడిపినపుడే. ఇహపరలోకాల్లో సాఫల్యం పొందుతాడన్నారు. ఈ జీవితం అశాశ్వతమైనదని , అసలు జీవితం పరలోక జీవితమని అక్కడ సాఫల్యమే నిజమైన సాపల్యమన్నారు. ఇహపర లోకాల్లో సుఖశాంతులు సంతృప్తి. సాఫల్యాలు పొందాలంటే మనిషి యొక్క సామాజిక జీవితం, కుటుంబం జీవితం ఆచార వ్యవహరాలు, ప్రవర్తన, ఆర్ధిక లావాదేవీలు ప్రతి ఒక్కటి ఖుర్ఆన్ ఆదేశాలు మరియు అంతిమ దైవ ప్రవక్త మొహమ్మద్. బోధనలకు అనుగుణంగా జీవితం గడపాలన్నారు. ఉత్తమ సమాజం సామాజిక రుగ్మతులను రూపుమామటానికి ఇహ పరలోకాల సాఫల్యం కోసం ప్రవక్త మొహమ్మద్. బోధనలు ఎంతో దోహదపడతాయని చెప్పారు ఆయన అందరి వాడు అని కేవలం ఒక వర్గానికే కాకుండా సమస్త మానవాళికి మార్గ దర్శకంగా పంపబడ్డారని అన్నారు.అనంతరం జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ మానవు లందరూ ఒకే చోట జీవిన మనుగడ సాగించినప్పుడు ఒకరికొకరు సోదర సోదరీమణులు పరస్పరం గౌరవించుకున్నప్పుడు సమాజంలో శాంతి సామ రస్యాలు పెంపొందుతాయన్నారు. పోస్టర్ విడుదల అనంతరం జమాతే ఇస్లామీ హింద్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించే మొహమ్మద్ ప్రవక్త అందరు కోసం ప్రచార ఉద్యమం పోస్టర్ ను జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా మొహమ్మద్ అజాహరుద్దిన్, రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యాక్రమములో జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్ , నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్, సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్,ఉపాధ్యక్షురాలు సమీనా, సెంట్రల్ అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్ , నార్త్ అధ్యక్షురాలు హుస్సేన్ బి , సౌత్ అధ్యక్షురాలు నాజియా తబస్సుం ,వెస్ట్ అధ్యక్షురాలు ఫర్జానా, ఐట రీజినల్ సెక్రెటరీ మొహమ్మద్ ముజీబ్, జిల్లా మీడియా సెక్రెటరీ అబ్దుల్ మలిక్, యంపీజే జిల్లా అధ్యక్షులు ఖాసిం సభ్యులు షెక్లతీఫ్ ,అక్బర్ మూసా, ఖలిల్ అహ్మద్ ఖాన్,జమీల్ అహ్మద్ ఖాన్,అబ్దుల్ రహీం, మదార్, సఫ్దర్ ఖాన్, గౌస్, అబ్దుల్ రజాక్, ఫయాజ్.షేక్ హసన్ మియా ,షెక్ ఇలియాస్,షెక్ మలిక్, హాది,షెక్ లతీఫ్ , ఏజాస్, జహిరా, నస్రీన్ ,నసీమున్నిసా , ఫైజా ఇరమ్ , రాఫిఖా, ఉమ్మె హబీబా, అఫ్రోజ్, హాజిరా, నూరీ అఫ్ష ,షాజియా, ఫర్జానా, సీమా , సల్మ అఫ్రోజ్, అర్షియ ,నూర్జహన్, షభానా తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### మొత్తం 126 దరఖాస్తుల రాక

విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి), సెప్టెంబర్ – 01: ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 126 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 37, హౌసింగ్ శాఖకు 20, డీఆర్డీఓకు 10, జిల్లా విద్యాధికారికి 9, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా ఉపాధి కల్పన అధికారికి 7 చొప్పున, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి 5, ఎస్డీసీ, ఎస్పీ ఆఫీస్ కు 4 చొప్పున, జిల్లా పంచాయతీ అధికారి, సెస్ కార్యాలయానికి 3 చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా నీటి పారుదల



శాఖ అధికారి, ఎస్సీ కార్పొరేషన్, ఏ డీ ఎస్ ఎల్ ఆర్, జిల్లా ఉద్యానవన అధికారికి రెండు చొప్పున, జిల్లా వైద్యాధికారి, ఈఈ మిషన్ భగీరథ, సబ్ రిజిస్టర్ సిరిసిల్ల, ఈఈ పీఆర్, డిస్ట్రిక్ట్ మైనార్టీ ఆఫీస్, ఎంపీడీఓ తంగళ్ళపల్లి, ఇల్లంతకుంటకు ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరులో యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు..

### మద్దతు తెలిపిన బీఆర్ఎస్ నేతలు

మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో గత 15 రోజుల నుంచి యూరియా కోసం రైతులు అల్లాడుతున్నారు. టోకెన్లు ఇచ్చి యూరియా ఇవ్వకపోవడంతో అసహనంతో రగిలిపోయిన రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. జిల్లా కేంద్రంలోని డీసీఎంఎస్ కార్యాలయం వద్ద భారీ ఎత్తున యూరియా కోసం చేరుకున్న రైతులు అక్కడ యూరియా లేదని తెలిసి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అంతటితో ఆగకుండా పాత బస్టాండ్ ముందు బైఠాయించారు. అయినా అధికారులు స్పందించకపోవడంతో అక్కడి నుంచి నినాదాలు చేస్తూ కొత్త బస్టాండ్ చేరుకొని హైదరాబాద్– మహబూబ్‌నగర్ రహదారిపై రాస్తారోకోకు దిగారు.దీంతో అంబేద్కర్ చౌరస్తా వద్ద భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది. బస్టాండ్ ఎదురుగా రైతులు ఆందోళనకు దిగడంతో బస్సులన్నిటిని వేరే రూట్ ల నుంచి మళ్లించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు చేరుకొని సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వం కుట్ర పూరితంగా రైతులకు యూరియా లభించకుండా చేస్తుందని విమర్శించారు. వందలాది మంది రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తుంటే యూరియా కొరతలేదని చెప్పడానికి ప్రభుత్వం సిగ్గు లేకుండా వ్యవహరిస్తుందని మాజీ మంత్రులు ఆరోపించారు.

## ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- సిరిసిల్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ
- విద్యాలయం పరిసరాలు పరిశుభ్రం చేయించాలని ఆదేశాలు



విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి), సెప్టెంబర్ – 01: ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే గదికి వెళ్లారు. ఆహార పదార్థాలు సిద్ధం చేస్తుండగా, పరిశీలించారు. అనంతరం 6 నుంచి 10 తరగతి గదుల్లోని విద్యార్థుల ను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధిస్తుండగా, పరిశీలించారు. 10 వ తరగతి విద్యార్థులకు ఫిజిక్స్ పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,అన్ని సబ్జెక్టుల పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని సాధన చేయించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశు భ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఆవరణ అంతా మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించాలని సూచించారు.

## ప్రజల సొమ్ము అంటే అంత తేలిక

- 25 కేజీల బ్యాంకు బంగారం తాకట్టు పెట్టి క్రికెట్ బెట్టింగ్..
- మంచిర్యాల బ్యాంకు మేనేజర్, క్యాషియర్ నిర్వాకం!
- మంచిర్యాల చెన్నూరు ఎస్‌బీఐలో ఘటన
- ఖాతాదారులకు చెందిన 25 కిలోల బంగారం స్వాహా




సిద్దిపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర): బ్యాంకు మేనేజర్, క్యాషియర్, సిబ్బందే సూత్రధారులు క్రికెట్ బెట్టింగ్ కోసం బంగారాన్ని వేరేచోట తాకట్టు పెట్టిన నిందితులు మొత్తం 47 మందిపై కేసు నమోదు, 15 కిలోల బంగారం రికవరీ బ్యాంకు ఆడిటింగ్‌లో వెలుగు చూసిన భారీ కుంభకోణం కంచే చేను మేసిన చందంగా, ప్రజలు ఎంతో నమ్మకంతో దాచుకున్న బంగారానికే బ్యాంకు సిబ్బంది కన్నం వేశారు. ఖాతాదారుల నమ్మకాన్ని సొమ్ము చేసుకుని, వారి గోల్డ్ లోన్ ఖాతాల నుంచి ఏకంగా 25 కిలోల బంగారాన్ని దొంగిలించి, ఆ సొమ్ముతో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడినఘటనమంచిర్యాలజిల్లాచెన్నూరులోవెలుగుచూసింది. ఈ భారీ మోసంలో బ్యాంకు మేనేజర్, క్యాషియర్లే ప్రధాన సూత్రధారులు కావడం కలకలం రేపుతోంది. చెన్నూరులోని భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ) బ్రాంచిలో ఈ కుంభకోణం జరిగింది.

## ప్రజావాణికి జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలి

### ఆదేశించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్, సెప్టెంబర్ 01 :( విజన్ ఆంధ్ర) ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. అత్యవసరమైతే తన అనుమతి తీసుకుని, తమ కింది స్థాయి అధికారిని ప్రజావాణికి పంపాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులే స్వయంగా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని స్పష్టం చేశారు. సోమవారం ఐ.డీ.ఓ.సీలో అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. 74 వినతులు అందగా, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ఎంతో కీలకంగా భావించే ప్రజావాణికి జిల్లా అధికారులు గైర్హాజరు కాకూడదని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్ రావు, మెప్మా పీ.డీ రాజేందర్, ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ధ్వంసం అయిన రహదారులను వెంటనే మరమ్మత్తులు చేపట్టండి



విజన్ ఆంధ్ర ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 01: ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలలో అకాల వర్షాలకు ధ్వంసం అయి నటువంటి రహదారు లను వెంటనే మరమ్మ త్తులు చేపట్టాలని పంచాయతీరాజ్ శాఖ డిఈ శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మానక కుమార్ యాదవ్ పాల్గొన్నారు

# సిద్దిపేట జిల్లాలో డెంగ్యూ కేసులు పెరగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 01 సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర): జిల్లాలో డెంగ్యూ కేసులు అధికంగానమోదవుతున్నాయని, జిల్లా వైద్య ఆరోగ్య, గ్రామపంచాయతీ, మున్సిపల్ శాఖల తో పాటు ఆయా మండల ప్రత్యేక అధికారులు అప్రమత్తం కావాలని ప్రజల్లో డెంగ్యూ బారిన పడకుండా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. సోమవారం సమీకృతజిల్లాకార్యాలయసముదాయంలోని సమావేశ మందిరంలోజిల్లాఅధికారులతో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ కేసులు ఎక్కువ నమోదు ఔతున్నాయి. డోర్ టు డోర్ అవేర్నెస్ తీసుకురావాలనీ ఫీవర్ సర్వే నిర్వహించాలని సీరియస్‌గా పని చెయ్యాలనీ ప్లేట్ లెట్స్ తగ్గకుండా జాగ్రత్త చర్యలు అలాగే ఎక్కువ మొత్తం లో బ్లడ్ యూనిట్ కోసం మెడికల్ క్యాంపు ఇతరత్ర విద్యా సంస్థలలో బ్లడ్ క్యాంపు నిర్వహించాలని, జిల్లాలోని అర్ఎంపి పైనల కఠినంగా వ్యవహరించి ఫస్ట్ ఎయిడ్ వైద్యం తప్ప అసాధారణ వైద్యం చేయకుండా నోటీస్ జారీ చెయ్యాలని డి ఎం అండ్ ఎచ్ ఓ నీ ఆదేశించారు. తరుచు చెత్త బండి ద్వారా చెత్త సేకరణ చెయ్యాలని ప్రతి ఇంట్లో నీటి నిల్వలు ఉండకుండా డ్రైడే సక్రమంగా నిర్వహించాలని, డెంగ్యూ సోకకుండా దండోరా వేయించాలనీ అలాగే ఫామ్ ప్లేట్ ముద్రించి గ్రామాల్లో ప్రతి ఇంటింటికీ ప్రచారం చేసి ప్రజల్లో అవేర్నెస్ తీసుకురావాలని డిపిఓ నీ ఆదేశించారు. డెంగ్యూ బారిన పడకుండా అధికారుల సూచనలు పాటించడం ప్రతి పౌరుని బాధ్యతగా భావించాలనీ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో పంచాయతీ అధికారులు, మున్సిపాలిటీలో మున్సిపల్, ప్రభుత్వ విద్యాసంస్థలలో వారానికి రెండు సార్లు ఫ్యాగింగ్ చెయ్యాలని తెలిపారు. జిల్లాలోని అన్ని వాటర్ ట్యాంక్లు15రోజులకొకసారి తప్పనిసరిగా శుభ్రం చెయ్యాలని మిషన్ భగీరథ డిఈ, ఏఈ సూపర్ చెకప్ చెయ్యాలని ఆదేశించారు. అలాగే మిషన్ భగీరథ పంపు హౌస్ లను నీటి శుభ్రతను మానిటర్ చెయ్యాలని ఆదేశించారు. జిల్లాలో వర్షాలు విస్తారంగా కురిసి ఇప్పటికే చెరువులు, కుంటలు నిండాయి. రాబోయే రోజుల్లో సైతం వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్నిచెరువులు, కుంటల కట్టల పరిస్థితిని చెక్ చెయ్యాలనీ గండ్లు పడే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ఇసుక సంచులు అందుబాటులోఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ మరియు మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. అన్ని తహసీల్దార్ కార్యాలయంలో జెసిబి, ఇసుకసంచులుఅందుబాటులో ఉంచుకొని ఎలాంటి ప్రమాదం ఎదురైన వెంటనే అప్రమత్తం కావాలని ఆదేశించారు. అర్ అండ్ బి, పంచాయతీ రాజ్ ఇంజనీర్ అధికారులులో- లెవెల్వంతేనలను,పురాతన వంతెనలు పర్యవేక్షణ చేసి వంతెన కింద చెట్లు పొదలు తొలగింపు చర్యలు తీసుకోవాలి. వనమహోత్సవ కార్యక్రమంలో అన్ని మున్సిపల్ పరిధిలో వేగం పెంచి వారం రోజుల్లో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. జిల్లాలో ఆదేశించారు.

# ఖమ్మం సంజీవరెడ్డి భవన్‌లో సంబురాలు



ఖమ్మం ఆర్సి సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర): జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బీసీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ఆమోదించినందున పెద్ద ఎత్తున జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ల ఆధ్వర్యంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, నాగండ్ల దీపక్ చౌదరి, పోట్ల నాగేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, కొండబాల కోటేశ్వరరావు, యరగర్ల హనుమంత రావు,టిపిసిసి ప్రధాన కార్యదర్శులు నూతి సత్యనారాయణ, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, కట్ల రంగారావు, యర్రం బాలగంగాధర్ తిలక్, చోటా బాబా,రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహా రావు, హారికా నాయుడు,కార్పొరేటర్లు కమర్తపు మురళీ , కన్నం వైష్ణవిప్రసన్న కృష్ణ,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, వేజండ్ల సాయి కుమార్, సాధు రమేష్ రెడ్డి శ్రేణులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బి సి బిల్ పై గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి టపాసులు కాల్చి సంబురాలు నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఇట్టి విషయాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసు కెళ్లాలని 10 ఏళ్ళు అధికారంలో ఉండి కేసీఆర్ బీసీలను అనగదొక్కారని,కేసీఆర్ చేసిన బిసి బిల్లు బిసిలకు మరణ శాసనం అయ్యిందని. బిసి కులఘనన చేసి పకడ్బందీగా గా బిసి బిల్లు తెచ్చి బిసిలకు రాజకీయ సుస్థిర స్థానం కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదని రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ఆశయాల మేరకు ఎవరి జనాభా ప్రకారం వారి వాటా ఉండాలన్న లక్ష్యం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు క్యాబినెట్ మంత్రి వర్గం నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పని చేసిందన్నారు. కులఘనన చేపట్టి బీసీ కమిషన్,డెడికేటెడ్ బిసి కమిషన్ వేసి అసెంబ్లీ, మండలి లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ బిల్లు చేశారని, ఆ బిల్లులు గవర్నర్ రాష్ట్రపతికి పంపి ఆలస్యం అవుతుంటే కోర్ట్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ చేయమంటే ఆర్డినెన్స్ తెచ్చారని, ఆర్డినెన్స్ కూడా గవర్నర్ ఆమోదించకపోవడంతో నిన్న అసెంబ్లీ లో మళ్ళీ రిజర్వేషన్లు పరిమితి ఎత్తివేస్తూ 42 శాతం బిసి రిజర్వేషన్లు చేసి బిల్లు పాస్ చేసి చూపించారని, కులఘనన, బిసి కమిషన్, డెడికేషన్ కమిషన్, క్యాబినెట్ సమావేశంలో ఆమోదం, అసెంబ్లీ ఆమోదం, ఆర్డినెన్స్, ఇప్పుడు అసెంబ్లీ లో రిజర్వేషన్లు పరిమితి ఎత్తివేస్తూ బిల్లు ఇన్ని రకాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు మంత్రి వర్గం పూర్తి చిత్తశుద్ధితో పని చేసిందన్నారు. ఎన్ని రాజకీయ, సాంకేతిక, న్యాయ పరమైన అడ్డంకులు వచ్చినా ఎదుర్కొని నేడు బిసిల రిజర్వేషన్లు విషయంలో అన్ని చేసి చూపించారని, మన చిత్తశుద్ధి, పని తనాన్ని కాంగ్రెస్ నాయకులు జిల్లా లో, మండలాల్లో, పట్టణాలలో,గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, బిసి రిజర్వేషన్లు హీరో గా కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ, ఖర్గే మరియు మన రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలబెట్టాలనీ, స్థానిక సంస్థల ఎన్నికలలో మనం పూర్తి స్థాయిలో వియయం సాధించాలని, 20 నెలల కాంగ్రెస్ పాలనలో చేసిన ప్రజా పాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, బిసి రిజర్వేషన్లు పెద్దఎత్తున కింది స్థాయి వరకు తీసు కెళ్ళాలని సంకల్పించారు.

## ఇటీవల కురిసిన భారీ వర్షాలు వల్ల దెబ్బతిన్న రహదారులకు సంబంధించి అంచనాలు రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు



నల్గొండ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 1(విజన్ ఆంధ్ర) : సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి భారీ వర్షాలు , వరద నష్టాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల భారీ వర్షాలకు ఆర్ అండ్ బి రహదారులు మాత్రం దెబ్బతినడం జరిగిందని, అందువల్ల నష్టం అంచనా వివరాలను వెంటనే తయారుచేసి సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల జరిగిన నష్టాలపై వేగవంతంగా నివేదికలు సమర్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ & బి, పంచాయతీ రాజ్ శాఖ ల కి చెందిన రోడ్లు తెగిపోవటం, లోలెవల్ కాజ్ వే లు, కల్వర్ట్ ల డ్యామేజ్, ఇరిగేషన్ కి సంబంధించి మైనర్, మేజర్ ప్రాజెక్ట్ లకి, చెరువు కట్టలకి చేయాల్సిన మరమ్మత్తులు సంబందించిన వాటి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరదల వల్ల పంచాయతీ రాజ్, ఆర్ & బి రోడ్లు, అగ్రికల్చర్, విద్యుత్ మిషన్ భగీరథ, ఇరిగేషన్ తదితర శాఖలకి సంబందించిన నష్టాలపై వేగవంతంగా నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు %ఒ% భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పంచాయతీ రాజ్ గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి సీతక్కవ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, సి ఎస్ రామకృష్ణారావు, సీనియర్ ఐ ఏ ఎస్ అధికారులు,ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో పలు సూచనలు చేశారు. జిల్లా నుండి ఎస్ పి శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక, ఆర్డీవోలు,గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్,పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్లు,తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# వరద నష్టంపై వివరాలు సమర్పించండి

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష




నిజామాబాద్, సెప్టెంబర్ 01 :( విజన్ ఆంధ్ర ) ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాటిల్లిన నష్టాలపై సమగ్ర వివరాలతో తక్షణమే ప్రభుత్వానికి నివేదికలు పంపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో భారీ వర్షాలు, వరద సహాయం పైన సెక్రటేరియట్ నుండి సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో సోమవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. వరద ప్రభావానికి గురైన జిల్లాలలో నెలకొని ఉన్న పరిస్థితి గురించి కలెక్టర్లను వాకబు చేశారు. తక్షణ సహాయక చర్యల కోసం నిధులు మంజూరు చేస్తున్నామని ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు. విపత్తు సహాయ నిధిని కూడా ఆయా అవసరాల కోసం వినియోగించుకోవాలని సూచించారు. వరదల కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశించారు. రాబోయే రోజుల్లోనూ మరో నెల రోజుల వరకు ఇదే రీతిలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచనలు చేసినందున ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగినా, కలెక్టర్, ఎస్పీలు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితిని పర్యవేక్షించాలని, సహాయక చర్యలు ముమ్మరంగా జరిగేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా జాయింట్ కలెక్టర్‌కు పిడిఎస్యు వినతి పత్రం



ఖమ్మం సెప్టెంబర్ 1 ( విజన్ ఆంధ్రా): విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పట్టింపు లేకుండా గాలికి వదిలేసిందని, రెండేళ్లుగా విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్,కాస్మోటిక్, డైట్ బిల్లులు విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో ఉందని పి డి యస్ యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తిప్పరపు. లక్ష్మణ్ అన్నారు. పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించిక ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి పోర బాటయాత్ర గత వారం రోజులుగా జిల్లాలో విస్తృతంగా పర్యటించి విద్యార్థుల సమస్యలను పోరుబాట యాత్ర బృందం సర్వే నిర్వహించిందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులను వేధిస్తున్న అనేక సమస్యలు హాస్టల్స్ లో విద్యాసంస్థలలో ఉన్నాయని పేర్కొన్నారు. సంవత్సరాల తరబడి హాస్టల్స్ బిల్డింగులకు కనీసం రంగులు కూడా వేయలేని స్థితి ఉందని స్కావెంజర్లు లేకపోవడంతో మరుగుదొడ్లు పరిశుభ్రత లేక కంపుకొడుతున్నాయని అన్నారు. బిల్డింగ్ శిధిల అవస్థలో ఉన్నాయని తెలిపారు నూతన గురుకులాలకు సొంత భవనాలు లేవని అద్దె భవనాలలో ఇరుకు గదులలో అవస్థలు పడుతూ విద్యార్థులు తలదాచుకుంటున్నారని ప్రభుత్వం అద్దెను కూడా చెల్లించకపోవడంతో బిల్డింగ్ ఓనర్స్ విద్యార్థులను ఎప్పుడు బయటకు పంపుతారోనని విద్యార్థులు బిక్కుబిక్కున ఉంటున్నారని అన్నారు. లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటున్న అధికారులు కనీసం వసతి గృహాల పర్యవేక్షణ చేయడంలో కూడా వెనుకబడి నిర్లక్ష్యం అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు వరుస్తున్న ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థులకు ఇవ్వకుండా ఫ్లీజ్ భాదలను కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపై మోపుతోందని అన్నారు. సుమారుగా 10 లక్షల మంది విద్యార్థులు తమ చదువులను రియంబర్స్మెంట్ పై ఆధారపడి కొనసాగిస్తున్నారని, సర్కారు ఒక్క పైసా చెల్లించకపోవడంతో విద్యాసంస్థలు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించలేమని చేతులెత్తేసినా,విద్యార్థి సంఘాలు సీఎం ఇంటిని ముట్టడించినా ఎలాంటి స్పందన లేకుండా ఉన్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో చెప్పిన విధంగా విద్యారంగ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.


# దీక్ష అకాడమీ సిద్దిపేట విద్యార్థినిలకు మహిళల రక్షణ,షీటీమ్ విధుల గురించి, అవగాహన కల్పించిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, షీటీమ్ బృందం

**అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు**
**విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 1(విజన్ఆంధ్ర): విద్యార్థి దశలో సమయం వృధా చేయవద్దు, సమయం ఎంతో విలువైనది. చదువుకు సమయానికి ప్రాముఖ్యత ఇవ్వాలి. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడం ఆదేశానుసారం మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయడంజరుగుతుందన్నారు. మేడం,ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా అన్ని స్కూళ్లలో షీ టీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అమ్మాయిలను ఎవరైనా అవహేళన చేసిన,ఏ విధమైన ఇబ్బందులకు గురిచేసిన వెంటనే లాంటి సమస్య ఉన్న ఒక చిట్టి రాసి బాక్స్ లో వేయాలని సూచించారు. దానికి సీక్రెట్‌కి షీ టీమ్ బృందం వద్ద ఉంటుందని వారు వారానికి ఒకసారి వచ్చి కి ఓపెన్ చేసి అందులో ఉన్నఫిర్యాదులపై తగుచర్యలుతీసుకుంటారని సూచించారు. విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్,మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మాముఖ్యబాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వంకష్టపడచదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రవీణ్, ఫ్యాకల్టీ సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళ కానిస్టేబుళ్లు రజని, మమత, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో69, దరఖాస్తులు, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): సెప్టెంబర్ 01: కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. అమరేందర్, దేవ సహాయం, తో కలిసి జిల్లా కలెక్టర్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని ప్రజావాణిలో ప్రజలు నుంచి వివిధ సమస్యల తో కూడిన దరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు సంబందించిన మొత్తం (69) దరఖాస్తులను స్వీకరించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అట్టి దరఖాస్తుపై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి జాప్యం లేకుండా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి, వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ లో ఆప్‌లోడ్ చేయాలని తెలిపారు. ప్రజలకు జిల్లా నలుమూల నుండి వచ్చి సమస్యలతో కూడిన ఫిర్యాదులు సమర్పిస్తున్నందున, ప్రజావాణిపై నమ్మకం కల్పించే బాధ్యత అధికారుల పై ఉందని తెలిపారు. అలాగే తిరస్కరణకు గురైన దరఖాస్తులపై తప్పక రిమార్కులు వ్రాయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


# మట్టి తరలింపుకు అవసరమైన అనుమతులు పొందాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**
**రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన**
**మట్టి అనుమతుల పై సమీక్ష సమావేశం**
**నిర్వహించిన జిల్లా కలెక్టర్**



విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల ఆర్ సి, సెప్టెంబర్-01: జిల్లా లో రైల్వే లైన్ నిర్మాణానికి మట్టి తరలింపు అవసరమైన అనుమతులు పకడ్బందీగా పొందాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన మట్టి అనుమతుల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రైల్వే లైన్ నిర్మాణం కోసం తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామం చంద్రవాగు చెరువు నుంచి లక్ష క్యూబిక్ మీటర్ల మట్టి కేటాయింపు చేయగా ఇప్పటి వరకు 90 వేల 672 క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు జరిగిందని అన్నారు. సిరిసిల్ల లో రైల్వే స్టేషన్ నిర్మాణం, రైల్వే లైన్ నిర్మాణం కోసం సమీపంలో గల పాయింట్ నుంచి అవసరమైన మట్టి తరలింపు కేటాయింపు చేయాలని, దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మట్టి తరలింపు కు తగిన విధంగా సినరేజి చార్జిలు వసూలు చేయాలని అన్నారు. నిర్దేశిత కేటాయింపుల మేరకు మాత్రమే మట్టి తరలింపు జరగాలని, అదనంగా మట్టి తరలించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రైల్వే శాఖ ఇంజనీరింగ్ అధికారి మూర్తి కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# హరీష్, సంతోష్ వల్లే కేసీఆర్‌పై మరకలు : కవిత



సిద్దిపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర): కేసీఆర్ కుమార్తె కవిత మరోసారి బీఆర్ఎస్ పార్టీలో అణుబాంబు వేశారు. కేసీఆర్ పై సీబీఐ విచారణకు ఆదేశించిన అంశంలో కడుపు రగిలిపోతోందని మీడియా ముందుకు వచ్చిన ఆమె ..కేసీఆర్ పై మరకలు పడటానికి హరీష్ రావు, సంతోష్ రావే కారణం అని నేరుగా ఆరోపణలు చేశారు. వారిద్దరూ తీవ్రమైన అవినీతికి పాల్పడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. కేసీఆర్ కు డబ్బు యావ లేదని.. కానీ హరీష్ , సంతోష్ లు మాత్రం భారీగా అవినీతికి పాల్పడ్డారన్నారు. అందుకే హరీష్ రావును గతంలో కేసీఆర్ నీటి పారుదల మంత్రిగా తొలగించారని కూడా కవిత గుర్తు చేసుకున్నారు. తన తండ్రిపై సీబీఐ కేసు నమోదు చేస్తే.. కేసీఆర్ పరువుపోతే తనకు ఆవేదన ఉండదా అని కవిత కంటతడి పెట్టుకున్నారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. తాను ఇవాళ ఇలా మాట్లాడుతూంటే తన వెనుక ఎవరో ఉన్నారని ఆరోపిస్తారని నిజానికి వారే రేవంత్ రెడ్డితో కలిసి తన తండ్రిపైకుట్రచేస్తున్నారన్నట్లుగా మాట్లాడారు. కవిత అమెరికా నుంచి వచ్చిన తర్వాత తెలంగాణ జాగృతి సభ్యులతో సమావేశం అయ్యారు.

# బీడీ కార్మికులకు కనీస పెన్షన్ 6000 రూపాయలు పెంచాలి

## వరద బాధితులకు బియ్యం నిత్యవసర సరుకులు అందజేత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01: (విజన్ ఆంధ్ర ): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సర్వం కోల్పోయి నిరాశ్రయులైన సిరికొండ మండలం కొండూరు గ్రామ ప్రజలకు మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరికెల నర్సారెడ్డి సుమారుగా 200 బస్తాల బియ్యం నిత్యావసర సరుకులు సోమవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, వరద బాధితులకు తక్షణంగా సహాయం అందజేస్తుందని ఎవరు చింతించాల్సిన అవసరం లేదని ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం తప్పక మంజూరు చేయిస్తుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరికొండ మండల అధ్యక్షులు బాకారం రవి, సల్ల రాజారెడ్డి, సురేష్, సిరికొండ సొసైటీ చైర్మన్ చెల్లెమ్ గంగాధర్, ఎండి ముషీర్, రామ్ రెడ్డి, ఆరె ప్రవీణ్, నాగరాజు, మోతే నవీన్ రెడ్డి, గరుగుల అజయ్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా యువ నాయకులు బండారి నరేష్, గంగాధర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**- తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బి. గోవర్ధన్, సుతారి రాములు**

**హనుమకొండలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సమితి సమావేశం**

హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 ( విజన్ ఆంధ్ర ) : కేంద్ర ప్రభుత్వం ఈపీఎఫ్ ట్రస్టు బోర్డు కమిటీ నిర్ణయించిన ప్రకారం బీడీ కార్మికులకు కనీస పెన్షన్ 6000 రూపాయలు పెంచాలని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బి. గోవర్ధన్, సుతారి రాములు డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ బాల సముద్రంలోని ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సమితి సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి. గోవర్ధన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు కార్యదర్శి రిపోర్ట్ ప్రవేశ పెట్టారు. అనంతరం బి. గోవర్ధన్, సుతారి రాములు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయకుండా అలసత్వం వహిస్తుందని ఆరోపించారు. ఈపీఎఫ్ ట్రస్ట్ బోర్డ్ కమిటీలో కార్మిక శాఖ ఆర్థిక శాఖ సమావేశం నందు నిర్ణయించిన ప్రకారం బీడీ కార్మికులకు 6 వేల రూపాయల కనీస పెన్షన్ అమలు చేయాలన్నారు. బీడీ పరిశ్రమపై విధించిన ఆంక్షలను నిలిపివేసి



పరిశ్రమలు రక్షించి కార్మికుల ఉపాధిని కాపాడాలన్నారు. బీడీ పరిశ్రమపై జీఎస్టీ ని తగ్గించి, బీడీ కార్మికుల సంక్షేమ నిధి సెస్సును యధావిధిగా కొనసాగించి సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. అలాగే బీడీ ఉపకార వేతనాలు విద్యార్థులకు ప్రోత్సహించే విధంగా పెంచాలన్నారు. సంక్షేమ దవఖానాలో డాక్టర్లను, సిబ్బందిని పెంచి మందుల స్టాకు ఉంచాలన్నారు. బీడీ కంపెనీలలో నెలలో 26 రోజులు పని కల్పించి ఆకు తంబాకు చేతినిండా ఇవ్వాలని, నాసిరకం తునికాకు సరఫరా చేయడం వలన 1000 బీడీలకు సరిపోక సగం తొట్టి నింపడం జరుగుతుందని, దీనివలన కూలి సగం నష్టపోతున్నమన్నారు. ఈ నాసిరకం తునకకు వాపస్ తీసుకోవాలని, కటింగ్ బేసిక్ పైకి కత్తిరించి ఆవరేజ్ పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులతో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం 2014 కట్ ఆఫ్ తేదీని ఎత్తివేసి 2016 రూపాయల జీవన భృతిని నాలుగు వేల రూపాయలకు పెంచాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని, స్థలముండి నిర్మించుకునే కార్మికులకు ఐదు లక్షల నుండి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం పెంచాలన్నారు. తమిళనాడు రాష్ట్రంలో ఆల్ ఇండియా బీడీ సిగార్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ తీర్మానం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ జిల్లా కేంద్రం జాతీయ కమిటీ సమావేశం డిసెంబర్ 9 మరియు 10 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ మహాసభలు బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరుగుతుందన్నారు. ముందుగా సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ సభ్యుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ ఆయన కార్మిక రంగానికి చేసిన సేవలను కొనియాడుతూ ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తూ జోహార్లు తెలిపారు. ఈ జిల్లా నుండి నూతనంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి సభ్యునిగా ఎన్నికైన తోట బిక్షపతిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు .ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, ఎఐటియుసి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు కొక్కుల శాంత, కేవీ అనసూయ, కె. గోదావరి, బత్తిని సదానందం, కడారి రాములు, ఎస్ భానుచందర్, తిరునారి లక్ష్మణ్, రాష్ట్ర కోశాధికారి ఎండి ముక్రం, కమిటీ నేతలు అనుకరి అశోక్, డి మహేష్, ఎండి కాసిం, ఆది రంగారెడ్డి, గుంటి రాజేందర్, జగిత్యాల, నిజామాబాద్, వరంగల్, హనుమకొండ, సిద్దిపేట, మెదక్, అదిలాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాల నుండి రాష్ట్ర సమితి సభ్యులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా ఎండి అబ్దుల్ హకీమ్ పదవి విరమణ, వీడ్కోలు

### శాలువాతో సత్కరించిన నగర మేయర్ నీరజ

ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 1 ( విజన్ఆంధ్ర ): ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో డ్రైవర్ గా పని చేస్తూ, పదవి విరమణ పొందిన ఎండి అబ్దుల్ హకీం సేవలను కొనియాడుతూ, తాను చేస్తున్న విధులకే పరిమితం కాకుండా, కార్యాలయానికి వచ్చిన వారికి తమ సమస్యలు పరిష్కరించుకోవటానికి ఎవరిని కలవాలో, ప్రజా సేవలో భాగంగా వారికి దిశా నిర్దేశం చేసేవారని, అజాతశత్రువుగా, అన్ని వర్గాల నుండి ప్రశంసలు పొందిన ఎండి అబ్దుల్ హకీం ఆదర్శంగా నిలుస్తారని, వారి సేవలను కొనియాడారు.





మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అనిల్ కుమార్, సహాయ కమిషనర్ శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, కార్పొరేటర్లు, కాంట్రాక్టర్లు , పత్రికా విలేకరులు, మత పెద్దలు, అభిమానులు, ఇతర జిల్లా నుండి కూడా ఈ కార్యక్రమానికి తరలివచ్చిన అతిధులతో, కుటుంబ సభ్యులతో, కార్పొరేషన్ మీటింగ్ హాల్ క్రిక్కిరిసి పోయింది. గత 35 సంవత్సరాలుగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తూనే, ఉమ్మడి జిల్లాల ప్రభుత్వ డ్రైవర్ల సంఘానికి అధ్యక్షుడిగా కొనసాగుతూ, తన పదవి కాలంలో అనేక సంస్కరణలు తెచ్చారని, కష్ట కాలమైన కరోనా మహమ్మారి సమయంలో తన ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా, కుటుంబాన్ని కూడా పట్టించుకోకుండా, నిరంతరంగా సేవలు అందించారు అని, తనను ఆశ్రయించిన వారి సమస్యల పట్ల స్పందించి, కులమతాలకు అతీతంగా తన సేవా తత్పరతను చాటుకున్నారని, మతపరమైన కార్యక్రమాలలో కూడా హకీం సేవలు ప్రముఖంగా ఉన్నాయని, అబ్దుల్ హకీం తన విధులను, నీతి నిజాయితీలతో నిర్వర్తించారని, ప్రజాసేవ చేయటం తన సహజ గుణంగా మారిన హకీం భవిష్యత్తులో డివిజన్ కార్పొరేటర్ గా, తిరిగి మునిసిపల్ కార్యాలయంలో అడుగు పెట్టాలని, దానికి కావలసిన అన్ని అర్హతలు హకీంకు ఉన్నాయని సభకు విచ్చేసిన వక్తలు, పెద్దలు, అభిమానులు కొనియాడారు. ఉద్యోగం ఏదైనా నిబద్ధతతో, నిజాయితీతో, నమ్మకంతో విధులు నిర్వహిస్తూ, కుటుంబాన్ని కూడా క్రమశిక్షణతో మార్గం చూపారని, అబ్దుల్ హకీం భావి జీవితం ప్రశాంతంగా, ఆయు ఆరోగ్యాలతో గడపాలని అభిమానులు ప్రార్థించారు. చివరగా సన్మాన గ్రహీత అయిన ఎండి అబ్దుల్ మాట్లాడుతూ, తన విధి నిర్వహణలో అధికారుల, సహచరుల, కుటుంబ సభ్యుల, స్నేహితుల, మత పెద్దల సహకారం సంపూర్ణంగా లభించిందని, అందుకు భగవంతుడిని, పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు

## ప్రైవేటు ఆసుపత్రిలో జర్నలిస్టుల వైద్య ఖర్చులలో 50% రాయితీ ఇవ్వాలి

**ప్రైవేయిట్ ఆసుపత్రుల్లో జర్నలిస్టుల కుటుంబాలకు రాయితీపై వైద్యం అందించాలి**

**జిల్లా కలెక్టర్ కు టిఎస్ జేయు వినతి**



భూపాలపల్లి జిల్లా 01 సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్ట్ కుటుంబాలకు జిల్లాలోని అన్ని ప్రైవేటు,కార్పోరేట్ ఆస్పత్రులు,డయోగ్నస్టిక్స్ సెంటర్ లలో 50శాతం రాయితీ పై వైద్య సేవలు అందించేలా చొరవ తీసుకోవాలని కోరుతూ టిఎస్ జేయు(తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్) జిల్లా నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా టిఎస్ జెయు జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తడుక సుధాకర్ లు మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రింట్స్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎలాంటి జీతభత్యాలు లేకుండా పనిచేస్తూ అహర్నిశలు ప్రజాసేవకు పాటుపడుతున్నారని అన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమం,అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడం,ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్తూ పరిష్కరించేందుకు అలుపెరుగని కృషి చేస్తున్నారని తెలియజేశారు.ఈ సందర్భంలో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే చాలా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్ట్ కుటుంబానికి జయశంకర్ భూపాలపల్లి లోని అన్ని ప్రైవేటు,కార్పోరేట్ ఆస్పత్రులతో పాటు డయోగ్నస్టిక్స్ సెంటర్లలో 50%శాతం రాయితీతో వైద్య సేవలు అందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ తరుపున కలెక్టర్ కు విన్నవించుకోవడం జరిగిందని వారు తెలిపారు.కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు జిల్లా ఉపాధ్యక్షులు వలి,గట్టు రవీందర్,జిల్లా సహాయ కార్యదర్శి క్యాతం వెంకటేశ్వర్లు,జిల్లా సంయుక్త కార్యదర్శులు కడపాక రవి,బొచ్చు భూపాల్, బొల్లెపెల్లి జగన్,మారపెల్లి చంద్రమౌళి, యాంసాని రాజు,ప్రచార కార్యదర్శి కారుకూరి సతీష్,క్యాతం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల ను పూజిద్దాం పర్యావరణంను పరిరక్షిద్దాం

**శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు వినాయక చవితి పర్వదినం శుభాకాంక్షలు**

**పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి. సెప్టెంబర్ 1: (విజన్ ఆంధ్ర): కెపి. హెచ్ . బీ.డివిజన్ పరిధిలోని ఆరవ ఫేస్ లో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీఏసీ చైర్మన్ . ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడుహొవినాయకుడు. అని హొఅందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని ఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటంచేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు అని దేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు అని సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయకహొచవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారు.అని.పండుగ ను చక్కటి వాతావరణం లోకుటంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా ,సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపు నివ్వడం జరిగినది.అదేవిదంగా వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులు కలిపిం చాలని ,పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగినది .ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం లో జరుపుకునేందుకు వీలుగా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది అని పిఎసి చైర్మన్ పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం మరియు చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని , అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అదేవిధంగా భవిష్యత్ తరాల ను దృష్టిలో పెట్టుకొని సమాజ హితం పర్యవరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఓక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని ,పర్యావరణ సమతుల్య త దెబ్బ తింటుంది అని కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేశాల్, నాయి నేనీ చంద్రకాంత్ రావు , శేరి సతీష్ రెడ్డి,కార్యకర్తలు ,భక్తులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలపై పిఎసి చైర్మన్‌కు వినతి పత్రం



శేరిలింగంపల్లి సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర): చందానగర్ డివిజన్ పరిధిలోని భవానిపురం వికర్ సెక్షన్ కాలనీ వాసులు పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్‌లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది.దీనిపై పిఎసి చైర్మన్ సానుకూలంగా స్పందించి ఈ సందర్భంగా భవానిపురం వికర్ సెక్షన్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని, అదేవిధంగా భవానిపురం వికర్ సెక్షన్ లో అంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను పూర్తి చేయాలని పిఎసి చైర్మన్ వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ మాట్లాడుతూ త్వరలోనే భవానిపురం వికర్ సెక్షన్ కాలనీ లో త్వరలోనే పర్యటిస్తానని,త్వరలోనే రోడ్డు పనులను ప్రారంభిస్తామని, కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను, త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలనే అవసరమున్న చోట రోడ్లను మరియు యు జి డి పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని పనులను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పిఎసి చైర్మెన్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి మరియు కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గోపనపల్లి తండా లో గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించిన బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి. సెప్టెంబర్ 1 ( విజన్ ఆంధ్ర): శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా లో తుల్జా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ కు ఈరోజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి, నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోపనపల్లి తండా ప్రాంత అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని విజయవంతంగా ఉత్సవాలను నిర్వహించినందుకు తుల్జా భవాని యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ బిల్లు ఆమోదం చరిత్రాత్మకం

### మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) : పంచాయతీరాజ్ చట్ట సవరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం, అట్టి బిల్లులను ఉభయ సభలు ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ, నేడుమహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించడం జరిగింది. అనంతరం బిల్లుల ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ టీపీసీసీ ఉపాధ్యక్షులు వేణు గౌడ్ మరియు జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి, డీసీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా జియంఆర్ మాట్లాడుతూ.. నమ్మకం అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే నమ్మకమని పంచాయతీరాజ్ చట్ట సవరణ, బీసీ బిల్లు ఆమోదం సందర్భంగా అది మరోసారి నిరూపితమైందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి, కులగణన చేసి దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల్లో 50 శాతం పరిమితి ఇప్పుడు బీసీలకు మరణ శాసనంగా మారిన వైనాన్ని గుర్తించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 లోని సెక్షన్ 285A ని సవరించి, అసెంబ్లీ, మండలిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ బిల్లు చేశామని అన్నారు. గతంలో అసెంబ్లీ, మండలిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం బిల్లులను, ఆమోదించి గవర్నర్ కు పంపించామని, హైకోర్టు ఆదేశాల మేరకు లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణ కోసం ఆర్డినెన్స్ తెచ్చామని, అది కూడా గవర్నర్ ఆమోదించకపోవడంతో ఆదివారం నాడు శాసనసభలో రిజర్వేషన్ల పరిమితి ఎత్తేస్తూ 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో పాస్ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై ఉన్న చిత్తశుద్ధిని చాటుకుందన్నారు.



## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర): గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ పట్టణం లోని హనుమంతు రావు నగర్ కాలని నందు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. దాతలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆ బొజ్జ గణపయ్యకు పూజలు నిర్వహించి అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతం చేశారు . ఈ కార్యక్రమంలో విగ్రహ దాత పల్లపు ఉప్పలయ్య, సౌండ్ బాక్స్ దాత శేషం చిన్న, మాజీ కౌన్సిలర్లు పోతరాజు రాజు, చాగంటి





భాగ్యమా, విజయమ్మ, మంగళపెల్లి రాజ్ కుమార్, గండికోట నరసింహ, ఐరన్ షాప్ యాకన్న, ఉంద్రాతి రంజిత్, కాంపెల్లి వెంకటేష్, తమటం రాములు, తిరుపెల్లి నర్సింహా, ఇటుకల రాజు, మేకల గోపాల్, తిప్పర్తి, సైదులు, కత్తుల నరేష్, ఫ్రెండ్స్ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు దానబోయిన నరసింహ, ఉపాధ్యక్షుడు జినక సతీష్, యూత్ సలహాదారుడు తమటం రాము, వేమూరి సర్వయ్య, మాదాసు రాజు మరియు ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో సహకరించిన దాతలకు, భక్తులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజలకు మెరుగైనా వైద్యం అందించాలి - జిల్లా కలెక్టర్



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01,(విజన్ ఆంధ్ర): వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి సిబ్బంది హాజరు రిజిస్టర్ మందుల స్టాక్ రిజిస్టర్ ను చూశారు. ఓపి,జనరల్ వార్డులను పరిశీలించి వైద్య సేవల గురించి ఆరా తీశారు. రోగులతో మాట్లాడి ఆసుపత్రి సేవలను గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆసుపత్రి ఆవరణ,బెడ్స్ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్,వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 78 కోట్లతోఆధునిక హంగులతో ప్రారంభనికి సిద్ధమైన జిల్లా కారగారం

**ముప్పై ఎకరాల్లో పూరితైన చంచల్ గూడ జైల్తరహాలో 18నెలల్లో పూర్తి చేసిన జైల్ నిర్మాణం... డీ ఈ సి ఇన్ ఫార్ స్ట్రెక్షర్ అండ్ ఇండియా ప్రైవెట్ లిమిటెడ్ కంపని, నిర్మాణపనులు అమోహం.**





సిద్దిపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా పట్టణ కేంద్రంలో ఉన్న సబ్ జైలు ఇప్పుడు ఎన్సాన్ పల్లి శివారులోని వైద్య కళాశాల సమీపంలో ఆధునిక హంగులతో ముప్పై ఎకరాల స్థలంలో జిల్లా కారాగారం రూపుదిద్దుకుంది. జిల్లాలో కొత్తగా నిర్మాణం ఐవున్న కారగారం గురించి ఆదివారం జిల్లా జైలర్ వికాస్ ను అడిగి తెలుసుకోగా వారు ఇల వివరించారు. ఉమ్మడి జిల్లలో, అప్పటి నేరస్థుల సంఖ్యను అంచనావేసి నిర్మించిన ఉప కారంగరంలో, ఇప్పటి ఆధునిక యుగంలో జరుగుతున్న నేరల సంఖ్య పెరిగి సామార్థ్యనికి మించి వస్తున్న నేరస్థుల ఎక్కువైంది. కనుక రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ఉప కారంగరాల సామార్థ్యన్ని ప్రస్తుత నేరాల అంచనాబట్టి కొత్త ఉప కారంగరాల నిర్మాణాలను చేపడుతున్న జాబితాల్లో సిద్దిపేట జిల్లా కూడా ఉంది. కనుక అందుకు అనుగుణంగా 2018వ సంవత్సరంలోనిర్మాణ పనులను చేపట్టుటకు అప్పటి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్ ఎల్ ఏ హరీష్ రావు ప్రత్యేక చొరవ తీసుకోని, ప్రస్తుతం ఉప కారాగారంగా పరిగణలో ఉన్న రాబోయే రోజుల్లో జిల్లా జైల్ కారగారంగా అంచనా వేసి జైల్ నిర్మాణానికి బీజం వేశారు. తర్వాత ఎన్సాన్ పల్లి శివారులోని వైద్య కళాశాల సమీపంలో స్థల పర్శిలన చేపట్టి 78కోట్ల వ్యయంతో జిల్లా ఉప జైల్ కారగారం నిర్మాణం పనులు చేపట్టుటకు టెండర్ల పక్రియను పూర్తి చేశారు. ప్రస్తుత ఆధునిక యుగంలో దేశం అభివృద్ధిలో దూసుకుపోతున్న తీరుగా నేరాలుకూడా అదే తరహాలోఅధికమౌతున్నాయి. గతం కంటె ఎక్కువగా నేరల సంఖ్య పెరగడం వల్ల, నేరాలకు ఒడిగట్టిన వారిలో మార్పు రావాలని, జైల్ కు వచ్చిన ప్రతి నేరస్తుడు పచ్చతాపడుతూ చేసిన నేరంపై ఆత్మవిమర్శన చేసుకొని సహృదయంతో సతప్రవర్తన దారిలోకి తానంతటా తాను వచ్చే విదంగా ఇక్కడ వారికి విద్య బోదన,క్రీడలు,సామూస్కృత కళలను ఇక మరెన్నో వాటిపై మనిషి ఆర్ధిక జీవనభివృద్ధిలో భాగమని తెలుపుతూ వారికి అవగాహనాకలిగించడంవల్ల నేరం చేసిన వారిలో కొంతమేరకు మార్పులు వచ్చి నేరాలపట్ల మొగ్గుచుపకుండా కొత్త జీవితం ప్రారంభించిన వారు ఎందరో ఉన్నారని జైలర్ వికాస్ వివరించారు. 2018లో పూర్తనా టెండర్ పనులు చేపట్టడంలో 5 సంవత్సరాలుగా జాప్యం అయినప్పటికి 2023లో జైల్ కారగారా నిర్మాణ పనులుప్రారంభించిన, డీ ఈ సి ఇన్ ఫార్ స్ట్రెక్షర్ అండ్ ఇండియా ప్రైవెట్ లిమిటెడ్ కంపని, పద్దెనిమిది నెలల్లో పూర్తి చేసి ప్రారంభనికి సిద్ధపరిచిందని తెలిపారు. త్వరలో జిల్లా కారగరంలో 66 పోస్టులను భర్తీకి సిద్ధం. తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ద్వారా 66 పోస్టులను భర్తీ చేయనున్నారు. జైలు అధికారుల కోసంప్రత్యేకంగా ఆధునికంగా క్వార్టర్స్ ను నిర్మిస్తున్నారు. స్వస్తిక్ ఆకారంలో నిర్మాణం జరుపుకుంటున్న జిల్లా జైలు ఆధునిక అంగులతో నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధమైంది.

# రక్త దానం ప్రాణ దానం

## స్వచ్ఛంద రక్త దాన శిబిరం ప్రారంభించిన సీపీ సాయిచైతన్య



నిజామాబాద్ సెప్టెంబర్01(విజన్ ఆంధ్ర): రక్తం దానం చేస్తే ఎన్నో ప్రాణాలు కాపాడగలమని ఇది ఒక మనిషి జీవితం కోసం మనం చేయగల గొప్ప సేవ అని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 66వ సంవత్సరం ఆవిర్భావం సందర్భంగా నిర్వహించిన “ స్వచ్ఛంద రక్తదాన శిబిర “ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రారంభించారు. నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ ఫిల్లింగ్ స్టేషన్ లో సోమవారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం కార్యక్రమం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి సారథ్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఆయన హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మన రక్తం ఎవరికో ఒకరి ప్రాణాన్ని నిలబెట్టగలదని, అది మనకు తెలుసు అందుకే ఎప్పుడైనా అవకాశం ఉన్నప్పుడల్లా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ తరపున, సామాజిక బాధ్యతగా ఇటువంటి సేవా కార్యక్రమాల్లో ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎం.పూర్ణచంద్రరావు, పోలీస్ వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ తిరుపతి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఆంజనేయులు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారులు మోహన్ కిషోర్, అరుణ్ కుమార్, అబ్దుల్ ఫర్వాజ్ వి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్లు డాక్టర్ శ్రీజ, శ్రీనివాస రెడ్డి



ఖమ్మం ఆర్ సి, సెప్టెంబర్ 1 ( విజన్ ఆంధ్రా): ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తు లను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన పి. కావ్య తనకు కల్లూరు సాంఘిక సంక్షేమ గురుకులంలో 7వ తరగతి సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీ, లింగం బంజర గ్రామస్థులు గ్రామంలో గతం నుంచి ఉన్న రోడ్డును ట్రాక్టర్ ద్వారా దున్ని చెడగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, రోడ్డును తిరిగి ప్రజా ప్రయోజనార్ధం నిర్మించి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం పార్శీబంధంకు చెందిన షేక్ ఆసియా తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామానికి చెందిన జి. సత్యనారాయణ పుట్టకోట చెరువు 50 ఎకరాల పాటు ఆక్రమణకు గురైందని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటూ చెరువు సుందరీకరణ, ఆధునీకరణ పనులు చేపట్టాలని దరఖాస్తు చేయగా కలెక్టరేట్ ఈ విభాగం సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, అధికారులు, పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించండి

**- జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి జిల్లా సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 36 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బడే నాగజ్యోతి ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా జాతీయ రహదారిపై ధర్నా



ములుగు సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సోమవారం: జిల్లా కేంద్రంలో జాతీయ రహదారిపై బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జి బడే నాగజ్యోతి పార్టీ శ్రేణులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటం దగ్ధం చేయడానికి ప్రయత్నం చేయగా పోలీసులు దానిని భగ్నం చేశారు. అనంతరం వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సీతక్క డౌన్ డౌన్, రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అన్నారు. బడే నాగజ్యోతి మాట్లాడుతూ కెసిఆర్ సారథ్యంలో ప్రాణాలకు తెగించి కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్ర అత్యున్నత చట్టం అని, తెలంగాణ అసెంబ్లీలోని నాలుకోట్ల ప్రజల హక్కులను రేవంత్ రెడ్డి కాలరాచాడని తెలిపారు. పోరాటాలతో సాధించిన తెలంగాణ గడ్డపై ముఖ్యమంత్రిగా ఉండి ఆంధ్ర ప్రయోజనాల కోసం రేవంత్ ఆరాటపడడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. అసెంబ్లీలో జరిగిందంతా తెలంగాణను బలిపెట్టి బనకచర్ల కోసం రేవంత్ ఆడిన బాగోతం తప్ప ఇంకోటి కాదన్నారు. కాలేశ్వరంపై సిబిఐ విచారణ అనేది ఒక పార్టీ పైన జరుగుతున్న దాడి కాదు మొత్తంగా తెలంగాణను ఏడారిగా మార్చే విద్రోహ చర్య భావిస్తున్నామని ఒక వైపు రేవంత్ మరోవైపు బాబు ఇంకోవైపు మోడీ ముగ్గురు కలిసి తెలంగాణను శాశ్వతంగా దెబ్బతీసే దుర్మార్గమైన కుట్రలు తెరతీశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొండపాకలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపుకలెక్టర్ గరీమగ్రవాల్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి01 సెప్టెంబర్( విజన్ ఆంధ్ర ): సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల కొండపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. అటెండెన్స్, ఓ పి రిజిస్టర్ వెరిఫై చేశారు. డాక్టర్ మరియు సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలి. సీజనల్ వ్యాధులకు సంబంధించి నిర్ధారణ పరీక్షలు, మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. పిఎచ్సి లోపల,పరిసరాలు శుబ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. రోగులతో మాట్లాడుతూ వర్షాకాలం కావున అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఇంటి చుట్టూ నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని, కాచి చాలార్చిన నీటినే తాగాలని, ఆహారం వేడిగా ఉన్నపుడే తినాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట ఎం పి డి ఓ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప,సెప్టెంబర్ 1: (విజన్ ఆంధ్ర)– ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు,సూచించారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండాచూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు

1) చక్రాయిపేట మండలానికి చెందిన చెందిన వెంకటసుబ్బయ్య ఊరు నందు సొంత భూమి ఉందని ఆ భూమిని ఆక్రమించారని తగు విచారణ జరిపించి మా భూమిని మాకు ఇప్పించాలని కోరుతూ అర్జీనిసమర్పించారు.

2) కమలాపురం మండలం వికలాంగుల కాలనీకి చెందిన బి పుల్లయ్య కొందరు వ్యక్తులు భూమి ఆక్రమించారని, తగు విచారణ జరిపించి మాకు భూమిని ఇప్పించాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అరవై రోజుల విస్తృత ప్రచారం కల్పించాలని గోడప్రతులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి వెంకటపతి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నలంద కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని తెలంగాణ మానవ హక్కుల సంఘం యాజమాన్యానికి ఆదేశాలు

నల్లగొండ, ఆర్ సి సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర) : నల్గొండ జిల్లా చెర్ల పల్లి-హైదరాబాద్ రోడ్డులోని నలందా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ యాజమాన్యం 2021-2025 విద్యా సంవత్సరంలో బి.ఫార్మసీ పూర్తి చేసిన 16 మంది విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్లు ఇవ్వాలని తెలంగాణ మానవ హక్కుల సంఘం కాలేజీ యాజమాన్యాన్ని ఆదేశించింది..తెలంగాణ మానవ హక్కుల సంఘం చైర్మన్ గౌరవ డాక్టర్ జస్టిస్ షమీం అఖ్తర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు ఉత్తరులను జారీ చేశారు. నలంద ఫార్మసీ కాలేజ్ యాజమాన్యం ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉందని సర్టిఫికెట్లు ఇవ్వకుండా నిరాకరించడం రాజ్యాంగబద్ధమైన మౌలిక హక్కుల ఉల్లంఘనగా, ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద హక్కుల ఉల్లంఘనగా కమిషన్ పేర్కొంది. విద్యను మౌలిక మానవ హక్కుగా పరిగణిస్తూ, విద్యార్థులకు తక్షణ ఉపశమనం కల్పించాలని సిఫార్సు చేసింది. అలాగే కాలేజ్ చైర్మన్/డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్‌ను సెప్టెంబర్ 8 వ తేదీన విచారణకు హాజరుకావాలని సమన్లు జారీ చేశారు. ఈ ఆదేశ ప్రతులను నల్గొండ జిల్లా కలెక్టర్, తెలంగాణ ఉన్నత విద్యామండలికి కూడా పంపినట్లు ఉత్తర్వులో తెలిపారు.

# పిడ్డెంపల్లి గ్రామానికి వెంటనే తారు రోడ్డు వేయాలి

## ఎంపీడీవో సూపర్డెంట్ కు వినతి పత్రం అందజేత





నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 01, (విజన్ ఆంధ్ర): దామరగిద్ద మండలం పిడ్డెంపల్లి గ్రామానికి ఆర్ అండ్ బి రోడ్డునుండి గ్రామానికి ఉన్న పిడబ్ల్యు రోడ్డు వర్షాల కారణంగా మనుషులకు సైతం నడవడానికి రాలేనంతంగా పాడయిన రోడ్డు ను వెంటనే బిటిరోడ్డుగా మార్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా సిపిఎం బృందం మహేష్ కుమార్,జోషి లు గ్రామస్తులతో కలిసి రోడ్డును పరిశీలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79సంవత్సరాలు గాడుస్తున్న గ్రామానికి తారు రోడ్డు లేక పోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వాలు మారిన గ్రామానికి ఉన్న రోడ్డుకు మోక్షం రావడం లేదన్నారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు ఓట్ల అవసరాలకోసం రోడ్డు వేస్తామని హామీనిచ్చి ఎన్నికలయ్యాక ప్రజలను మోసం వేయడం జరుగుతుందన్నారు. గతంలో పదిసంవత్సరాలుగా అధికారంలో ఉన్న టి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే గా ఉన్న వారు గ్రామప్రజలను ఓట్లు వేసుకొని మోసం చేశారన్నారు. 2023 ఎన్నికల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గెలిచిన వెంబడే రోడ్డు వేస్తామని ప్రజలకు హామీనిచ్చారని అన్నారు ఎమ్మెల్యే మాటనిలుపుకోవాలని కోరారు. భారీ వర్షాల కారణంగా రోడ్డు పూర్తిగా పాడై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కనీసం ఆటోలో వెళ్లడానికి కూడా రావడం లేదన్నారు,గ్రామానికి వచ్చే బస్ కూడా రావడం లేదని అన్నారు ప్రజలు ఆసుపత్రికి వెళ్ళాలంటే మద్యలో ఏమౌతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. గర్భావతి మహిళలు మాత్రం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఆసుపత్రికి వెళ్తున్నారని అన్నారు. ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తత్కాలికంగా గుంతలకు మట్టి వేసి వెంటనే తారు రోడ్డు మంజూరు చేసి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చి సూపరిండెంట్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మహేద్ కుమార్ గౌడ్,జోషి,బాల్ రాజ్, మహేష్, వెంకటప్ప, నగేష్,హన్మంతు,హరిజన్ వెంకటప్ప, శాను,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలతోనే పూజలు జరుపుకోవాలి

## పర్యావరణాన్ని రక్షించటం మనందరి బాధ్యత



శేరిలింగంపల్లి. సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర): బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బసుత్కర్ జగదీశ్వర్ రావు శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధి లోని గోపనపల్లిలో గల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఈరోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బసుత్కర్ జగదీశ్వర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ విఘ్నాధిపతి వినాయకుని పూజించడం ద్వారా చేపట్టే పనుల్లో ఆటంకాలు తొలగి, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలుగుతాయి. గణపతి నవరాత్రులను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు మట్టి విగ్రహాలతోనే పూజలు జరుపుకోవాలి. పర్యావరణాన్ని పరిరక్షించడం మన అందరి బాధ్యత” అని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ దేవేష్ నిగమ్ , గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రాఘవేంద్ర, సాయి కిరణ్, ప్రణీత్, జయకర్, నవీన్, నిఖిల్, హేమంత్, తేజ, ప్రసాద్, వంశీ, నరేష్, జస్వంత్, మణికంఠ,రూపేష్,వినీత్, శ్రీను,అజయ్ తదితరులు పాల్గొన్నారు

# మహబూబ్‌నగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం

## కంటెయినర్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

మహబూబ్‌నగర్,సెప్టెంబర్1 : మహబూబ్‌నగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. సోమవారం తెల్లవారుజామున అడ్డాకుల మండలం కాటావరం స్టేజి సమీపంలో 44వ జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న కంటెయినర్ లారీని ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా.. ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. బస్సు హైదరాబాద్ నుంచి ప్రొద్దుటూరు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులను అఫ్రస్ ఉన్నిసా (70), హసన్ (35), ఎల్లమ్మ (45)గా గుర్తించారు. క్షతగాత్రులను 108 వాహనంలో మహబూబ్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## సాంప్రదాయ సాంకేతిక పరిజ్ఞానాల అవగాహన కార్యక్రమం



వరంగల్, హన్మకొండ జిల్లాల బ్యూరో చీఫ్ 01సెప్టెంబర్ ( విజన్ ఆంధ్ర) హన్మకొండ జిల్లాలో బీమదేవరపల్లి మండలం, గట్లనర్సింగాపూర్ గ్రామంలో రైతులకు సాంప్రదాయ సాంకేతిక పరిజ్ఞానాల (ఇండెజెనెస్ టెక్నీకల్ నాలెడ్జ్ ఐ టీ ఎస్ ) పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడిందాని ప్రకటనలో తెలిపారు,ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్. యూనివర్సిటీ డీన్ డాక్టర్ భూపాల్ రాజ్, కోఆర్డినేటర్ జి. శ్రీకర్ రెడ్డి, ముత్త శ్రావ్య, దివ్య పాల్గొన్నారు,విద్యార్థులలో పూజా, సంజనా, నవ్య, సౌజన్య, శివాని, సుమంజలి, నందిని ప్రదర్శనలో భాగమయ్యారు.రైతులకు సహజ వ్యవసాయంలో ఉపయోగించే ముఖ్యమైన ద్రావకాలు మరియు వాటి తయారీ విధానాలపై ప్రత్యక్ష ప్రదర్శన చేశారు. అందులో అండార్క్, సంజీవక్, అమృతపాని, నీమాస్త్ర, జీవామృతం, పంచగవ్య, బీజామృతం తయారీని చూపించారు.రైతులు సులభంగా అర్థం చేసుకునే విధంగా ప్రతి ద్రావకం యొక్క తయారీ పద్ధతి, వాడుక మరియు ప్రయోజనాలను వివరించారు. రసాయనాలపై ఆధారపడకుండా, పంటలకు ఆరోగ్యకరమైన పెరుగుదల కలిగించడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు సాంప్రదాయ పద్ధతులపై ఆసక్తి చూపించి, తమ పొలాల్లో ఈ సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగించుకోవడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు.

## ఉచిత హోమియో వైద్య శిబిరం



ఖమ్మం, సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర) తెలంగాణ వీరనారి మహిళా సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పి ఆర్ దేవి అద్వర్యంలో ఇండిగో హోమియో హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత హోమియో వైద్య శిబిరాని నిర్వహించారు . బిపి , షుగర్ , థైరాయిడ్ , చర్మ వ్యాధి పరీక్షలు నిర్వహించి ఉచితంగా హోమియోపతి మందులు పంపిణీ చేశారు . దాదాపు 100 మంది దాకా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకున్నారు . ఈ హోమియోపతి మందులు జలుబు , జ్వరాలు మరియు దీర్ఘాలిక సమస్యలకు మంచి ఫలితం ఇస్తుందని , నిద్రలేమి , ఒత్తిడి , ఆందోళన మానసిక సమస్యలకు హోమియోపతి ఒక శాశ్వత పరిష్కారం మార్గం చూపిస్తుందని ఆరోగ్యకరమైన ఫలితాన్ని అందిస్తుందని డాక్టర్ భావన ఎండి తెలిపారు . ఈ కార్యక్రమంలో అనూష బి ఫార్మసీ ఇండిగో హాస్పిటల్ మేనేజర్ ఉపేందర్ , వీర నారీ మహిళా సంఘం జిల్లా నాయకులు సిహెచ్ సత్యవతి , భూక్యమని , వరద లలిత , కామన అనంతలక్ష్మి , కటకం వెంకటలక్ష్మి , తిప్పర్తి రమ్య , ఇనుపనూరి నాగలక్ష్మి , మండల్ భవాని , రమాదేవి , హైమావతి , సావిత్రి , మానస , విజయలక్ష్మి , హ్యూమన్ రైట్స్ స్టేట్ చైర్మన్ మంచు కిరణ్ కుమార్ , పూలే అంబేద్కర్ అధ్యయన కేంద్రం నిర్వాహకులు పొడకంటి రాంబాబు ఖానాపురం నాయకులు లక్ష్మణ్ , ఐలమ్మ , రాధ , రాణి తదితరులు పాల్గొన్నారు .

## ఆర్మూర్ లో గణేష్ మండపాలను దర్శించుకున్న ఈరవత్రి రాజశేఖర్



నిజామాబాద్ సెప్టెంబర్01:( విజన్ ఆంధ్ర)ఆర్మూర్ లో గణనాథుని దర్శనానికి మండపాలకు ఈ.ఆర్.ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ సుడిగాలి పర్యటన చేశారు ఉదయం 11గంటలకు ఆర్మూర్ పెద్ద బజార్ లో గల విశ్వాసేన్ గణపతి మండపం, ప్రక్కనే గల ముదిరాజ్ సంఘం ఏర్పాటు చేసిన గణనాథుల దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు, పేర్కిట్ శ్రీరామ కలోని వసూలు ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు అన్న సత్రం లో పాల్గొన్నారు, జిరాయత్ నగర్ గల్లి రాంనగర్ లో సాయి మండపానికి వెళ్ళి గణనాథ్ ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు, అక్కడి నుండి హౌసింగ్ బోర్డు కాలోనీ వాసులు సాదరంగా ఆహ్వానించారు హౌసింగ్ బోర్డు కలోని అధ్యక్షులు సాధారంగా ఆహ్వానించినారు కౌన్సిలర్ లింభాద్రి,పూజ నరేందర్,రవినాథ్, రామాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకొని పూజ కార్యక్రమంతో పాటు,అన్నాసత్రం కార్యక్రమంలో పాల్గొన్నారు,అనంతరం మామిడి పల్లి బాలాజీ గల్లి వాసులు రాక్ స్టార్ యూత్ ఈరవత్రి రాజశేఖర్ ని సాదరంగా ఆహ్వానించిన కాలిని అధ్యక్షుడు కె వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు సంగ్వి ఆనంద్ , సెక్రటరీ అర్గుల్ రాజేశ్వర్ , జక్కుల రాజేశ్వర్,సంతోష్ కుమార్ ,సాయి చరణ్,అభిషేక్ ,శివ కుమార్,నారీ నడిపి బోజన్న, చిన్న బోజన్న ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు,అటునుండి రాజారాం నగర్ ముదిరాజ్ సంఘం సభ్యులు సుంకరి రవి, సంఘం అధ్యక్షులు ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో అన్నవితరణ కార్యక్రమంలో పాల్గొన్నా , ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ పర్యటనలో గంగా మోహన్ చక్రు, అర్గుల్ సురేష్,డిస్ రామ్ ప్రసాద్,కొండి రామచందర్,విత్తోభ శేఖర్,నూకల శేఖర్,నగరి వినోద్, రావిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# శ్వేతార్కలో వైభవోపేతంగా జేష్ఠ అష్టమి పూజలు

### 6 ఫీట్ల ఎత్తుతో జేష్ఠాదేవి అమ్మవారు



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర)తెలంగాణ గణపతిగా బాసులతో ఉన్న కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో నేడు గణపతి నవరాత్రోత్సవ కళ్యాణోత్సవ వేడుకల్లో భాగంగా 16 రోజులపాటు నిర్వహిస్తున్నటువంటి ఈ వేడుకల్లో నేడు జేష్ఠాష్టమి పురస్కరించుకొని దేవాలయంలో తెలంగాణలో ఎక్కడ నటువంటి రీతుగా 300 కిలోల పైగా పసుపుతో 6 ఫీట్ల ఎత్తుతో జేష్ఠ దేవి అమ్మవారిని తయారు చేయడం జరిగింది చులుతా ఉదయం ఐదు గంటలకు గోపూజ గణపతి పూజ నిర్వహించి ఆ యొక్క పసుపుని పూజ చేసుకొని అనంతరం అమ్మవారిని తయారు చేయడం జరిగింది పగలు 11 గంటలకు 6 ఫీట్లతో ఉన్నటువంటి జేష్ఠ అమ్మవారికి విశేష పూజలు అష్టకాలు కథాశ్రవణం మహా మంగళ హారతి భజన కార్యక్రమాలతో విశేష భక్తజన కులాహలంతో వైభవోభితంగా ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి భక్తులు సుదూర ప్రాంతాల నుండి కరీంనగర్ జగిత్యాల మంతిని మంచిర్యాల కేశపట్నం హుజురాబాద్ జనగాం హైదరాబాద్ అదిలాబాద్ చెన్నూర్ బాసర తదితరు ప్రాంతాల నుండి భక్తులు వచ్చి ఈ యొక్క జేష్ఠ అమ్మవారిని దర్శించుకున్నారు బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణ శర్మ మరియు బ్రహ్మశ్రీ కులకర్ణి మహేష్ శర్మ ఆధ్వర్యంలో పూజలు కథశ్రవణం హారతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు సుజాత సులోచన రమాదేవి సాయి కుమారి విజయకోటి రజిత సునీత రాధమ్మ ఉమాదేవి ఉమారాణి కల్పన అరుణ కవిత సరోజన స్వరూప్ చంద్ భాస్కర్ సదానందం బిట్ల వెంకటేశ్వర్లు చింతల బాబు వెంకట సాయి తేజ పాక పవన్ మహేష్ రెడ్డి సాత్విక్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ అన్నపూర్ణ భవన్ లో విశేష అన్నదానాన్ని నిర్వహించడం జరిగింది.

## పెన్షన్ విగ్రహ దినాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01: (విజన్ ఆంధ్ర)టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ అధ్యక్షతన పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని పురస్కరించుకొని, నిజామాబాద్ జిల్లా ఐ డి ఓ సి కార్యాలయం ముందు, సీపీఎస్ భూతాన్ని అంతం చేయాలని డిమాండ్ చేస్తూ నల్ల టీషర్టు, నల్ల బ్యాడ్జీలు ధరించి,ఎంప్లాయిస్ జేఏసీ నందు గల భాగస్వామ్య సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగ సోదరీమణులందరూ కలిసి సామూహికంగా నిరసన కార్యక్రమాలు చేపట్టటం జరిగింది. అనంతరం రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ఆర్ టి సి కళ్యాణ మండపం బాగ్ లింగంపల్లి హైదరాబాద్ నందు ఏర్పాటుచేసిన పాత పెన్షన్ సాధన పోరాట సభ కార్యక్రమానికి నిజామాబాద్ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా పక్షాన 400 మందికి పైగా ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు తరలి, ఉద్యోగుల హక్కుల సాధన కొరకై, ఉద్యోగుల డిమాండ్ల కొరకై, సీపీఎస్ భూతాన్ని అంతం చేసే వరకు ఇట్టి పోరాటాలను మరింత ఉధృతం చేసి, ఉద్యమించి, పాత పెన్షన్ విధానాన్ని ఉద్యోగుల పెండింగ్ సమస్యలు అన్నింటిని సాధించుకునేంత వరకు పోరాటాలు ఆపేది లేదని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమానికి టి జి ఈ జె ఏ సి జిల్లా కో చైర్మన్లు రమణ రెడ్డి, సురేష్, కృష్ణారెడ్డి, నేరెళ్ల శ్రీనివాస్, మోహన్,టీజీఈ జేఏసీ జిల్లా కార్యవర్గ సభ్యులు నేతికుంట శేఖర్, శ్రీకాంత్ ,వినోద్, ప్రశాంత్, బాలయ్య, అమృత్ కుమార్, చిట్టి నారాయణరెడ్డి, నాగరాజు,పోల శ్రీనివాస్, జాఫర్ హుస్సేన్ , జాకీర్ హుస్సేన్, కృష్ణమూర్తి, విజయలక్ష్మి,స్వామి, మాణిక్యం, శంతన్, వినీత ,శశికాంత్ రెడ్డి, సృజన్ కుమార్, రాజశేఖర్ ,ప్రవీణ్ రాజ్ ,జ్ఞానేశ్వర్ రెడ్డి, సూర్య ప్రకాష్, మంజుల,ఇందిరా, గీతారెడ్డి శ్రీవేణి, పద్మ, విజయలక్ష్మి ,శ్రీప్రియ, తదితరులు మరియు ఉద్యోగులు మహిళా ఉద్యోగ సోదరిమణులు అధిక సంఖ్యలో హాజరైనారు.

# ఆర్టిసి పరిరక్షణకు పోరాటమే మార్గం

### -ఎంప్లాయీస్ యూనియన్ సభలో దండి సురేష్



ఖమ్మం, సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర)రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఒక గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుందని అస్తిత్వమే ప్రమాదంలో పడిందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. ఆర్టిసి పరిరక్షణకు హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి ప్రైవేటీకరణ దిశగా ఆలోచన చేయడం – శోచనీయమన్నారు. ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ ఖమ్మం డిపో కమిటీ సమావేశం సోమవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. పిల్లి – రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో దండి సురేష్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో క్రమేపి ప్రైవేటీకరణకు అవకాశం కల్పిస్తుందని ఇప్పటికే కొన్ని డిపోలను ప్రైవేటు సంస్థలకు అప్పగించారన్నారు. ఆర్టిసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఆ ఊసెత్తడం లేదని, ఆర్టిసి కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బకాయిలు, డిఏ, ఇతర ఆర్థిక విషయాలకు –సంబంధించి ప్రభుత్వం తక్షణం పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టిసిలో ఎన్నడులేనివిధంగా వేధింపుల పర్వం ప్రారంభమైందని కార్మికులను వేధిస్తే సహించబోమన్నారు. ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు బిఎస్డి, డిపో అధ్యక్షులు జగన్నాథం, కార్యదర్శి బుచ్చిబాబు, డిపో చైర్మన్ సిహెచ్ రమేష్, డిపో కోశాధికారి వెంకన్న, నాయకులు ఆదిలక్ష్మి, సుల్తానా, రమాదేవి, నాగమణి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు దండి సురేష్ను ఘనంగా సన్మానించారు.

## వరంగల్ మెడికవర్ హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స

హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర)వరంగల్ మెడికవర్ హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్సతో వైద్య నిపుణులు పేషెంట్ చెయ్యి కాపాడారని మెడికవర్ హాస్పిటల్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. మొగుళ్లపల్లి మండలానికి చెందిన తిరుపతి అనే వ్యక్తి బ్రెయిన్ స్ట్రోక్ కి గురై ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందిన అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఇంటికి చేరిన రోజే అతనికి కుడి చేయిలో విపరీతమైన నొప్పి రావడంతో లోకల్ డాక్టర్ ను సంప్రదించారు. డాక్టర్ పరీక్షించి, రక్త ప్రసరణ ఆగిపోవడం గమనించారు. అక్కడి నుండి వారు మెడికవర్ హాస్పిటల్ చేరుకుని, డాక్టర్లు కన్సల్టెంట్ కార్డియోథరాసిక్ వ్యాస్కులర్ సర్జన్ రవి కిరణ్, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ ప్రియాంక అత్యవసరంగా పరీక్షలు చేసి కుడి చేయి (బ్రెచియల్, రేడియల్, ఆర్తరీస్ ఉల్నర్ ఆర్టరీస్) థ్రోమ్బోసిస్ ఏర్పడినట్లు గుర్తించారు. వెంటనే అర్తెరిల్ థ్రోమ్బెక్టమి శస్త్ర చికిత్స చేసి రక్త గడ్డలను తొలగించి, రక్తప్రసరణను పునరుద్ధరించారు. సమయానికి చికిత్స అందించడంతో పేషెంట్ చేయి కాపాడగలిగారని తెలిపారు. ఈ సమయంలో పేషెంట్ కి కుడి కన్నులో చూపు మందగించడం కూడా గమనించబడిందని, కంటి వైద్యులు చేసిన టెస్టుల్లో కంటి నరానికి సంబంధించిన రక్తనాళాల్లో కూడా రక్త గడ్డలు ఉన్నట్లు తేలిందన్నారు. తదుపరి పరీక్షల్లో, ఆయన బ్రెయిన్ స్ట్రోక్, బహుళ రక్త గడ్డల ఆంటీ ఫోస్ఫో లిపిడ్ సిండ్రోమ్ (ఎ పి ఎల్) వ్యాధి అని గుర్తించారు. ఈ వ్యాధి వల్ల రక్తం సులభంగా గడ్డ కట్టే అవకాశం ఎక్కువగా ఉంటుందని, దీని కోసం కూడా తగిన చికిత్స ప్రారంభించామని చెప్పారు. పేషెంట్ తిరుపతి మాట్లాడుతూ సమయానికి హాస్పిటల్ కి వచ్చానని డాక్టర్లు తగు విధంగా ట్రీట్మెంట్ చేసి నా చేయిని, ప్రాణాలను కాపాడారని కృతజ్ఞతలు తెలిపారు.

# మోడీ, రేవంత్ రెడ్డి కలిసే కాళేశ్వరంపై కుట్రలు

### వై.సతీష్ రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్, రెడ్కో మాజీ చైర్మన్



ములుగు సెప్టెంబర్ 01విజన్ ఆంధ్ర ప్రతినిధి.తెలంగాణకు వరప్రధాయని అయిన కాళేశ్వరం ప్రాజెక్టు మీద జరుగుతున్న తతంగం అంతా.. రేవంత్ రెడ్డి, మోడీ కలిసి చేస్తున్న కుట్ర అని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్ రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. సంక్షేమ ఫలాలతో దేశానికే తెలంగాణను రోల్ మోడల్ గా నిలిపిన బీఆర్ఎస్ పార్టీని ఖతం చేయాలని రేవంత్ రెడ్డి ద్వారా మోడీ కుట్ర చేస్తున్నారని అన్నారు. కమిషన్ రిపోర్ట్ చూస్తే ఈ విషయం తేటతెల్లమవుతోందని తెలిపారు. కాళేశ్వరంపై అంతా కమిషన్ చూసుకుంటుందని మొదట రేవంత్ రెడ్డి చెప్పారన్నారు. కానీ చర్యలకు సంబంధించి ప్రభుత్వానిదే నిర్ణయం అని ఘోష్ చెప్పారని వివరించారు. రేవంత్ రెడ్డి దీనిని తీసుకెళ్లి మోడీ పెంపుడు చిలుక అయిన సిబిఐ చేతిలో పెడుతున్నారని విమర్శించారు. మోడీ చెప్పినట్టు సీబీఐ ఆడుతుందన్నరుదీనికితోడు.. అర్ధరాత్రి అసెంబ్లీలో చర్చించి.. రెండు గంటలకు సభ ముగించి.. అప్పుడే అసెంబ్లీ ప్రతులు తయారు చేశారని.. ఉదయం 10 గంటల లోపే సీబీఐకి అప్పగించారన్నారు. ఇంత ఆగమేఘాల మీద సభ పెట్టి.. అర్ధరాత్రి సమయంలో చర్చించి.. తెల్లవారగానే సీబీఐకి అప్పగించాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఏ కుట్రా లేకపోతే.. సర్కారుకు, రేవంత్ రెడ్డికి ఎలాంటి దురుద్దేశం లేకపోతే అంత ఆగమాగం చేయాల్సిన అవసరం ఏంటన్నారుగతంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఇచ్చిన ఎన్డీఎస్ఏ మోడీ చేతిలో తోలుబొమ్మ అని.. ఇప్పుడు సీబీఐ కూడా తోలుబొమ్మేనని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి తాను కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రినని చెప్పుకుంటూ.. పూర్తిగా మోడీ చేత.. మోడీ కొరకు.. మోడీ వలన పనిచేస్తున్నారని సతీష్ రెడ్డి ఆరోపించారుకాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణకు కేసీఆర్ చేసిన మంచి ఏంటో ప్రజలందరికి తెలునన్నారు. అలాగే.. రేవంత్ రెడ్డి, బీజేపీ కలిసి ఆడుతున్న నాటకం ప్రజలకు తెలిపోయిందని.. వారికి ప్రజాక్షేత్రంలోనే శిక్ష పడుతుందని చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంబరాలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01:(విజన్ ఆంధ్ర)అసెంబ్లీలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానం చేసిన సందర్భంగా ఈరోజు కాంగ్రెస్ భవన్ నందు నుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు తినిపించుకొని టపాసులు పేల్చి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరేష్ జాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేష్ జాదవ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో పాదయాత్ర చేస్తూ సందర్భంలో 'జిత్నా ఆబాది ఉత్న ఇస్సా' అని నినాదంతో ఎంత జనాభా ఉంటే అంత రిజర్వేషన్ కల్పించాలని చెప్పిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చిత్తశుద్ధితో జనగణన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకొని ఆ నిర్ణయం ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి సహచర మంత్రివర్గం అసెంబ్లీలో బీసీలకు 42 శాతం ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగిందని. ఇది ఎంతో ఆనందకర విషయమని బీసీలకు న్యాయం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగులు వేస్తుందని, స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఎన్నడు లేని విధంగా చారిత్రాత్మకంగా నిర్ణయం తీసుకున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నరేష్ యాదవ్ అన్నారు. అదేవిధంగా సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు అందాలని చెప్పినా కార్గే మాట ప్రకారం రాహుల్ గాంధీ ఆలోచన విధానాల ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అందరు కలిసి ఏలాగైన రాష్ట్రంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలని కంకణబద్ధమైన నిర్ణయంతో ముందుకు సాగుతున్నారని, కచ్చితంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి తీరుతామని నరేష్ యాదవ్ అన్నారు. కావున ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరు గ్యారెంటీ అమలు విషయాలను గాని బీసీలకు ఇస్తున్న 42% రిజర్వేషన్లు గాని ప్రజలకు వివరించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా నుడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయం తీసుకోవడం అనేది ఎంతో ఆనందకర విషయం అని దీనివల్ల బీసీలకు న్యాయం జరుగుతుంది అని ఆయన అన్నారు. గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ ఉన్న దానిని బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే 22 శాతానికి తగ్గించడం జరిగిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయాన్ని టిఆర్ఎస్, బిజెపిలో జీర్ణించుకోలేకపోతున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని తీర్మానం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,సహచర మంత్రి వర్గానికి,అదేవిధంగా నిరంతరం బీసీ రిజర్వేషన్ పైన చర్చలు జరుపుతూ ఉన్న మహేష్ కుమార్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వర్ద్ చైర్మన్ జావిద్ అక్రమ్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, రాష్ట్ర ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేంద్ర గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, జెండా గుడి చైర్మన్ ప్రమోద్, శంభో గుడి చైర్మన్ బింగి మధుసూదన్, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు విక్కీ యాదవ్, నగర యూత్ కాంగ్రెస్ మాది అధ్యక్షులు ప్రీతం, ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్, అవిన్, శోభన్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన కూడలిలో ప్రయాణం ప్రమాదకరం

**ట్రాన్స్ఫార్మర్ల వల్ల పొంచి ఉన్న ప్రమాదం**
**టీడీపీ నేత వాసిరెడ్డి భాస్కరరావు.**

ఖమ్మం. సెప్టెంబర్ 1(విజన్ ఆంధ్ర) తెలుగుదేశంపార్టీ నాయకులు వాసిరెడ్డి భాస్కరరావు నగరానికి వచ్చి పోయే ప్రయాణికులను ఇబ్బందులను ఉద్దేశించే మాట్లాడుతూనగర ప్రధాన కూడలి ఇల్లందు క్రాస్ రోడ్డు, ఐటీ హబ్ (బస్ స్టాప్) ఇక్కడికి రోజుకు వేలల్లో ప్రయాణికులు వస్తూ పోతుంటారు ఖమ్మం నుండి వైరా, కొత్తగూడెం, భద్రాచలం, సత్తుపల్లి పట్టణాలకు వెళ్లు ప్రయాణికుల నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం ఇది కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ నుండి వచ్చే బస్సులకు ప్రధాన కూడలి కాబట్టి బస్టాండ్ ల వద్ద కన్నా ఇక్కడే వేచి చూస్తుంటారు.డ్రైనేజీ పనుల కారణంగా బస్ స్టాప్ షెడ్ లను క్రాస్ రోడ్డు నుంచి కోర్టు వరకు తొలగించారు కానీ డ్రైనేజీ కాలువల నిర్మాణ జాప్యంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరని అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారుడ్రైనేజీ కాలువల పనుల కోసం దాదాపు మూడు నెలలు కావస్తున్న పూర్తికాపవడం ఏంటని దుయ్యబట్టారు, బస్ స్టాప్ సేడ్ ల నిర్మాణం చేపట్టక పోవడంతో ఎండకి వానకి నిలువ నీడ లేకుండా నానా పాట్లు పడుతున్నారని అన్నారు. వర్షం వస్తే దగ్గరలో తల దాచుకోవడానికి ఎటువంటి షాపులు కూడా లేవని అధికారులు ఆలోచింపజేయాలని



అన్నారు, అంతే కాక ట్రాన్స్ఫార్మర్ ఉండటంతో దాని ప్రక్కనే నిలబడి ఎదురు చూస్తూ జల్లు పడితే భయం భయంగా నిలిచొవలిసి వస్తుందని అన్నారు.ఇన్ని రకాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ పనులు నత్త నడకన సాగుతుండడం బాధాకరమని తక్షణమే మంత్రులు చొరవ తీసుకోవాలని కోరారు ఇప్పటికైన సంబంధిత అధికారులు త్వరీతగా పనులను చక్కబెట్టి బస్సు సెల్టార్ లను నిర్మించి ప్రజల ఇక్కట్లను తీర్చాలని తెలుగుదేశంపార్టీ తరపున డిమాండ్ చేశారు.

## 42శాతం బీసీల రిజర్వేషన్లు కాంగ్రెస్ తోనే సాధ్యం

**బీసీలను అణిచివేసే ధోరణిలో బిజెపి నరేంద్ర మోడీ ఆలోచనఅన,**

**అసెంబ్లీలో అన్ని పార్టీలు ఆమోదించడంపై హర్షం టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ పార్లమెంటరీ ఇన్ చార్జి కొండేటి మల్లయ్య**

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర):సెప్టెంబర్ 01 బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పరిచడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ పార్లమెంటరీ ఇన్ చార్జి కొండేటి మల్లయ్య అన్నారు. జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలంతా, అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు ప్రకారంగానే బరిలో నిలుస్తారని, దీనికి అన్ని పార్టీలు సహకరించడం అభినందనీయమని అన్నారు. బీసీల రిజర్వేషన్ల బిల్లును బీజేపీ వ్యతిరేకించడంతో కాంగ్రెస్ పార్టీ పోరాడి సాధించిందని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ బీసీ కులగణన నిబద్ధతో నిర్వహించి, బిల్లును రిజర్వేషన్లు గవర్నర్ కు పంపితే, తొక్కిపెట్టారని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ జూడో యాత్రలో సూచించిన ప్రకారంగానే, సీఎం రేవత్ రెడ్డి, ఎమ్మెల్యేలంతా కట్టుబడి బీసీ రిజర్వేషన్లు అమలు పరచడానికి కృషిచేశారని పేర్కొన్నారు. కామరెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ప్రకారం, బీసీ కులగణన లెక్కలు తేల్చి వాటాను ఇస్తోందని అన్నారు. అనంతరం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంధ్యారెడ్డి మాట్లాడుతూ భారత్ జోడోయాత్రలో రాహుల్ గాంధీ తీసుకున్న నిర్ణయంలో భాగంగానే బీసీ రిజర్వేషన్లు అమలు పరచబడ్డాయని అన్నారు. గత ప్రభుత్వంలో గత కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిన విషయం అందరికీ తెలుసని, ప్రస్తుతం వారిపై ప్రేమ కురిపించడం హాస్యాస్పదమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజాం.కృష్ణా రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు సాధించే ఫలితాలే పాఠశాలల గౌరవాన్ని నిలబెడతాయి

### రవీందర్ వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్

మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) విద్యార్థులు సాధించే ఫలితాలే పాఠశాలల గౌరవాన్ని, ఉపాధ్యాయుల గౌరవాన్ని నిలబెడతాయని వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్ అన్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ కార్యాలయంలో శతశాతం కార్యక్రమానికి ఎంపికైన 28 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 130 మంది ఉపాధ్యాయులకు మ్యాథ్స్, సైన్స్, బయాలజీ , సోషల్ స్టడీస్ సబ్జెక్టులో అవగాహన సదస్సు ను మహబూబ్ నగర్ నగరంలోని మహబూబ్ నగర్ ఫస్ట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే గారు ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా ఒక విద్యావేత్తగా , సమాజం బాగుండాలని, చదువుకుంటేనే సమాజంలో గౌరవంతో పాటు జీవితంలో స్థిరపడే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే భావించారు కాబట్టే 119 నియోజకవర్గాలలో ఎవరూ చేయలేని గొప్ప కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు అని ఆయన చెప్పారు. తరగతి గదిలోనే విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడం జరుగుతుందని, చదువుకుంటేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందని భావించి, శతశాంతం అనే కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని 28 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశ పెట్టారని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 28 ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు శతశాతం కార్యక్రమం పైన అవగాహన సదస్సు ను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. పాఠశాలల్లో వివిధ రకాల విద్యార్థులు ఉంటారని ఉపాధ్యాయునికి కేటాయించిన 45 నిమిషాల్లో ఉపాధ్యాయుడు బోధించే సబ్జెక్టును తరగతి గదిలోని అందరు విద్యార్థులు అన్ని సందర్భాల్లోనూ సమానంగా, ఒకే విధంగా గ్రహించలేరన్నారు. అందుకే తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారిని ప్రోత్సహించేందుకు ఈ



శతశాతం కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. శతశాతం కార్యక్రమం ద్వారా చురుకుగా ఉన్న కొందరు విద్యార్థులను ఎంపిక చేసి, వారిని లిటిల్ టీచర్స్ గా అలగే శతశాతం కార్యక్రమానికి ఎంపికైన ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాలకు ఒక వాలంటీర్ ను గౌరవ ఎమ్మెల్యే సహకారంతో నియమించామని తెలిపారు. విద్యార్థులకు వచ్చే సందేహాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటిని పరిష్కరించి, చురుకైన విద్యార్థులతో సమానంగా వారిని తీర్చిదిద్దే ప్రయత్నమే ఈ శతశాతం కార్యక్రమం అన్నారు. లిటిల్ టీచర్స్ మరియు వాలంటీర్ సహాయంతో. సంబంధిత సబ్జెక్టుకు చెందిన ఉపాధ్యాయుడు చదువులో వెనుకబడిన విద్యార్థికి అన్ని విధాలా సహకరిస్తూ, సంబంధిత సబ్జెక్టులలో తర్ఫీదు ఇచ్చి, చురుకైన విద్యార్థులతో సమానంగా ఆ విద్యార్థి రాణించేందుకు కృషి చేస్తారని ఆయన చెప్పారు. మే నెలలో వచ్చే పదవ తరగతి ఫలితాలలో మహబూబ్ నగర్ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి ప్రభంజనం సృష్టిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ప్రజావాణి కార్యక్రమానికి 179 వినతులు



హనుమకొండ:జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 ( విజన్ ఆంధ్ర ) ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారుసోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు ప్రజలు 179 వినతులను అందజేశారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరగా ఆ సమస్యలను పరిష్కరించాలని అక్కడే ఉన్న జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వచ్చే ప్రజావాణి కార్యక్రమం నాటికి వినతులను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, పలు శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సాంకేతిక దిశగా ఎన్పీడీసీఎల్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం

### సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర) నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి నేడు హన్మకొండ సర్కిల్ పరిధిలోని సుబేదారి సెక్షన్లో పోస్టల్ కాలనిలో ట్రాన్స్ఫార్మర్లకు డిస్ట్రిబ్యూషన్ బాక్స్ లో యంసీబీ , ఫీడర్ స్మార్ట్ మీటర్ లను పర్యవేక్షించారు . ఈ సందర్భాంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ .... %ూ% లైన్లలో సమస్యను త్వరిత గతిన పరిష్కరించాడనికి కార్పొరేట్ ఆఫీస్ లో ఉన్న కంట్రోల్ రూమ్, సంబంధిత ఏడీఈ , ఏఈ కి వెంటనే సమాచారం వెళ్తుందని తద్వారా సమస్యను గుర్తించి , పరిష్కరించడానికి ఫీడర్ స్మార్ట్ మీటర్ లు దోహద పడుతాయని అన్నారు . ఎక్కైడైతే సమస్య ఉంటె అక్కడి వరకే లైన్ ను వేరు చేసి మిగతా వినియోగదారులకు అంతరాయం లేకుండా పునరుద్దరించవచ్చని స్పష్టం చేశారు . దీని వలన 11 కెవి , అంతరాయాలు తగ్గి నాణ్యమైన , విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా ఉపయోగపడుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో హన్మకొండ ఎస్ ఈ పి . మధుసూదన్ రావు , డి .ఈ సాంబరెడ్డి , దర్శన్ కుమార్ ఏడీఈ , ఏఈ లు పాల్గొన్నారు .

## నెల రోజులలో యాక్షన్ టెకెన్ రిపోర్ట్ ఇవ్వాలి. చేర్మైన్ బక్కి

వరంగల్, హన్మకొండ జిల్లాల బ్యూరో చీఫ్ 01 సెప్టెంబర్ ( విజన్ ఆంధ్ర)ఎన్పీడీసీఎల్ లో ఎస్ . సి , ఎస్ టి ఉద్యోగుల కు రూల్ ఆఫ్ రిజర్వేషన్ , రోస్టర్ పాయింట్స్ , బ్యాక్ లాగ్ వెకన్సీ సమస్యల పై చర్చించడానికి సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మెంబర్లు కుర్సం నీలా దేవి, రాంబాబు నాయక్, జిల్ల శంకర్, రేణికుంట్ల ప్రవీణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ .... చాల విషయాలు ప్రశాంత వాతావరణంలో చర్చించడం జరిగిందని అన్నారు. అసోసియేషన్ నాయకులు తమ సమస్యలు నివేదించిన పుస్తకాన్ని నెల రోజులలో యాక్షన్ టేకెన్ రిపోర్టు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే పరిష్కారం కానీ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు . అలాగే రాష్ట్రస్థాయిలో జరిగే సమావేశంలో కూడా చర్చిండం జరుగుతుందని అన్నారు . కమిషన్ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ముందుంటుందని మీకోసం పనిచేస్తామని ఈ సందర్భంగా వివరించారు. ఎటువంటి సమస్యలు ఉన్న హైదరాబాదులో ఉన్న కమిషన్ కార్యాలయానికి విచ్చేసి సమస్యలు తెలపాలని కోరారు. ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారం కొరకు ఎన్పీడీసీలో లైజనింగ్ సెల్ ఏర్పాటు చేయాలని కోరారు . ప్రతి మూడు నెలలకు



ఒకసారి పర్మనెంట్ నెగోషియన్ కమిటీ (పి ఎన్ సి) సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సభ్యులు రోస్టర్ పాయింట్లను తనిఖీ చేసుకునే అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. అంతకు ముందు ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ హెచ్ ఆర్డీ సి. ప్రభాకర్, ఎన్పీడీసీఎల్ లో అవలంబిస్తున్న విధి విధానాలను కమిషన్ కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు . రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ ల ప్రకారం నియామకాలు , పదోన్నతులలో ఎస్సీ, ఎస్టీ లకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ , రోస్టర్ పాయింట్స్ ను విపులంగా నివేదించారు . ఈ నివేదనలో విన్నవించారు తదనంతరం ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ దానయ్య మాట్లాడుతూ ... ఎన్పీడీసీఎల్ లో న్యాయ పరంగా, రాజ్యాంగ బద్దంగా పరిష్కరించాల్సిన సమస్యలను కమిషన్ కు నివేదించారు అలాగే ఎస్టీ అసోసియేషన్ సెక్రటరీ శ్రీరాం నాయక్ మాట్లాడుతూ ... ఫుల్ టైం ఆఫీస్ బేరర్ అనుమతి ఇవ్వాలని కోరారు . అలాగే నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబెర్ వచ్చినప్పుడు పరిష్కరించాల్సిన సమస్యలు చాల ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కమిషన్ కు నివేదించారు అలాగే ఆనందం , రాందాస్ నాయక్ వారు ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషన్ కు నివేదించారు .పై వాటికీ ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ హెచ్ ఆర్డీ సి. ప్రభాకర్ సమాధానమిస్తూ ... కమిషన్ సూచన మేరకు సమస్యల పరిష్కారం కొరకు సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని వివరించారు . ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లు శ్రీ , వి . మోహన్ రావు , వి . తిరుపతి రెడ్డి , సి . ప్రభాకర్ , సి.ఈ లు : కె . మాధవ రావు , జియం లు : గిరిధర్ , శ్రీ కృష్ణ , శ్రీనివాస రావు , జాయింట్ సెక్రటరీ కె, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ను, హరీష్ రావును అప్పటి ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చూస్తున్నదని మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆరోపించారు

నల్గొండ జిల్లా బ్యూరో ఆగస్ట్ 1(విజన్ ఆంధ్ర): కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి గడియారం సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల రాజకీయాన్ని ప్రదర్శిస్తున్నదని కెసిఆర్ పై ఏ కుట్రలు పడిన ప్రజల మద్దతుతో తిప్పికొడతామని ఇప్పటికే ప్రజల్లో ప్రభుత్వం ప్రజల మద్దతు కోల్పోయిందని, తీవ్ర వ్యతిరేకత ప్రభుత్వంపై ఏర్పడిందని దాన్ని మరల్చటానికే కాలేశ్వరం గ్రామ ఆడుతుందని అన్నారు.మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ నిన్నటిదాకా సీబీఐ ని విమర్శించిన,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేడు అదే సిబిఐ కి కాళేశ్వరం పై కుట్రపూరితంగా విచారణకు ఇవ్వాలని అసెంబ్లీ లో తీర్మానించారని ఈ వ్యవహారం మొత్తం ఒక కుట్రపూరితంగా జరుగుతుందని ప్రజలందరూ అనుమానిస్తున్నారని ఎటువంటి విచారణనైనా తమ నాయకులు ఎదుర్కొంటారని కంచర్ల అన్నారు తెలంగాణ కోసం, ప్రాణత్యాగానికైనా సిద్ధపడి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను తీసుకొచ్చిన కేసీఆర్, గత పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని, అన్నపూర్ణగా, దేశంలోనే అత్యంత ఎక్కువ వరి ధాన్యం పండించే రాష్ట్రంగా తీర్చిదిద్దారని, తాను కలలు కన్న తెలంగాణను కోటి ఎకరాల మాగాణి



గా కాలేశ్వరం ఇతర ప్రాజెక్టులతో మిషన్ కాకతీయ తో, చెక్ డ్యాములతో సస్యశ్యామలం చేశారని. నీటికి, కరెంటుకు, ఎరువులకు, పెట్టుబడి సాయానికి, కొరత లేకుండా రైతులను ఆదుకున్నారని నేడు ఏం జరుగుతుందో తెలంగాణ రాష్ట్ర ప్రజలు రైతులు గమనిస్తున్నారని ఎరువుల కోసం చెప్పులు పెట్టే పాత రోజులు మళ్లీ రైతు గుర్తు తెచ్చుకుంటున్నారని రైతుల గోస చూస్తుంటే బాధ కలుగుతుందని అన్నారు. కెసిఆర్ కు ఏ ద్రోహం తలపెట్టినా ప్రజలు తిరగబడతారని, అన్నారు.పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసు బలవంతంగా అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు.కంచర్ల బూపాల్ రెడ్డి ఇతర నాయకులను అరెస్టు చేసే సందర్భంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. అటు తర్వాత టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో సంతకాలు తీసుకొని సొంత పూచికత్తులపై అందరిని విడిచిపెట్టారు.బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ కనగల్ సింగిల్ విండోస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి,మాజీ ఎంపీపీ ఎస్ కే కరీం పాషా, సింగం రామ్మోహన్, బక్క పిచ్చయ్య,మైనం శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి, తుమ్మల లింగస్వామి, పాలకూరి యాదయ్య,జాన్ శాస్త్రి, మాజీ కౌన్సిలర్ మారగొని గణేష్ రావుల శ్రీనివాసరెడ్డి కొండూరు సత్యనారాయణ, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి జమాల్ ఖాద్రి నల్గొండ మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి, వనపర్తి జ్యోతి, , కందుల లక్ష్మయ్య, తవిటి కృష్ణ బడుపుల శంకర్, వనపర్తి నాగేశ్వరరావు, పొగాకు గట్టయ్య, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, ఊట్కూరు సందీప్ రెడ్డి, మణిపాల్ రెడ్డి, గుండెబోయిన జంగయ్య, కోట్ల జయపాల్ రెడ్డి, జాన్ రెడ్డి, పంతంగి శ్రీనాథ్, మేక అరవింద రెడ్డి, కన్నెబోయిన నగేష్, దొడ్డి రమేష్ కంకణాల వెంకటరెడ్డి పెరికే యాదయ్య వీరమల్ల భాస్కర్ విద్యార్థి నాయకుడు బొమ్మరబోయిన నాగార్జున, అంబటి ప్రణీత్, వింజమూర్ లక్ష్మణ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్గొండ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 1(విజన్ ఆంధ్ర): ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 54 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

## ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర)సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 71 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం ఇచ్చిన ప్రతి దరఖాస్తును నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత శాఖాధికారులు జాగ్రత్తగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిష్కారంలో జాప్యం చేయొద్దని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియచేస్తూ దరఖాస్తులు ఇస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు చేసిన వినతులను కేవలం నమోదు చేయడం కాకుండా వాటిని శాశ్వత పరిష్కారం దిశగా తీసుకెళ్లేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. . ప్రతి దరఖాస్తుకు సమాధానం ఇవ్వడం, అవసరమైన సమాచారం ప్రజలకు అందించడం, సమస్య పరిష్కారం దిశగా స్పష్టమైన రిపోర్టులు సమర్పించడం ప్రతి అధికారి యొక్క బాధ్యత అని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి,జడ్.పి.సి. ఈ.ఓ వెంకట రెడ్డి,డి.ఆర్.డి.ఓ నర్సింహులు,ఆర్.డి.ఓ నవీన్, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## TBవ్యాధి పరికరాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ



నల్గొండ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 1(విజన్ ఆంధ్ర): నల్లగొండ జిల్లా పరిధిలో గల చాలా మండలాల్లో TB వ్యాధితో బాధపడుతూ వారి ఆరోగ్యం పరిస్థితి తెలుసుకోలేక చివరి వరకు వారికి వచ్చిన వ్యాధి తెలియక వారికి వచ్చిన వ్యాధిలక్షణలు పరిశీలించుకోవడానికి ప్రభుత్వ ఉన్నత ఆరోగ్య కేంద్రాల్లో పరీక్ష పరికరాలు లేక చివరకు ప్రభుత్వ ల్యాబ్ ల యందు పరీక్షలు చేపించుకోగా వారికి TB వ్యాధితో ఇబ్బంది పడుతున్నారు. అని తెలిసి చాలా వ్యవధి తర్వాత వారికి వచ్చిన వ్యాధి కి సంబంధించి మందులు తీసుకోకపోవడం వలన TB వ్యాధితో ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించడానికి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి గారు నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి సౌజన్యం తో 20 లక్షల రూపాయలు విలువ చేసే TB వ్యాధిని గుర్తించడానికి కావలసిన పరికరాన్ని ఏర్పాటు చేసి ఈ రోజు జిల్లా కలెక్టరేట్ వారి కార్యాలయం నందు TB వ్యాధి పరికరాన్ని ఆవిష్కరించడం జరిగినది.ఈ కార్యక్రమం లో నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ J శ్రీనివాస్ గారు, పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేష్ గారు,పౌరసరఫరాల సంస్థ మేనేజర్ J. హరీష్ గారు, నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి నారాయణ గారు, జనరల్ సెక్రెటరీ రేపాల భద్రాద్రి రాములు గారు,మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ గారు,జనరల్ సెక్రెటరీ వెంకటరమణ చౌదరి గారు,ఉపాధ్యక్షుడు గంట సంతోష్ రెడ్డి,కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్ గారు,నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మేనేజర్ చిత్తనూరి పవన్ కుమార్ పాల్గొనడం జరిగినది.

## కొండపాకలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపుకలెక్టర్ గరీమగ్రవాల్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి01 సెప్టెంబర్( విజన్ ఆంధ్ర)సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలకొండపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. అటెండెన్స్, ఓ పి రిజిస్టర్ వెరిఫై చేశారు. డాక్టర్ మరియు సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలి. సీజనల్ వ్యాధులకు సంబంధించి నిర్ధారణ పరీక్షలు, మరియు మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. పి ఎచ్ సి లోపల మరియు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. రోగులతో మాట్లాడుతూ... వర్షాకాలం కావున అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఇంటి చుట్టూ నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని, కాచి చాలార్చిన నీటినే తాగాలని, ఆహారం వేడిగా ఉన్నపుడే తినాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట ఎం పి డి ఓ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు ఐజేయూ, ప్రెస్ క్లబ్ నాయకుల వినతి



హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర): గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నిధులు దుర్వినియోగం చేసి కేసులు ఎదుర్కొంటున్న పూర్వ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ శ్రీధర్ రెడ్డి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లుపై చట్టపరమైన చర్యలు తీసుకుని నిధుల రికవరీ అయ్యేలా చూడాలని, ప్రెస్ క్లబ్ కు అట్టి నిధులు జమచేయించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ),గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు వారు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెండెం వేణుమాధవ్, కంకణాల సంతోష్, రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, జర్నలిస్టులు కోల్ల కృష్ణకుమార్ రెడ్డి, నాగరాజు, బండారి ప్రమోద్, సర్వేశ్వర్, సిద్దోజు రాకేష్, రవి, తదితరులు ఉన్నారు. ప్రెస్‌క్లబ్ నిధులను దుర్వినియోగం చేసిన తుమ్మ శ్రీధర్ రెడ్డి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లుతో సామరస్య పూర్వకంగా పలుమార్లు సమావేశాలను అన్ని యూనియన్ల బాధ్యులు, క్లబ్ బాధ్యులతో కలసి ఉమ్మడిగా నిర్వహించినా వారు పెడచెవిన పెట్టడంతో వారిపై చట్టపరమైన చర్యలకు ఆ సమావేశం సిఫార్సు చేసిందని, ఆ నిర్ణయాలను వారు ధిక్కరించటంతో విధిలేని పరిస్థితుల్లో సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయటం జరిగిందని వివరించారు. అట్టి ఫిర్యాదుపై సుబేదారి పీఎస్ లో ఎఫ్ఐఆర్ నెంబర్ 206/2024 కేసు నమోదైందని తెలిపారు. ఆ కేసు విషయంలో చొరవ తీసుకుని వారి నుండి నిధుల రికవరీ అయ్యేలా చూసి క్లబ్ కు జమచేయించాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ నాటికి క్లబ్ లో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులు పూర్తిచేసేందుకు నిర్ణయించామని కలెక్టర్ కు వివరించారు. తక్షణమే పూర్వ అధ్యక్ష, కార్యదర్శుల నుండి నిధులు రికవరీ చేయించాలని వారు కోరారు. ఈ వినతిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

# రైతులకు యూరియా సరఫరా చేయడంలో కేంద్ర, ప్రభుత్వం విఫలం

## సిపిఎం జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ



ములుగు సెప్టెంబర్ 01విజన్ ఆంధ్ర ప్రతినిధి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానంగా జిల్లాలో యూరియా లేక పేద మధ్య తరగతి రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , ఆయా సమస్యలను పరిష్కరించాలని సోమవారం గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర్ కు వినతిపత్రం ఇచ్చారు.అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి "బి రెడ్డి సాంబశివ" మాట్లాడుతజిల్లావ్యాప్తంగా వరి,పత్తి,మొక్కజొన్న,మిర్చి పంటలు వేసి రైతులు ఈ జిల్లా వ్యాప్తంగా రెండు లక్షలకు పైగా ఎకరాల్లో వ్యవసాయం సాగు చేస్తున్నారు ఆయా వ్యవసాయానికి 15 వేల నుండి 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి 11 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేసిందని దుయ్యబట్టారు. తక్షణమే రైతులందరికీ యూరియా అందించాలని లేనియెడల కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్, జిల్లా నాయకులు రత్నం ప్రవీణ్, నాయకులు కొర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాసర సరస్వతి దేవస్థానానికి ప్రత్యేక అధికారిగా బైంసా సబ్ కలెక్టర్ నియామకం



నిర్మల్ సెప్టెంబరు 1(విజన్ ఆంధ్రా జిల్లా ప్రతినిధి): బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానానికి గత రెండేళ్లుగా రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లేని నేపథ్యంలో ఆలయ పరిశుభ్రత, నిర్వహణపై ఫిర్యాదులు ఉన్నాయని, ఈ నేపథ్యంలో ఆలయ వ్యవస్థను బలోపేతం చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ ను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు సబ్ కలెక్టర్ దేవస్థానం యాజమాన్యంతో సమన్వయం చేస్తూ ఆలయ పరిశుభ్రత, భద్రత, ప్రజా సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్య పండుగలు, భక్తుల రద్దీ సందర్భాలలో జిల్లా కలెక్టర్ ప్రతినిధిగా సమన్వయంతో పనిచేస్తూ ఆలయ పరిపాలనలో అభివృద్ధి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

# సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి

## ఉద్యోగ సంఘాల జేఏసీ

హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర)కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పెద్ద ఎత్తున్న ర్యాలీ లు, నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా అంబేద్కర్ జంక్షన్ నుంచి కలెక్టరేట్ వరకు ఉద్యోగస్తులతో బారి ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ మాట్లాడుతూ వృధాప్యంలో లక్షలాది ఉద్యోగుల భద్రతాను,కుటుంబాల సంక్షేమంను బలి తీసుకున్న స్కీమ్ సిపీఎస్ అని,ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఆర్థిక,సామాజిక భద్రత కల్పించకుండా పారిశ్రామికవేత్తలకు,పెట్టుబడిదారులకు లాభం చేకూర్చే విదంగా ఉన్న సిపిఎస్ విధానాన్ని ఉద్యోగులు గత 20 ఏండ్లుగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టో లో పెట్టిన విధంగా కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట నాయకులు,జేఏసీ నేత అన్నమనేని జగన్ మోహన్ రావు మాట్లాడుతూ పెన్షన్ అనునది ఉద్యోగుల హక్కు అని రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో సిపిఎస్ ఉద్యోగుల సంక్షేమం, భద్రత కోసం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ,ఉపాధ్యాయుల డబ్బు లను స్టాక్ మార్కెట్లో పెట్టీ పెన్షన్ ఇవ్వడం అనునది ఉద్యోగుల వృద్ధాప్య జీవితాన్ని పణంగా పెట్టడమే అని పేర్కొన్నారు.వరంగల్ జిల్లా జేఏసీ చైర్మన్ గజ్జెల రాంకిషన్ మాట్లాడుతూ ఉద్యోగుల సామాజిక,ఆర్థిక భద్రత కోసం సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని, సిపిఎస్ ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపాలని పేర్కొన్నారు.టీఎస్ యుటిఎఫ్ పక్షాన పెండెం రాజు మాట్లాడుతూ



ఇప్పటి వరకు ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరిస్తుందని వేచి చూశామని ఇకముందు వేచి చూడడం జరగదని సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేస్తూ కార్యాచరణను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల నేతలు, పెన్షనర్ల సంఘాల నేతలు, నాలుగవ తరగతి ఉద్యోగ సంఘాల నేతలు మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు,పెన్షనర్లు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ,వరంగల్ జిల్లాల జేఏసీ నేతలు బైరీ సోమయ్య,పెండెంరాజు, గణిపాక రాజ్ కుమార్,డాక్టర్ ప్రవీణ్ కుమార్, గాజె వేణు గోపాల్,ఫణి కుమార్, పుల్లూరు వేణు గోపాల్, సదానందం, పనికెల రాజేష్,,కిరణ్ గౌడ్,రఘుపతి రెడ్డి,సదానందం,రాజేష్ కుమార్,హేమ నాయక్, నరేందర్ నాయక్,జగన్ మోహన్ రెడ్డి, బిక్షపతి, కృష్ణమూర్తి,గోపాల్ రెడ్డి,సర్వర్ హుస్సేన్,సీతారాం, కత్తి రమేష్,శ్యామ్ సుందర్,సాంబయ్య,రాజు,రాజేష్ ఖన్నా, మాధవ రెడ్డి,ఖన్నా,రాజమౌళి,సురేష్,భారత్,శ్రీనివాస్,రాజ్యలక్ష్మి, మాధవ రెడ్డి, పావని, శ్రీలత,రాజీవ్,అనూప్,ప్రణయ్,పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఉద్యోగులు నిరసన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 01: (విజన్ ఆంధ్ర)తెలంగాణ విశ్వవిద్యాలయంలో సోమవారం ఉదయం పరిపాలన భవనం ముందు నాన్ టీచింగ్ సిబ్బంది నల్లటి బ్యాడ్జ్ ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. సిపిఎస్ని ఎత్తివేసి ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని పెన్షన్ విద్రోదినం సెప్టెంబర్ 1 నా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్( రెగ్యులర్) అధ్యక్షుడు అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి సాయి గౌడ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్ పన్ను విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది. నాన్ టీచింగ్ జనరల్ సెక్రెటరీ బి భాస్కర్. సూపరింటెండెంట్ మాట్లాడుతూ వెంటనే ఓ పి ఎస్ అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ రెగ్యులర్ సిబ్బంది అసిస్టెంట్ రిజిస్ట్రార్ విజయలక్ష్మి. సూపర్డెంట్. ఉమారాణి. జ్యోతి జూనియర్ అసిస్టెంట్ రెగ్యులర్ సంకీర్తన. ధీరజ్. పాష. తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్

## నీట మునిగిన పంటలు, కొట్టుకుపోయిన రోడ్ల పరిశీలన

**నష్టం వివరాలను పక్కాగా సేకరించాలని అధికారులకు ఆదేశం**
**అన్ని విధాలుగా ఆదుకుంటామని బాధిత రైతులకు వెల్లడి**

నిజామాబాద్, సెప్టెంబర్ 01 :( విజన్ ఆంధ్ర ) జిల్లాలో ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వల్ల నష్టం వాటిల్లిన బోధన్ నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. గోదావరి ఉధృతి వల్ల నవీపేట్ మండలం యంచ, అల్జాపూర్, మిట్టాపూర్, కోస్లీ తదితర ప్రాంతాల్లో నీట మునిగిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ప్రవాహం దాటికి కొట్టుకుపోయిన పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ రోడ్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, ధ్వంసమైన ట్రాన్స్ ఫార్మర్లు తదితర వాటిని పరిశీలించారు. వరద నీటిలో మునిగి ఇసుక మేటలు వేసిన వరి, మొక్కజొన్న, సోయా, పసుపు పంటలను పరిశీలించారు. కోస్లీ పుష్కర ఘాట్ వద్ద గోదావరి నది వరద ప్రవాహాన్ని గమనించారు. వరదల వల్ల వాటిల్లిన నష్టం గురించి, ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి బాధిత రైతులు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యే, కలెక్టర్లకు పరిస్థితి తీవ్రతను వివరిస్తూ ఆవేదన వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బాధిత రైతులు, ప్రజలకు ధైర్యంగా ఉండాలని సూచించారు. వరదల వల్ల నష్టపోయిన వారిని ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. వాతావరణ మార్పుల ప్రభావంతో అతి భారీ వర్షాలు కురిసిన కారణంగా శ్రీరాంసాగర్ కు వరద పోటెత్తి గోదావరి పరీవాహక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయని అన్నారు. నాలుగు రోజులుగా వరి పైరు, ఇతర పంటలు నీట మునిగి ఉండడం



వల్ల చేతికందే పరిస్థితి లేకుండాపోయిందని అన్నారు. సమగ్ర వివరాలతో కూడిన పంట నష్టం నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని, బాధితులకు పరిహారం అందేలా కృషి చేస్తామని అన్నారు. కాగా, వరదల వల్ల వాటిల్లిన పంట నష్టం వివరాలను ఒక్క ఎకరం కూడా తప్పిపోకుండా పక్కాగా సేకరించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ట్రాన్స్కో అధికారులకు సూచించారు. దెబ్బతిన్న రోడ్లను కూడా వెంటనే మరమ్మతులు చేసి, రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, ప్రజలకు అండగా నిలవాలని హితవు పలికారు. కాగా, వరద తాకిడికి గురైన పంటల విషయంలో వ్యవసాయ అధికారులు అందించే సూచనలను పాటిస్తూ, పంటలను కాపాడుకునే ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రైతులకు సూచించారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత నివ్వాలి అని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 01 సెప్టెంబర్(విజన్ ఆంధ్ర) సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా సమీకృత కార్యాలయంలో ఏర్పాటు చేసినప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి 174 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం పై విశ్వాసంతో ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు ఎంతో విశ్వాసంతోవారి సమస్యల పరిష్కారానికిదరఖాస్తులను అందజేస్తారని వాటిని ప్రతి ఒక్క శాఖ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, కలెక్టరేట్ ఏవో మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



జగిత్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర) :ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారుసోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 31 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్.లత, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిందితులపై నిఘా పెట్టాలి

## – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు ఉత్పత్తి చేయడం కానీ వినియోగించడం కానీ జరుగకుండా కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఐ.డి. ఒ సి సమావేశ మందిరంలో జిల్లాస్థాయి నార్కోటిక్ సమన్వయ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంబంధిత శాఖల నుండి నివేదిక తీసుకోవడంతో పాటు బాధ్యతలను అప్పగించారు.మాదక ద్రవ్యాల సరఫరా పై పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో ఉన్న క్యాంటీన్ లు, పాన్ షాప్ లు, వైన్ షాపులలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ నిఘా పెట్టాలని ఆబ్కారీ, డ్రగ్ ఇన్స్పెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కళాశాలల్లో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ కమిటీలను క్రియాశీలంగా మార్చి ప్రతి నెల మొదటి శుక్రవారం యాంటీ డ్రగ్ సమావేశాలు నిర్వహించి విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు జరిగే విధంగా చూడాలని ఇంటర్మీడియట్ నోడల్ అధికారి, జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. డిఎస్పీ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ 2025 సంవత్సరంలో 6 కేసులు నమోదు అయినట్టు తెలిపారు. ఇందులో వనపర్తి పట్టణంలో 2, గోపాల్ పేట మండల పరిధిలో 2, పెబ్బేరులో 2 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాలు వినియోగించే వారిపై, సరఫరా చేసే వారిపై, గంజాయి పండించే వారిపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల శిక్షణ పొందిన పోలీస్ శునకాలు మాదక ద్రవ్యాలను సులువుగా గుర్తిస్తున్నాయని వీటి సహాయంతో అనుమానం ఉన్న ప్రతి చోట తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. అనుమానం వస్తె కళాశాలల్లో ను శునకాల ద్వారా తనిఖీలు నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, ఎక్సైజ్ సూపరిండెంట్ బి శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాపన తప్ప నిమజ్జనమే లేని పాలజ్ వినాయకుడు

## భక్తుల కోర్కెలు ఈడేర్చే ఇలవేల్పు76 ఏళ్లుగా పూజలు

నిర్మల్ సెప్టెంబర్ 1 విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధిఆది దేవునిగా, విఘ్న నాయకుడిగా పూజలందుకుంటున్న వినాయకునికి ప్రతి ఏటా నవరాత్రులు నిర్వహించి నిమజ్జనం చేయటం ఆనవాయితీ. అయితే నిర్మల్ జిల్లా సరిహద్దుల్లోని మహారాష్ట్ర గ్రామం పాలజ్ లోని కర్ర వినాయకునికి మాత్రం నిమజ్జనం అనేదే లేదు. అలాగే ఇక్కడ వినాయకునికి మొక్కుకుంటే అది తప్పనిసరిగా జరిగి తీరుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. వివరాల్లోకి వెళితే నిర్మల్ జిల్లా కుభీరు మండలం నిగ్వా గ్రామానికి 4 కిలోమీటర్ల దూరంలో నాందేడ్ జిల్లా పాలజ్ గ్రామంలో ఈ స్వామి కొలువై ఉన్నాడు. ఇక్కడ ఈ వినాయకుని ప్రతిష్ఠాపన వెనుక ఒక ఘటన ఉంది. స్వాతంత్ర్యానికి పూర్వం ఈ ప్రాంతంలో కలరా, ప్లేగు వంటి మహమ్మారులు ప్రబలి ప్రజలు మరణించే వారని చెబుతారు. ఒకే ఏడాది దాదాపు 30 మంది ఇలా మరణించారు. ఈ పరిస్థితి భవిష్యత్తులో రాకుండా ఉండేందుకు గ్రామస్తులు కొందరు వినాయకుని విగ్రహ ప్రతిష్ఠాపన కు ముందుకొచ్చారు. 1948 సంవత్సరంలో నిర్మల్ పట్టణానికి చెందిన నకాషి విగ్రహ రూపకర్త పోలకొండ గుండాజీ వర్మ ను పిలిపించారు. కర్ర వినాయకుని విగ్రహాన్ని తయారు చేయించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం అంతకు ముందున్న కలరా, ప్లేగు వ్యాధులు పూర్తిగా నయం కావటంతో స్వామిపై విశ్వాసం పెరిగింది. ఈ విశ్వాసంతో ఏయేటి కాయేడు భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రుల్లో తప్ప మిగిలిన రోజుల్లో స్వామివారి దర్శనం ఉండదు. వినాయక చవితి రోజు ప్రతిష్ఠాపన జరుగుతుంది. పదకొండు రోజుల పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం నిమజ్జనం రోజున నదీ జలాలు తెచ్చి స్వామివారిపై చల్లుతారు. దీంతో నిమజ్జనం పూర్తయినట్లు భావిస్తారు. మరుసటి ఏడాది వరకు విగ్రహాన్ని ఒక



గదిలో భద్రపరుస్తారు. మళ్లీ ఏడాది వరకు స్వామివారి దర్శనం ఉండదన్న ఉద్దేశ్యంతో ఈ పదకొండు రోజుల పాటు వివిధ పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుంది. నిర్వహణ గ్రామస్తులదేప్రతి సంవత్సరం వినాయక చవితి ఉత్సవాలను గ్రామస్తులే సమిష్టిగా నిర్వహిస్తారు. ఉత్సవాల నిర్వహణ ద్వారా వచ్చిన ఆదాయంతో భక్తులకు వసతులు కల్పిస్తారు. భక్తుల కోసం సత్రాలు, స్నానపు గదులు, మరుగుదొడ్లు, స్వచ్ఛమైన నీటి సౌకర్యం కల్పిస్తున్నారు. భక్తులందరికీ 11 రోజులపాటు ఉచిత అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నారుచేరాలంటే ఇదీ మార్గంనిర్మల్ జిల్లా భైంసా నుంచి 23 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతానికి ప్రైవేట్ వాహనాలు, బస్సుల సౌకర్యం ఉంది. నిజామాబాద్ మీదుగా కూడా భైంసా వరకు ప్రభుత్వ రవాణా సౌకర్యాలు వినియోగించుకుని రావచ్చు. కోరిన కోరికలు తీర్చే ఈ స్వామికి భక్తుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూ రావటంతో రవాణా సౌకర్యాలను కూడా పెంచాల్సిన అవసరం ఉంది.

# సినిమా

## నవంబర్‌లో నారా వారింట పెళ్లి సందడి..



టాలీవుడ్‌లో తనదైన శైలితో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న టాలెంటెడ్ హీరోల్లో నారా రోహిత్ ఒకరు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడి సోదరుడి కుమారుడిగా సినీ ఇండస్ట్రీకి పరిచయమైన రోహిత్, కెరీర్ ప్రారంభంలోనే బాణం, ప్రతినిధి వంటి సినిమాలతో సీరియస్ నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.అయితే కొన్ని వరుస ఫ్లాపులతో అతని కెరీర్ కాస్త డౌన్ అయ్యింది. దీంతో కొన్నేళ్లు గ్యాప్ తీసుకుని వెయిట్ %ల% లుక్ లో భారీ మార్పులు చేసుకున్నారు. రోహిత్, తాజాగా 'సుందరకాండ' అనే సినిమా ద్వారా రీ ఎంట్రీ ఇచ్చాడు. ఈ చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు రాగా, పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. సుదీర్ఘ విరామం తర్వాత వచ్చిన ఈ సినిమా, రోహిత్‌కి మంచి బూస్టప్‌ని అందించింది. యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్‌ను టార్గెట్ చేస్తూ రూపొందిన ఈ చిత్రం మంచి రెస్పాన్స్‌ను రాబట్టడంతో, రోహిత్ ప్రమోషన్స్‌లో ఫుల్ జోష్‌తో పాల్గొంటున్నారు. తాజాగా గుంటూరులో జరిగిన ప్రమోషనల్ ఈవెంట్‌లో పాల్గొన్న రోహిత్, అక్కడ గణేశుడిని దర్శించుకుని అభిమానులతో, మీడియాతో మాట్లాడారు. "ఇంత కాలం తర్వాత ఆడియెన్స్ నుంచి ఇలా స్పందన రావడం ఎంతో సంతోషంగా ఉంది. ఇది నాకు నమ్మకాన్ని కలిగిస్తోంది," అని చెప్పారు.ఈ సందర్భంగా రోహిత్ తన పెళ్లి గురించి కూడా ఓ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. అక్టోబర్ చివరి వారంలో లేదా నవంబర్ మొదటి వారంలో నా పెళ్లి జరుగుతుంది అని అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే 'ప్రతినిధి 2' సినిమాలో హీరోయిన్‌గా నటించిన శిరీష (సిరి) తో రోహిత్‌కి నిశ్చితార్థం జరిగింది. అయితే, ఎప్పుడో వీరి వివాహం జరగాల్సి ఉండగా, రోహిత్ తండ్రి ఆకస్మికంగా మృతిచెందడంతో ఈ వేడుక వాయిదా పడింది. ఇప్పుడు మళ్లీ కొత్త షెడ్యూల్‌ను ఫిక్స్ చేశారని తెలుస్తోంది. సుందరకాండ తర్వాత తన తదుపరి సినిమాలు వేరే జోనర్స్, అన్ని వర్గాల ప్రేక్షకులను టార్గెట్ చేస్తూ ఉంటాయని, త్వరలోనే వాటిపై అధికారిక ప్రకటన చేస్తానని కూడా రోహిత్ తెలిపారు. మొత్తానికి, "సుందరకాండ" సినిమా నారా రోహిత్ కెరీర్‌నే కాకుండా వ్యక్తిగత జీవితాన్నీ కొత్త దిశగా తీసుకెళ్తోంది.

## నా కొడుకు వేరే కాపురం పెట్టాడు..

### చాలా మిస్ అవుతున్నానంటూ హీరో తల్లి ఆసక్తికర వ్యాఖ్యలు





హీరో నాగ శౌర్య వైవిధ్యమైన సినిమాలతో తెలుగు ప్రేక్షకులని ఎంతగానో అలరించాడు. చివరిసారిగా 2023లో విడుదలైన రంగబలి సినిమాలో వెండితెరపై కనిపించారు. ఆ తరువాత కొంత గ్యాప్ తీసుకున్నారు. అయితే, ప్రస్తుతం ఆయన చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి. త్వరలోనే వీటితో తిరిగి ప్రేక్షకులను పలకరించబోతున్నారు. పోలీస్ వారి హెచ్చరిక, బాయ్ బాయ్ కార్తీక్, నారీ నారీ నడుమ మురారీ అనే సినిమాల్లో నటిస్తున్నారు నాగ శౌర్య. ఈ సినిమాలు ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్నాయి. వృత్తి పరంగా బిజీగా ఉన్న నాగశౌర్య తాజాగా వ్యక్తిగత జీవితంలోని ఆసక్తికర పరిణామాలతో వార్తల్లో నిలిచారు. 2022 నవంబర్‌లో బెంగళూరుకు చెందిన అనుషా శెట్టిని వివాహం చేసుకున్న నాగ శౌర్య, కొద్దికాలంలోనే తండ్రయ్యారు. గత ఏడాదే ఈ దంపతులకు ఓ పాప పుట్టింది. నవంబర్‌లో ఆమె మొదటి పుట్టిన రోజు కూడా గ్రాండ్‌గా జరిపినట్లు తెలుస్తోంది. అయితే, పెళ్లయ్యాక తల్లి తండ్రులతో కాకుండా వేరే ఇంట్లో కాపురం పెట్టారని నాగ శౌర్య తల్లి ఉషా ముల్పూరి ఓ ఇంటర్వ్యూలో చెప్పడం ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది.నాగ శౌర్య చిన్నప్పుడే, పెళ్లయ్యాక కలిసుండను అని చెప్పేవాడు. 'ఇద్దరు మంచివాళ్లు ఒకేచోట ఉండకూడదు' అనే నమ్మకం అతనిదని అన్నారు. అందుకే ఇప్పుడు శౌర్య, అనుషా వేరే ఇంట్లో ఉంటున్నారు," అని చెప్పారు ఉషా. తన కొడుకు, కోడలు వేరుగా ఉండటం తనకు ఎంతగానో బాధ కలిగిస్తోందని ఎమోషనల్‌గా చెప్పారు ఉషా. నాకు ఇద్దరు కొడుకులు.. చిన్నప్పుడు వాళ్లిద్దరికీ ఆస్తమా ఉండేది.

అందుకే స్కూలుకు పంపించకుండా ఇంట్లోనే చదివించేదాన్ని. రోజంతా వాళ్లతో గడిపేదాన్ని. ఇప్పుడు వాళ్లిద్దరూ పెళ్లి చేసుకుని వేరుగా ఉండిపోవడంతో ఇల్లు బోసిపోయినట్లు అనిపిస్తోంది," అంటూ భావోద్వేగానికి లోనయ్యారు.తన వ్యక్తిగత వ్యధను పంచుకున్న ఉషా ముల్పూరి, ప్రస్తుతం ఫిల్మ్ ప్రొడక్షన్‌తో పాటు రెస్టారెంట్ బిజినెస్‌లోనూ చురుకుగా కొనసాగుతున్నారు. హైదరాబాద్‌లో ఆమెకు పలు రెస్టారెంట్లు కూడా ఉన్నాయి. ఇక ప్రస్తుతం తన కొత్త సినిమాల షూటింగ్‌లతో బిజీగా ఉన్న నాగ శౌర్య, త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చి అలరించనున్నారు. సక్సెస్‌ఫుల్ కమ్‌బ్యాక్ ఇవ్వాలనే పట్టుదలతో ముందుకెళ్తున్న ఈ యంగ్ హీరోని అభిమానులు కూడా చాలానే మిస్ అవుతున్నారు.

## ఎన్టీఆర్ డ్రాగన్‌లో రుక్మిణీ..



ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో కన్నడ భామల హవా స్పష్టంగా కనిపిస్తోంది. రష్మిక మందానా బ్లాక్‌బస్టర్లతో దూసుకుపోతుంటే, నభా నటేష్, శ్రద్ధా శ్రీనాథ్ లాంటి యాక్ట్రెస్‌లు కాస్త వెనకబడ్డారు. ఇక ఆషిక రంగనాథ్‌కు తెలుగులో అవకాశాలు వచ్చిన హిట్ దక్కించుకోలేకపోయింది. ప్రస్తుతం ఆమె ఆశలన్నీ 'విశ్వంభర' మీదే ఉన్నాయి. ఇక ఈ పోటీలో మరో కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ చేరింది. 2019లో 'బీర్బల్' సినిమాతో కన్నడలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రుక్మిణీకి నిజమైన గుర్తింపు మాత్రం 2023లో వచ్చిన క్లాసిక్ లవ్‌స్టోరి 'సప్త సాగరాలు దాటి' తో వచ్చింది. ఇందులో ఆమె నటన, ఎమోషనల్ స్క్రీన్ ప్రెజెన్స్, క్యూట్ లుక్స్‌తో ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంది. ఈ చిత్రం ఆమె కెరీర్‌ను పూర్తిగా మలిచేసింది. ఈ సినిమా నాకు రెండో జీవితాన్ని ఇచ్చింది. ఒక దశలో నటిగా నేను సెట్ అవుతానా లేదా అనే డైలమాలో ఉన్నాను. కానీ 'సప్త సాగరాలు దాటి' వల్ల నా జీవితం మారిపోయింది," అని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో చెప్పింది.రుక్మిణీ వసంత్ తెలుగులో నిఖిల్ సరసన నటించిన 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైంది. కానీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. అయినప్పటికీ, రుక్మిణీకి అవకాశాలు మాత్రం తగ్గలేదు.ఈ బ్యూటీ ఇప్పుడు ఎన్టీఆర్ హీరోగా, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ మూవీ 'డ్రాగన్' లో హీరోయిన్‌గా నటిస్తోంది. కొద్ది రోజులుగా ఈ విషయంకి సంబంధించి ప్రచారాలు జరుగుతుండగా, తాజాగా ఈ విషయాన్ని మదరాసి చిత్ర నిర్మాత ఎన్వీ ప్రసాద్ కన్‌ఫాం చేశారు. సెప్టెంబర్ 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఎన్వీ ప్రసాద్ ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ చిత్రానికి ఆమె రూ. 1.5 కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటోందన్న టాక్ ఫిలింనగర్‌లో గట్టిగా వినిపిస్తోంది. ఆమె యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉండడం, ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతుండడంతో, ఆమె అడిగినంత రెమ్యునరేషన్‌కు మేకర్స్ ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. కాగా, తమిళ స్టార్ శివకార్తికేయన్ సరసన 'మదరాసి' అనే చిత్రంలో నటించిన రుక్మిణీ, కాంతార 2 చిత్రంలో కూడా నటిస్తుంది. అలానే టాక్సిక్‌లోను ఈ ముద్దుగుమ్మ కథానాయికగా నటిస్తుంది. చూస్తుంటే రానున్న రోజులలో ఈ ముద్దుగుమ్మ హవా ఓ రేంజ్‌లో ఉండనుందని అర్థమవుతుంది.

### గామా -2025 వేడుకల్లో బ్లాక్ అవుట్ ఫిట్ లో గత్తర లేపిన దక్షా నాగర్కర్!

ఈ క్రమంలోనే తాజాగా ప్రముఖ హీరోయిన్ దక్ష నగార్కర్ కూడా తన అందాలతో యువతను కట్టిపడేసింది. ఇక్కడ బ్లాక్ అవుట్ ఫిట్ ధరించిన ఈమె.. పైన టాప్ డీప్ యూ నెక్ కలిగినది ఈమె ధరించింది. ఈ మధ్యకాలంలో ఎక్కువగా సెలబ్రిటీలు సోషల్ మీడియా ద్వారా ఫాలోవర్స్ ను పెంచుకోవడమే కాకుండా..ఇటు అవార్డ్స్ వేడుకల్లో కూడా సందడి చేస్తూ అలరిస్తున్నారు. ఈ క్రమంలోనే దుబాయ్ వేదికగా ఆగస్టు 30వ తేదీన అత్యంత ప్రతిష్టాత్మక ఐదవ ఎడిషన్ చాలా అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు సెలబ్రిటీలు హాజరయ్యి.. తమ అందాలతో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా హీరోయిన్స్ ఎన్నడూ లేనివిధంగా గ్లామర్ ప్రదర్శన చేసి.. కుర్రకారును అలరించడమే కాకుండా ఆ దుబాయ్ ఈవెంట్లో మరింత స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు.. ముఖ్యంగా తమ గ్లామర్ తో ఈవెంట్ కే కొత్తదనాన్ని తీసుకొచ్చారని చెప్పవచ్చు. ఆ మూవీనే లాస్ట్.. వెట్రిమారన్ గుడ్ బై.. ఈ క్రమంలోనే తాజాగా ప్రముఖ హీరోయిన్ దక్ష నగార్కర్ కూడా తన అందాలతో యువతను కట్టిపడేసింది. ఇక్కడ బ్లాక్ అవుట్ ఫిట్ ధరించిన ఈమె.. పైన టాప్ డీప్ యూ నెక్ కలిగినది ఈమె ధరించింది. పైగా ఎద అందాలతో గత్తర లేపింది. ఇక నడుము భాగాన్ని హైలైట్ చేస్తూ కింద చీరను తలపించేలా ఈమె వేసుకున్న డ్రెస్సు అందరి దృష్టిని ఆకట్టుకోవడమే కాకుండా ఫ్యాషన్ ప్రియులను కూడా అలరించింది..

## థియేటర్లు కళకళలాడేనా?



గతేడాది లాగానే ఈ ఏడాది కూడా పెద్ద సినిమాలు సందడి తక్కువగా ఉంది. భారీ బడ్జెట్లు..పెద్ద హీరోల సినిమాలు చాలా తక్కువగానే వచ్చాయి. సంక్రాంతికి వచ్చిన సినిమాల్లో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ఫ్యామిలీ ఆడియన్సును బాగా ఆకట్టుకుంది. క్లాస్, మాస్ ప్రేక్షకులు 'డాకు మహారాజ్'ను ఆదరించారు. గేమ్‌ఛేంజర్ బాక్సాఫీసు వద్ద బోల్తాకొట్టింది. ఆ తర్వాత వచ్చిన 'తండేల్' రికార్డు విజయాన్ని సొంతం చేసుకుంది. 'హిట్' సిరీస్‌లో హిట్ 3 కూడా ఆకట్టుకుంది. పవన్‌కళ్యాణ్ సినిమా 'హరి హర వీరమల్లు'లో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఆగస్టులో తారక్, హృతిక్‌రోషన్ నటించిన వార్ 2, రజనీకాంత్ నటించిన 'కూలీ' సినిమాలు ప్రేక్షకాదరణ పొందాయి. ఇప్పటివరకూ చూస్తే మొత్తంగా ఐదారు సినిమాలకు మినహా మిగతా కాలమంతా థియేటర్లు వెలవెలబోయాయి.

టాలీవుడ్‌లో ఆగస్టు 4 నుంచి 21 వరకూ వేతన ఒప్పందం కోసం కార్మికులు బంద్ పాటించిన విషయం తెలిసిందే. 19 రోజుల పోరాటానికి 30 శాతానికిగాను 22.5 శాతం అగ్రిమెంట్‌ను పొందారు. 22 నుంచి షూటింగ్‌లు యధాతథంగా కొనసాగుతున్నాయి. వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న సినిమాలను రాబోయే దసరా, దీపావళి, క్రిస్మస్, వచ్చే సంక్రాంతిని దృష్టిలో పెట్టుకుని శరవేగంగా పూర్తి చేసేందుకు కృషిచేస్తున్నారు. కార్మికులు కూడా వేతనాలు పెరిగిన సంతోషంతో మరింత ఉత్సాహంగా పనిచేస్తున్నారు. దేశంలో మొత్తం మొత్తం 6,877 థియేటర్లు ఉండగా ఆంధ్రాలో అత్యధికంగా 1097, తమిళనాడులో 943, కర్నాటకలో 719, మహారాష్ట్రలో 703, తెలంగాణాలో 485 థియేటర్లు ఉన్నాయి. హిందీ తర్వాత తెలుగు సినిమాలే ఎక్కువ ఆదాయాన్ని పొందుతున్నాయి. తెలుగు తర్వాత తమిళనాడు చిత్ర పరిశ్రమ ఉంది. పాన్ ఇండియా తరహాలో సినిమాలు తీస్తుండటంతో అవి ఎక్కడైనా థియేటర్లలో విడుదల చేసుకునే అవకాశాలున్నాయి. అందుకే అనేక భాషా సినిమాలను డబ్బింగ్ చేసి ప్రాంతీయ భాషల్లో విడుదల చేస్తున్నారు. ఇలా చూస్తే గతేడాది చాలావరకూ డబ్బింగ్ సినిమాలు తెలుగులో విరివిగా వచ్చాయి.

పవన్ కోసం బాలయ్య త్యాగం: ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న సినిమా 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్). పవన్ రాజకీయంగా బిజీగా ఉండడంతో ఈ సినిమా చిత్రీకరణ కూడా వాయిదా పడుతూ వచ్చి ఇటీవలే ముగిసింది. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రూపొందింది. పవన్‌కు జోడీగా ప్రియాంకా మోహన్ నటించారు. ప్రతినాయకుడిగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ కనపడనున్నారు. దసరా కానుకగా ఈ చిత్రం ఈనెల 25న విడుదల కానుంది. ఈమేరకు 'ఫైరింగ్ వరల్డ్ 25 సెప్టెంబరు 25' అంటూ చిత్ర యూనిట్ ఓ పోస్టర్ విడుదల చేసింది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ ఈ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించింది. ఇప్పటికే విడుదల చేసిన టీజర్, సాంగ్స్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్నాయి. పవన్ నటించిన 'హరి హర వీరమల్లు' సినిమా ఫ్లాప్ మూవీగా నిలిచింది. దసరాకు పవన్ 'ఓజీ', బాలకృష్ణ 'అఖండ-2' సినిమాలు మొదట్లో పోటీ పడ్డాయి. ఆ తర్వాత బాలకృష్ణ సినిమాను వాయిదా వేస్తూ చిత్ర నిర్మాణ సంస్థ 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రకటించింది. మరింత వీఎఫ్‌ఎక్స్, రీ రికార్డింగ్ మెరుగులు దిద్దేందుకే మరింత సమయం అవసరమని పేర్కొన్నా పవన్ కోసమే ఇలా చేశారనేది ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. 'హరిహర వీరమల్లు' సినిమాతో డిజాస్టర్‌ను ఎదుర్కొన్న పవన్ 'ఓజీ'పైనే ఆశలు పెంచుకున్నారు. బాలకృష్ణ-బోయపాటి కాంబోలో వచ్చిన 'అఖండ' 2021లో బాక్సాఫీసును షేక్ చేసింది. ఈ మూవీకి సీక్వెల్‌గా అఖండ-2ను తెరకెక్కించటంతో భారీగా అంచనాలున్నాయి. అందుకే పవన్ కోరిక మేరకు బాలకృష్ణ సినిమాను చిత్ర యూనిట్ వాయిదా వేసిందనే ఊహాగానాలు వస్తున్నాయి. 'ఓజీ', 'అఖండ 2' సినిమాలు ఒకే రోజు విడుదల అవుతాయని మొదట్లో ఆయా చిత్రాల నిర్మాతలు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా 'అఖండ-2' వాయిదాతో 'ఓజీ' చిత్ర యూనిట్ సంతోషంగా ఉంది. అఖండ- 2 చిత్రాన్ని బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని, 14 రీల్స్ ఎంటర్ టైన్‌మెంట్స్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్న విషయం తెలిసిందే. బాలకృష్ణకు జోడీగా సంయుక్త నటించారు.

వీఎఫ్ఎక్స్ వర్క్‌లో పెద్ద సినిమాలు: అగ్రతారల సినిమాలు విడుదలయ్యాయంటే%ా% ఒకట్రెండు వారాలపాటు బాక్సాఫీస్ వద్ద హవా కొనసాగుతోంది. ఆ తర్వాత కానీ కొత్త సినిమాలు విడుదలకు ముందుకు రావు. బింబిసార ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో చిరంజీవి నటించిన 'విశ్వంభర' చిత్రం వచ్చే సంక్రాంతికి వస్తుందని భావించినా వేసవిలో ఏప్రిల్‌కి వాయిదా పడింది. 2.30 గంటల సినిమాలో సుమారు రెండు గంటల వరకూ గ్రాఫిక్స్ ఉంటాయని సమాచారం. చిరంజీవి కథా నాయకుడిగా సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా పేర్గాంచిన అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న 'మన శంకర వరప్రసాద్' (పండక్కి వస్తున్నాడు-సబ్‌టైటిల్) సినిమా వచ్చే సంక్రాంతికి విడుదల కానుంది. అఖండ -2 సినిమా సంక్రాంతి బరిలో నిలిచే అవకాశం ఉంది. విఎఫ్ఎక్స్, రీ రికార్డింగ్ పనులతోపాటుగా మొత్తం పోస్ట్ ప్రొడక్షన్స్ పనుల కోసమే ఈ సినిమాను వాయిదా వేసినట్లుగా నిర్మాతలు ప్రకటించారు. సంక్రాంతి బరిలో మొదటి నుంచి రేసులో ఉన్న సినిమా ప్రభాస్ నటించిన 'దిరాజాసాబ్'. ఈ ఫ్యాంటసీ హారర్ కామెడీ యాక్షన్ చిత్రానికి మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో మాళవికా మోహనన్, నిధీ అగర్వాల్, రిద్ధి కుమార్ కథానాయికలు. జనవరి 9న విడుదల చేస్తామని నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఇప్పటికే ప్రకటించారు. ఇంకా రవితేజ 'మాస్ జాతర', రామ్‌చరణ్ 'పెద్ది', పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్‌సింగ్ సినిమాలు షూటింగ్‌లో ఉన్నాయి. తేజ సజ్జా 'మిరాయ్' రష్మికా మందన్నా 'గర్ల్‌ఫ్రెండ్', సినిమా ఈనెల ఐదో తేదీన విడుదల కానున్నాయి.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, ప్రజల ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.ప్రతి ప్రజావాణి దరఖాస్తును పరిశీలించి తక్షణమే పరిష్కరించాలన్నారు.మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలి అని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి అనంతరం కలెక్టర్ సమీక్షిస్తూ, అధికారులు వరద సమయంలో తీసుకున్న తగు చర్యలను ప్రశంసిస్తూ, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనంగా, వరద నష్ట నివేదికలు సిద్ధం చేయడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచడం, ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక సర్వేను త్వరితగతిన పూర్తి చేయడం, వనమహోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయడం, ప్రభుత్వ బడులను ఎప్పటికప్పుడు పరిశీలించి తక్షణ చర్యలు ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చిన్న శేష వాహనంలో భాగంగా 1000 కలిశాలతో కాణిపాకం పురవీధుల్లో ఊరేగింపు



కాణిపాకం, సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా ఆదివారం ఉదయం చిన్న శేష వాహనంపై కాణిపాకం పురవీధుల్లో విహరించిన వినాయకుడు, చిన్న శేష వాహనం లో భాగంగా 1000 కలిశాలతో కాణిపాకం పురవీధుల్లో మేళ తాళాలు కోలాటలు నడుమ ఊరేగింపుగా వెళ్లి ఆలయానికి చేరుకుని స్వామి వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, చిత్తూరు శాసనసభ్యులు గురుజాల జగన్మోహన్, దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఐరాల జడ్పిటిసి సుచిత్ర, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు ఆలయ ఉభయదారులు తదితరులు పాల్గొన్నారు.

## మూషిక వాహనంపై పురవీధులలో భక్తులకు దర్శనమిచ్చిన వినాయకుడు



కాణిపాకం, ఆగస్టు 01 (విజన్‌ఆంధ్ర) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఈరోజు శనివారం నాల్గవ రోజున రాత్రి మూషిక వాహన సేవ సందర్భంగా శ్రీ స్వామి వారిని కాణిపాకం పురవీధుల్లో వైభవంగా విఘ్న వినాయకుడు విహరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక, దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఏఎస్పీ రాజశేఖర్ రాజు, మూషిక వాహనం ఉభయదారులు గోల్డ్ గణేష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక



చిత్తూరు, సెప్టెంబర్ 01 ( విజన్ ఆంధ్ర ) : చిత్తూరు జిల్లాలోని కలెక్టరేట్ లోని పిజిఆర్‌ఎస్ అమలులో భాగంగా కలెక్టరేట్లో సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసెల్ సిస్టం, పిజిఆర్‌ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించుచున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడేల్ తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డిఆర్‌ఓ కె.మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కుసుమ కుమారి, కలెక్టరేట్ ఏవో వాసుదేవన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో పేరుతో నడుస్తున్న ఫేక్ ఆర్గనైజేషన్

## ఫేక్ సంస్థపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి వినతి

జగిత్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 1 ( విజన్ ఆంధ్ర ) : నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్ హెచ్ ఆర్ సి ప్రభుత్వ ట్రేడ్ మార్కింగ్ కాపీ రైట్స్ మరియు భారత ప్రభుత్వ సంస్థ అయినటువంటి నేషనల్ క్యాపిటల్ టెర్రిటరీ ( ఎన్ సి టి ) గుర్తింపుతో గత నాలుగు సంవత్సరాలుగా 14 రాష్ట్రాల్లో దిగ్విజయంగా నడుస్తున్నటువంటి తమ సంస్థ పేరును జగిత్యాల జిల్లా సబ్ రిజిస్టర్ లో రిజిస్టర్ చేసుకుని ప్రభుత్వానికి తప్పుదోవ పట్టించినటువంటి నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో గా వాడుకున్నటువంటి సంస్థపై అన్ని హక్కులతో ఉన్నటువంటి నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్ హెచ్ ఆర్ సి జాతీయ చైర్మన్ డాక్టర్ పి సంపత్ కుమార్ ఇప్పటికే తెలంగాణ డీజీపీ కి జగిత్యాల ఎస్పీకి, జగిత్యాల టౌన్ పోలీస్ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. పోలీసులు అందించిన సమాచారాన్ని బట్టి జగిత్యాల సబ్ రిజిస్టర్ తప్పుడు సంస్థను రద్దు చేయాల్సిందిగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్ హెచ్ ఆర్ సి జాతీయ విభాగం అన్ని సాక్షాదారాలతో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇప్పటికే నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్ హెచ్ ఆర్ సి అనే మా సంస్థ ట్రేడ్ మార్కింగ్ ఆక్ట్ కాపీరైట్స్ ప్రకారం నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్ ఎన్ హెచ్ ఆర్ సి అని పేరును స్వీకరించిందని ట్రేడ్ మార్కింగ్ కాపీరైట్స్ ప్రాథమిక హక్కుల్లో ఒక హక్కుగా పరిగణించబడిందని ఈ పేరును వాడుతూ సంస్థలు నడిపిస్తున్నటువంటి వ్యక్తులపై కఠిన చర్యలకు




రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ముంబై లో కేసు సంఖ్య .19035/ 2025 గా నమోదు కాబడిందని దానికి సంబంధించిన ఆధారాలు అన్నీ కూడాను సంబంధిత సబ్ రిజిస్టర్ వారికి రిజిస్టర్ పోస్టులో నేషనల్ కమిటీ ఇప్పటికే ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఇటువంటి ఫేక్ సంస్థల వల్ల అటు ప్రభుత్వాధికారులకు ఇటు అమాయక ప్రజలకు మభ్యపెడుతూ ఈ ఫేక్ సంస్థ పబ్బం గడుపుకుంటుందని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్ హెచ్ ఆర్ సి జాతీయ చైర్మన్ డాక్టర్ పి సంపత్ కుమార్ తెలియజేశారు. ఇందులో భాగంగా సోమవారం రోజు జగిత్యాల జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో తెలంగాణ ఇన్చార్జ్ చింతపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ కమిటీ నేరుగా సబ్ రిజిస్టర్ వారికి అన్ని ఆధారాలతో కూడిన ఫిర్యాదును సమర్పిస్తూ తక్షణమే ఆ సంస్థ తప్పుడు రిజిస్ట్రేషన్ ని క్యాన్సిల్ చేయాల్సిందిగ కోరారు. అధికారులు తక్షణమే సంబంధిత సంస్థకు క్యాన్సిలేషన్ పెట్టుకోవాల్సిందిగా సూచిస్తూ నోటీసులు జారీ చేస్తామని అన్నారు. తమ సంస్థని తమకు తామే క్యాన్సిలేషన్ చేసుకోకుండా ముందుకు సాగితే పై అధికారులకు తెలియజేసి సంస్థను రద్దు చేస్తామని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులకు హామీ ఇవ్వడం జరిగిందని, ఒక సంస్థకు ట్రేడ్ మార్కింగ్ కాపీరైట్ ఉండగా అదే పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం నేరమని ఇటువంటి చర్యలు సరికావని హితవు పలుకుతూ తక్షణమే స్వీయ క్యాన్సిలేషన్ కు సంబంధించి సంబంధిత వ్యక్తులకు నోటీసులు ఇష్యూ చేస్తామని తెలియజేశారు. దీనికి సంబంధించి మరో ఇద్దరు వ్యక్తులు కూడా ట్రస్ట్ లో భాగంగా ఫౌండర్స్ గా ఉన్నారని ఐలినేని శ్రీనివాస్ తో పాటు నక్క గంగారం, గలిపెల్లి గంగా ప్రసాద్ అనే మరో ఇద్దరు వ్యక్తులు కూడా భాగస్వాములుగా ఉన్నట్టు తెలియజేశారు. దీనికి సంబంధించి అన్ని రికార్డులను అందజేయాలని వాటిని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ముంబై వారికి సమర్పిస్తామని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్ హెచ్ ఆర్ సి సబ్ రిజిస్టర్ వారిని కోరగా వాటిని అందజేసే ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.తమ సంస్థ పేరును వాడుకున్న వారిపై కఠిన చర్యలు తప్పవని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్ హెచ్ ఆర్ సి హెచ్చరిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ చింతపల్లి వెంకటేశ్వర్లు,మాదను స్వప్న, సౌత్ తెలంగాణ చైర్మన్ బండ్ల రమేష్ జిల్లా ప్రెసిడెంట్ సూర్యపేట్, నవిలె నాగయ్య జిల్లా వైస్ ప్రెసిడెంట్ సూర్యాపేట, సారగండ్ల సైదులు, జిల్లా కన్వీనర్ సూర్యాపేట , దున్నపోతు కొమరయ్య జిల్లా కో కన్వీనర్ హనుమకొండ , పట్ట అంజలి దేవి డివిజనల్ చైర్మన్ ఉమెన్ వింగ్ కరీంనగర్ , ముతంగి వసంత డివిజనల్ వైస్ చైర్మన్ ఉమెన్ వింగ్ కరీంనగర్, మహంకాళి రాజు డిసిక్ట్ చైర్మెన్ జగిత్యాలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్..”

**“నిత్యవసర సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకే స్మార్ట్ రేషన్ కార్డులు..”**

**“క్యూఆర్ కోడ్ ఆధారిత రేషన్ కార్డ్స్ తో ప్రజా పంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకత..”**

**“ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది..”**

**“పూతలపట్టు శాసనసభ్యులు డా.కలికిరి మురళీమోహన్..”**



ఐరాల, సెప్టెంబర్ 01 ( విజన్ ఆంధ్ర ): రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ సోమవారం ప్రారంభించారు. పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండల కేంద్రంలోని వి.ఎస్.అగ్రహారం వద్ద ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొన్నారు అంతకుముందు ఐరాల మండల నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు ఎమ్మెల్యే మురళీమోహన్ కి పూలమాలలు వేసి దుశ్శాలువతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఒంటరి మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ...”నిత్యవసర సరుకుల పంపిణీలో గతంలో చోటుచేసుకున్న అక్రమాలను అరికట్టే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని, అందులో భాగంగానే స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని కూటమి ప్రభుత్వం ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. అవినీతికి చెక్ పెడుతూ, న్యాయమైన విధంగా సరుకులు ప్రజలకు చేరేలా చేస్తాయని తెలిపారు. క్యూఆర్ కోడ్ ఆధారిత రేషన్ కార్డులు ప్రవేశపెట్టడం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకతను తీసుకొస్తున్నామని, దీనివల్ల ప్రతి లావాదేవీ రికార్డులోకి వస్తుందని, ప్రజలకు తగిన వాటా అందేలా పర్యవేక్షణ జరుగుతుంది అని వివరించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడం కూటమి ప్రభుత్వం లక్ష్యమని చెప్పారు. ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వ పథకాల అమలు పారదర్శకంగా సాగేందుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని చెప్పినా ఆయన, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండలం అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ గిరిధర్ బాబు, ఐరాల సింగల్ విండో ఛైర్మన్ శేషాద్రి నాయుడు, బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ సుధాకర్ ఇతర ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## కాణిపాకం బ్రహ్మోత్సవాలాలలో భాగంగా రధ కలిసం, రథసారథి రథం గొడుగుకు, ప్రత్యేక పూజలు చేసి రథం మీద ప్రతిష్ట



కాణిపాకం, సెప్టెంబర్ 01 ( విజన్ ఆంధ్ర ): స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారిని వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 3వ తేదీన రథోత్సవం సందర్భంగా ఈరోజు సోమవారం ఉదయం రధ కలిసం, రథసారథి రథం గొడుగుకు, ప్రత్యేక పూజలు చేసి రథం మీద ప్రతిష్టించ జరిగినది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## డీజేలకు స్వస్తి పలికి, సాంప్రదాయ పద్ధతిలో పండుగలు జరుపుకోవాలి

### - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 01,(విజన్ ఆంధ్ర): నారాయణ పేట జిల్లాలో డిజే లకు స్వస్తి పలికి,సాంప్రదాయ పద్ధతిలో తమ పండగలు జరుపుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు.గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ,ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని నారాయణపేట జిల్లా పరిధిలో డీజేలను నిషేధించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.డి జే వలన శబ్ద కాలుష్యం పెరిగి చిన్న పిల్లలు విద్యార్థులు,వృద్దులు, రోగులు,తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు ఉన్నందున,అలాగే డీజే సంస్కృతి యువతలో తప్పుదారి పట్టించే పరిస్థితులను సృష్టిస్తుందని అందువల్ల డిజేల వినియోగాన్ని పూర్తిగా జిల్లాలో నిషేధించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండగల సందర్భంగా జిల్లా పరిధిలో పలుమార్లు హిందూ ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశాలు ఏర్పాటు చేసి డీజేలు నిషేధించడమైనదని తెలిపి, ఆర్డిఓ ఆర్డర్ కాపీ అందరికీ ఇచ్చిన కొందరు కావాలని డీజే లను పెట్టినందున జిల్లా పరిధిలో నారాయణపేట టౌన్ - 02, రూరల్ పోలీస్ స్టేషన్లో-03, దామరగిద్దలో - 02,మద్దూర్‌లో - 01 మొత్తం 08 డీజే లను సీజ్ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.కర్ణాటక రాష్ట్రం నుండి నారాయణపేట జిల్లాకు డిజెలు రాకుండా మొత్తం ఐదు బోర్డర్ చెక్పోస్టను ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా డీజే లు పెడితే వాటిని సీజ్ చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారికి డీజేలను చూపించి నాలుగు బాక్సుల కొద్దీ ఎక్కువ సౌండ్ బాక్స్ లు ఉన్న వాటిని సీజ్ చేస్తామని ఎస్పీ తెలిపారు.జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేస్తూ డీజె ల సంస్కృతికి స్వస్తి చెప్పి మన సాంప్రదాయ పద్ధతిలో పండుగలు జరుపుకుందాం అని కోలాటం,బ్యాండ్,డప్పు వాయిద్యాలతో ఉత్సవాలను శాంతి యుతంగా నిర్వహించుకోవాలని డీజెలను విడనాడి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

# టెక్ మహీంద్రాతో కాల్ సెంటర్‌ను ప్రారంభించిన కేర్ హాస్పిటల్స్





హైదరాబాద్, సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర) : దేశంలోని ప్రముఖ ఆరోగ్య సంస్థలలో ఒకటైన కేర్ హాస్పిటల్స్ సోమవారం టెక్ మహీంద్రాతో కలిసి హైదరాబాద్‌లో ప్రపంచ ఆరోగ్య సేవల్లో ఉపయోగించే ఉత్తమ పద్ధతులతో అభివృద్ధి చేసిన అత్యాధునిక బహుభాషా కాల్ సెంటర్ ను ప్రారంభించినట్లు కేర్ హాస్పిటల్స్ సీనియర్ చీఫ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ శలభ్ డాంగ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ రోగులు సులభంగా డాక్టర్లను, సేవలను సంప్రదించేందుకు, మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ఈ సెంటర్‌ను రూపొందించామని చెప్పారు. దీని ద్వారా రోగులకు అందుబాటులో, తక్కువ ఖర్చుతో కూడిన, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడమే కేర్ హాస్పిటల్స్ ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్(క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్) వినోద్ రామన్, చీఫ్ హాస్పిటాలిటీ, పేషెంట్ ఎక్స్‌పీరియన్స్ ఆఫీసర్ విజయ్ సేథి, వైస్ ప్రెసిడెంట్, క్వాలిటీ, అక్రిడిటేషన్ రాజీవ్ చౌరే, నాంపల్లి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శశికాంత్ అగ్సారే, స్ట్రాటజీ, న్యూ ఇనిషియేటివ్స్ హెడ్ నవీన్ నారాయణన్, కాల్ సెంటర్ ఆపరేషన్స్ హెడ్ సిమ్రన్ కౌర్ సేథి పాల్గొన్నారు. టెక్ మహీంద్రా తరఫున ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ ఘురా, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణన్ కవిక్కల్, రీజినల్ ప్రాజెక్ట్ హెడ్ కార్తీక్ తో పాటు బిజినెస్ డెవలప్‌మెంట్, ట్రాన్స్‌ఫార్మేషన్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహించాలి


## ఆస్పిరేషన్ నర్వ బ్లాక్ పై సమీక్షించిన కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 01,(విజన్ ఆంధ్ర): అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహిస్తేనే ప్రగతి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.శాఖల వారీగా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని చెప్పారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆస్పిరేషన్ నర్వ బ్లాక్ పై జిల్లా అధికారులు,నర్వ మండలానికి చెందిన అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో ఉత్తమ పద్ధతుల చర్చ, వినూత్న ప్రాజెక్టు ప్రతిపాదన సమర్పణ సమావేశం నిర్వహించారు.కీలక పనితీరు సూచికల సంతృప్తత కోసం, ఇన్‌కమిటీని మెరుగుపరచడానికి నర్వ బ్లాక్‌లో అమలు చేయడానికి వినూత్న ఆలోచనలను సమర్పించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.నర్వ మండలంలో రైతుల ఆదాయం పెంపుదల చేసే ఆలోచనలు,స్వయం సహాయక సంఘాల మహిళలకు జీవనోపాధి కల్పించే ప్రాజెక్టులు,నీటి సంరక్షణ పద్ధతులు,పాడి ప్రాజెక్టులు సమర్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ నెల 3న నీతి అయోగ్ సీఈవో తో వీడియో కాన్ఫరెన్స్ ఉందని, అంతలోపు వినూత్న ప్రాజెక్టు ప్రతిపాదనలను శాఖల వారీగా సంబంధిత అధికారులు పంపించాలని కోరారు.ఈ నెల 5న డీపీఆర్ ను పంపించాల్సి ఉంటుందని ఆమె చెప్పారు.ఇటీవలే నర్వ ఆస్పిరేషన్ బ్లాక్ కు సంబంధించి నీతి అయోగ్




అవార్డు అందుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. సమావేశంలో అంతకు ముందు అసిస్టెంట్ కలెక్టర్ ప్రణయ్ కుమార్ ఆరోగ్యం, పోషకాహారం,విద్య, వ్యవసాయం,అనుబంధ రంగాలలో జిల్లా కలెక్టర్లు అమలు చేస్తున్న ఉత్తమ పద్ధతులను వివరించారు.అలాగే బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్,సోషల్ డెవలప్‌మెంట్ సెక్టార్‌లో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను ఆయన వివరించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శైలేష్ కుమార్,హౌసింగ్ పీడీ శంకర్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్,పి ఆర్ ఈ ఈ హీర్యా నాయక్, డీఈవో గోవిందరాజులు,జిల్లా మత్స్యశాఖ అధికారి రహమాన్,మిషన్ భగీరథ డీ ఈ రంగారావు,జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి,నర్వ ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ వినాయకుడి ఆలయాన్ని సందర్శించిన ఎంపీ ఈటల రాజేందర్



మల్కాజిగిరి, సెప్టెంబర్ 1, (విజన్ ఆంధ్ర): గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా సోమవారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేం దర్, సికింద్రాబాద్ వినాయకుడి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారి ప్రత్యేక పూజలో పాల్గొని ఆశీస్సులు తీసుకున్నారు

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.